ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 25 పేజీలు: 12 వెల: 8.00



టిటిడి క్యాలెండర్‌లో ఇక తిరుపతి పుట్టినరోజు వేడుక 3లో

100 సీట్లతో బిజెపి తొలి జాబితా సిద్ధం 5లో




## విస్తృత పర్యటనల్లో ప్రధాని మోడీ

### నేడు దేవభూమి ద్వారక, రాజ్‌కోట్ జిల్లాల్లో పర్యటించనున్న ప్రధాని

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 24:** సార్వత్రిక ఎన్నికలకు ముహూర్తం దగ్గరపడుతున్న కొద్దీ ప్రధానిమోడీ పర్యటనలు ఊపందుకుంటున్నాయి. దాదాపుగా 100 సీట్లతో తొలిజాబితాను సిద్ధంచేస్తున్న పార్టీ హైకమాండ్‌మరోపక్క ప్రధాని పర్యటనలను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. గుజరాత్ పర్యటనకు వచ్చిన ప్రధానిమోడీ జామ్‌నగర్‌లో మెగా రోడ్‌షోలో పాల్గొన్నారు. దేవ్‌భూమి ద్వారక, రాజ్‌కోట్‌జిల్లాల్లో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. సౌరాష్ట్ర రీజియన్‌పై ఫోకస్ పెంచిన బిజెపి ఇపుడు కొత్తగా ఈరీజియన స్థానాలన్నింటినీ దక్కించుకోవాలనిచూస్తోంది. గుజరాత్ పర్యటనకోసం వచ్చిన ప్రధానిమోడీ ఎయిర్‌పోర్టునుంచి జామ్‌నగర్ సిటీలోకి వచ్చే కాన్వాయ్‌రూటులో భారీ ఎత్తున జనం ఆయనకు అభివాదంచేస్తూ కనిపించారు. రోడ్లకిరువైపులా కాన్వాయ్ ప్రయాణించే మార్గంలో పెద్ద సంఖ్యలోప్రజలు చేరుకుని మోడీ మోడీ భారత్‌మాతాకిజై అంటూ పెద్ద పెట్టున నినాదాలుచేసారు. దేవ్‌భూమి ద్వారకలో ప్రధానిమోడీ సుదర్శన్‌సేతును జాతికి అంకితంచేస్తారు.


అరేబియన్ సముద్రంపై అత్యంత పొడవైన కేబుల్ వంతెననుప్రారంభించేందుకు ప్రధానిమోడీ ప్రత్యేకించి వచ్చారు. రాత్రికి జామ్ నగర్‌లోనే బసచేసి ఆదివారం ఈకార్యక్రమాలను ప్రారంభించి అనంతరం పార్టీకేడర్ నుద్దేశించి ప్రసంగిస్తారు.

# టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థులు రెడీ

### తొలివిడతలో టిడిపి-94, జనసేన-5గురు అభ్యర్థుల జాబితా

### పొత్తులో జనసేనకు 24 అసెంబ్లీ, 3 ఎంపి సీట్లు

### కుప్పం నుంచి చంద్రబాబు, మంగళగిరి నుంచి లోకేష్, తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్ బరిలోకి



శనివారం విజయవాడలో ఉమ్మడి జాబితాను విడుదలచేస్తున్న చంద్రబాబు, పవన్

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం,జనసేన పార్టీల తరపున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. టిడిపి అధినేత చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి ఈ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.తొలి విడుతగా 94 చోట్ల పోటీ చేసే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల పేర్లను చంద్రబాబు ప్రకటించారు పొత్తులో భాగంగా అసెంబ్లీ స్థానాలు,3 లోక్‌సభ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి,చలనచిత్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ హిందుపురం నుంచి, ఆయన అల్లుడు నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తారు జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి పోటీ చేస్తారు.ఈ సీటు విషయంలోను,నందిగామ,జగ్గయ్యపేట టిక్కెట్లు విషయంలో కొంతసేపు జనసేన పట్టుబట్టిన చివరి టిడిపికే ఆ సీట్లు ఇవ్వడానికి జనసేన అంగీకరించిందంటున్నారు. పవన్ కల్యాణ్ >>2



## వ్యవసాయ అనుబంధ రంగాల్లో మహిళలకు మెరుగైన ఉపాధి

### సుస్థిర ఆదాయ లక్ష్యంతో 'జగనన్న జీవక్రాంతి' పథకం

### మహిళా రైతులకు పలు ప్రోత్సాహకాలు, రాయితీ సదుపాయాలు: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి24, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు, వ్యవసాయంతో పాటు అనుబంధరంగాల్లో గ్రామీణ మహిళలకు కీలక భాగస్వామ్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే పాడిపరిశ్రమ, సన్నజీవులు, కోళ్లపెంపకం వంటి అంశాల్లో స్త్రీలకు ప్రభుత్వం అన్నిరకాలు చేయూతను అందిస్తోంది.ఈ చర్యలతో పాటు వ్యవసాయరంగంలో స్త్రీలకు అండగా నిలవాలనే దిశలో ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ప్రత్యేక ఆదేశాలు జారీచేసారు. ఆయా వ్యవసాయ అనుబంధ రంగాల గురించి రైతు భరోసా కేంద్రాల ద్వారా మహిళా రైతులకు సందేశాలు పంపారు. వ్యవసాయ ఆదారిత అనుబంధ రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం మరింత వృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ చేయూతను అందిస్తోందని సిఎం జగన్ తెలిపారు.

రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నాయ ఆదాయ వపరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత ్వం అనేక సంక్షేమ పథకాలను అందుబాటు లోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు, సిఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయ రంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారు లకు ఈపథకాల అమలుకు సంబంధించి అధికా రులకు అన్ని అంశాల్లో సూచనలు చేసామన్నారు. అధికారులద్వారా ఈ పథకాల ప్రయోజనాలను పొందాలన్నారు. ప్రతి రైతు ఆర్థికంగా వ్యవసాయంతో పాటు అనుబంధరంగాలపైన దృష్టిపెట్టాలన్నారు. రైతు కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్టత పెరగాలంటే మన మహిళలు అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలన్నారు.వారు ఆర్థిక ంగా నిలద్రొక్కునేందుకు సం క్షేమ పథకాలను అమలు చేయాల్సి వుందన్నారు. ఆ దిశలోఅక్క చెల్లెమ్మలు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా పరిపుష్టిని సాధించి, జీవనస్థాయిని పెంచుకునేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తుందన్నారు. అందులో భాగంగానే అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్‌తో చేసుకున్న ఒప్పందంతో అనూహ్య లాభాలు పాల ఉత్పత్తి ్దారులు సాధిస్తున్నారని వివ రించారు. పాల ఉత్పత్తి రంగంలో ఎపి మహిళలు గత ప్రభుత్వ హయాంలో కన్నా రెట్టింపు ఆదా యాన్ని సాధిస్తున్నారన్నారు. మహిళలకు వ్యవ సాయ అనుబంధంగా జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్లనుంచి >>2

## గ్రూప్-2 పరీక్షకు భారీ ఏర్పాట్లు

### రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల ఏర్పాటు

### పర్యవేక్షణకు 24 మంది ఐఎఎస్ అధికారులు

### అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృత బందోబస్తు



శనివారం ఎపిపిఎస్సీ పరీక్షలపై సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ, ఫిబ్రవరి24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 25వ తేది ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఎపిపిఎస్సీ గ్రూపు-2 స్క్రీనింగ్ రాత పరీక్షలకు విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి వెల్లడించారు.ఈ అంశంపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాయలం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు,ఎపిపిఎస్సీ తదితర అధికారులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం జరుగనున్న గ్రూపు-2 ప్రిలిమినరీ స్క్రీనింగ్ పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్లు ఎస్పీలను ఆదేశించారు.జిల్లాల్లో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు,ఎస్పీలను సీఎస్ ఆదేశించారు. జిల్లాల్లో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు,ఎస్పీలను ఆదేశిస్తూ ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు సరఫరా వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయన్నారు.

ఉదయం 10.30గంటల నుంచి 1గంట వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు సజావుగా జరిగేందుకు నిరంతర పర్యవేక్షణకై 24మంది అఖిల భారత సర్వీసుల అధికారులు 450మంది రూట్ అధికారులు, 1330 మంది లైజనింగ్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 24వేల 142మంది ఇన్విజిలేటర్లు, మరో 8500 ఇతర సిబ్బందిని ఆయా పరీక్షా కేంద్రాల్లో నియమించడం జరిగిందన్నారు.విస్తృత బందోబస్తు చర్యల్లో భాగంగా 3971 మంది పోలీసు సిబ్బందిని నియమించడంతో పాటు పరీక్షా పత్రాలు,జవాబు పత్రాలు తదితర కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్దేశిత ప్రాంతాలకు సురక్షితంగా తరలించేందుకు వీలుగా 900 మంది ఎస్కార్ట్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.మొత్తం పరీక్షల తీరును ఎపీపీఎస్సీ నుండి 51 మంది అధికారులు పర్యవేక్షించనున్నారని తెలిపారు. ఎపీపీఎస్సీ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఇప్పటికే అదే ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మరట్వాడా నుండి దక్షిణ తమిళనాడు వరకూ అంతర్గతంగా కర్నాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి ఏర్పడింది. వీటి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు ఈ నెల 26వ తేదీ వరకూ తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఆంధ్రలో కూడా అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ తెలంగాణ, పరిసర ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొంది. ఆదివారం ఉత్తర తెలంగాణతో సహా 14 జిల్లాల్లోను, సోమవారం దక్షిణ తెలంగాణలోని 8 జిల్లాల్లో వర్షం కురిసే వీలుందని వెల్లడించింది. తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, >>2

## కాపుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన పవన్

### - మంత్రి రోజా



**తిరువతిరూరల్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ, జనసేనకు కేటాయించిన సీట్లలోనే తెలిసిపోయింది పవర్ లేని స్టార్ పవన్ కల్యాణ్ అని రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా వ్యంగ్యఅస్త్రాలు విసిరారు. చంద్రబాబు విసిరే కుక్క బిస్కెట్ల కోసం పవన్ కల్యాణ తోక ఊపుతూ జనసైనికులను నిండా మోసం చేసారని ఆరోపించారు. కాపుల ఆత్మగౌరవాన్ని తాకటు పెట్టిన ఘనత పవన్ కల్యాణ్‌కే దక్కుతుందన్నారు. శనివారం వేదాంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

టిడిపి, జనసేన కూటమి అభ్యర్థుల జాబితాతోనే తెలుస్తోంది... వైఎస్సార్సీ 175/175 సీట్లను గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. రెండు పార్టీలలో పోటీచేసే అభ్యర్థుల జాబితా చూసాక, పవన్ కల్యాణ్ ఎందుకు పార్టీ పెట్టాడో కూడా అర్థం కావడం లేదని, మాకేకాదు జనసేన నాయకులకు, కార్యకర్తలకు ఏమీ అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవ చేసారు. నిన్నటివరకు పవర్ షేరింగ్, సీట్ షేరింగ్, ఓట్ షేరింగ్ అని ప్రగల్భాలు పలికాడని, తీరా చూస్తే పావలాశాతం కూడా సీట్లు తెచ్చుకోలేకపోయాడని విమర్శించారు. పవన్ కల్యాణ్ మోసపూరిత మాటలకు జనసైనికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.

2019లో ఓ సభలో పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ తన పార్టీని తెలుగుదేశం ఎలా చూస్తోందో చెప్పుకొచ్చిన విషయాన్ని గుర్తు చేసారు. సముద్రం ఎవరి కాళ్ల పట్టుకోదని...పర్వతం తలవంచదని పెద్దపెద్ద డైలాగులు కొట్టిన పవన్ కళ్యాణ్.. చంద్రబాబు వేసిన ముష్టికి ఎందుకు తలవంచారో జనసైనికులకు సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు, బాలకృష్ణ, లోకేష్ పోటీ స్థానాలను ప్రకటించుకున్నారు గాని, పవన్ ఎక్కడి నుండి పోటీ చేస్తారో చెప్పలేదన్నారు. పవన్ పోటీ చేసే స్థానాన్ని చంద్రబాబు ఇంకా డిసైడ్ చేయలేదా అని వ్యంగ్యంగా మాట్లాడారు. 40 >>2



వనదేవతలను తీసుకెళుతన్న దృశ్యం

## వన దేవతలకు జన నీరాజనం

### 'అమ్మ'లను గమ్యస్థానాలకు తరలించే పండుగ

### మొక్కులు తీర్చి దీవెనలు పొందిన కోట్లాదిమంది భక్తులు

**మేడారం, ప్రభాతవార్త :** నాలుగు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహించిన మహాజాతర పండుగ శనివారంతో దేవతల వనప్రవేశానికి పునాదిగా నిలిచింది. గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు దేవ, దేవతలను గమ్య స్థానాలకు చేర్చేందుకు రాత్రి 6 గంటలకు పూజార్లంతా పయనమై గద్దెలకు చేరుకున్నారు. ఇందులో భాగంగానే సమ్మక్కపూజారులు, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో ప్రధానపూజారిమునేందర్ ఇంట్లో >>2

## జాహ్నవి మృతి కేసు రివ్యూ కోరిన భారత్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** అమెరికాలో ఎపికి చెందిన జాహ్నవి కందుల మృతికి కారణమైన పోలీసు అధికారి కెవిన్ డవేపై నేరాభియోగాలు మోపడం లేదని అక్కడి అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని శనివారం సియాటెల్ భారత రాయబార కార్యాలయం కోరింది.జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం. తగిన పరిష్కారం కోసం ఈ కేసు గురించి స్థానిక అధికారులు, సియాటెల్ పోలీసుల వదనద గట్టిగా లేవనెత్తాం. సమీక్ష కోసం ప్రస్తుతం ఈ కేసులను సియాటెల్ అటార్నీ కార్యాలయానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం. ఈ విషయంలో సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం' అని సియాటెల్‌లోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

కర్నూలు జిల్లాకు చెందిన 23 ఏళ్ల కందుల జాహ్నవి 2023 జనవరిలో సియాటెల్‌లోని పోలీసు పెట్రోలింగ్ వాహనం ఢీకొని మృతి చెందిన విషయం తెలిసిందే. సాక్ష్యాధారాలు లేకపోవడంతో డవేపై అభియోగాలు మోపడంలేదని పేర్కొంటూ.. కింగ్ కౌంటీ ప్రాసిక్యూటింగ్ కార్యాలయం రెండు రోజుల క్రితం ప్రకటించింది. సీనియర్ అటార్నీలతో దీనిపై విచారణ జరిపిన తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది.

# 613 కోట్లతో 'అమృత్ భారత్'

### 34 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ: ద.మ. రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** రాబోయే అర్థ శతాబ్దిలో, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా చేపట్టనున్న 554కిపైగా రైల్వే స్టేషన్లలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా, అత్యాధునిక సదుపాయాలను కల్పించే క్రమంతో పాటు మరో 1500 ఆర్‌ఒబి/ ఆర్‌యుబిలకు, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 26 వర్చువల్ ద్వారా చేయనున్నట్లు దక్షిణ మధ ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఆన్‌లైన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. అమృత్ భారత స్టేషన్ పథకంలో భాగంగా, ఎపిలో రెండు దశల్లో రూ.982.9 కోట్ల రూపాయల వ్యయంతో మొత్తం 49 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకంలో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన అన్నారు.

తొలిదశలో ఇప్పటికే 369.60 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు దాదాపుగా పూర్తి అయ్యాయని వాటిలో కొన్నింటిని ప్రారంభించడంతోపాటు, తాజాగా రెండోదశలో మంజూరు చేసిన రూ.613. 30 కోట్ల రూపాయల వ్యయంతో అదనంగా చేపట్టనున్న మరో 34 రైల్వే స్టేషన్లలో ఆధునికరించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో రెండో దశలో స్టేషన్లలో మంజూరుచేసిన నిధుల వివరాలు.. ఆదోని రూ.10.26 కోట్లు, అనంతపురం రూ.9.29 కోట్లు, అనపర్తి రూ.20.71, బాపట్ల రూ.17.13, చీరాల రూ.17.13, చిత్తూరు రూ.13.99, కంభం రూ.11.7, ధర్మవరం రూ. 7.14, ద్రోణాచలం రూ.8.64, యలమంచిలి రూ.13.13, గిద్దలూరురూ.11.7, గుత్తి రూ.10. 81, గుడివాడ రూ.17.13, గుణదలరూ.14,13, గుంటూరురూ. 15.8,కడప రూ.20.35, మాచెర్ల రూ.9.5, మచిలీపట్నం రూ.17.13, మదనపల్లె రూ.8.01, మంగళగిరి రూ.13.6, మంత్రాలయం రోడ్ రూ.3.58, మార్కాపురం రోడ్ రూ.11.6, నడికూడి రూ.11.3, నంద్యాల రూ.10.6, నరసరావుపేట రూ.11.3, పాకాల రూ.7.28, రాజమండ్రి రూ.214.00, రాజంపేట రూ.5.93, రాయనపాడు రూ.12.13, సామర్లకోట రూ.15. 13, సత్తెనపల్లి రూ.11.3, శ్రీకాళహస్తి రూ.11.9, తాడిపత్రి రూ.7.68, విను >>2



శనివారం ముంబయిలో ఒక లోకల్ ట్రైన్‌లో ప్రయాణించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## ముంబయి లోకల్ ట్రైన్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ముంబయి, ఫిబ్రవరి 24:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ముంబయి లోకల్‌ట్రైన్‌లో ప్రయాణిస్తూ అందరినీ ఆశ్చర్య పరిచారు. ఆమె ఘట్‌కోపర్‌నుంచి కళ్యాణ్‌వరకూ ట్రైన్‌లోప్రయాణిస్తూ ప్రయాణికులతోముచ్చటించినట్లు ఆమె కార్యాలయం అధికారిక ఎక్స్‌లో ట్వీట్ చేసింది. అందులో ఆమె యువతతో ఉత్సాహంగా మాట్లాడుతూ సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రైల్వే సదుపాయాలు సేవలపై ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. రైళ్లలో రద్దీ, మౌలిక సదుపాయాల కల్పనపై చర్యలు తీసుకోవాలని వారు ఆమెను కోరారు. నిర్మలమ్మ ఈ విధంగా రైళ్లలో ప్రయాణించి ప్రజలతో ముచ్చటించడంపై అన్నివర్గాల ప్రజలు ఆమెను అభినందిస్తున్నారు. రోజూ ఈ రైళ్లలో 60 లక్షలమంది ప్రయాణిస్తున్నారని, ప్రధానిమోదీ కూడా ఇలా రైళ్లలో ప్రయాణించి ప్రజలతో ముచ్చటిస్తుంటారు. గత ఏడాది ముంబయి మెట్రోలో కొత్తసేవలను ప్రారంభించిన అనంతరం మోదీ గుండవలి, మొగ్రా స్టేషన్లమధ్య మెట్రోలో ప్రయాణించారు. అప్పుడు ఆయనతోపాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లు కూడా ఉన్నారు.

## ఉపరితల ద్రోణి

>> వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని ప్రకటించింది. హైదరాబాద్‌లో రాత్రి సమయాల్లో తేలకపాటి వర్షం పడుతుందని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ అండ్ ప్లానింగ్ సొసైటీ వెల్లడించింది. అదే సమయంలో రాత్రి పూట ఉష్ణోగ్రతలు పెరిగే వీలుందని తెలిపింది. కాగా ఈ నెల 27వ తేదీ నుండి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని పేర్కొంది.

## 'అమృత్ భారత్'

>>కొండ రూ.12.4 కోట్ల రూపాయల చొప్పున రెండో దశలో మొత్తం 34 రైల్వే స్టేషన్లను రూ.613.3 కోట్ల రూపాయలతో ఆధునికరించనున్నట్లు ఆయన వెల్లడించారు.
అలాగే రాష్ట్రంలో 59, రాయలసీమలోని అన్నమయ్య, కడప, అనంతపురం, కర్నూలు, నారాయణపేట, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 24 ప్రాంతాల్లో ఆర్‌యుబిలను శంకుస్థాపన గావించడంతోపాటు, జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ముఖ్య పౌర సంబంధాల అధికారి రాకేశ్, పిఆర్ఓలు అనిల్‌కుమార్, రాజేష్, శ్రీనివాసులు, నాగరాజు, కరుణాకర్, ఆయా విభాగాల సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఉపాధి

>> జీవన క్రాంతి పథకాన్ని అమలు చేస్తారు. వ్యవసాయ అనుబంధరంగాలపై గత ప్రభుత్వాలు ఉదాసీనతను ప్రదర్శించాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇవి పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. వాటికి పునర్వైభవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు. తాను ప్రజాసంకల్ప పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామన్నారు. ఈ రోజు నెరవేర్చామన్నారు. అక్కచెల్లెమ్ములకు తోడుగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమన్నారు. వారికి జీవనోపాధి కోసం ఐటీసీ, అమూల్, రిలయెన్స్ ఫీఆండ్‌జీ, హెచ్‌ఎల్‌ఎల్, అల్లానావంటి సంస్థలతో ఒప్పందం,ఆయా సంస్థల సహకారంతో అక్కచెల్లెమ్మలకు ఆయా వ్యాపారాల్లో తోడ్పాటు కల్పిస్తున్నామన్నారు. ఆ విధంగా వారికి వ్యాపారంలో లాభాలు వచ్చే విధంగా ప్రభుత్వం సహకారమందిస్తోందన్నారు. గొర్రెలు,మేకల యూనిట్లల్లో నాణ్యమైన జీవాలు రావడానికి వీలుగా ఇద్దరు పశువైద్యులు,సెర్ప్ అధికారులు, బ్యాంకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసామన్నారు. అవి లబ్దిదారులకు అడుగడుగునా తోడుగా నిలుస్తాయన్నారు, వారికి ధృవీకరణ తరువాతే వాటి కొనుగోలుకు అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా జగనన్న జీవక్రాంతి, చేయూత,ఆసరా పథకాల ద్వారా అవసరమైన సేవలు అందిస్తామన్నారు, టీకాకరణ సేవలను, జీవాలకు టీకాలు వేయడం, ఇతర వెటర్నరీ సర్వీసులు ఆర్బీకెల పరిధిలో చేస్తామన్నారు. రైతులకు మాదిరిగా పశువులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామన్నారు. వైఎస్సార్ సన్నజీవాల నష్ట పరిహారం (ఇన్సూరెన్స్)ను ఆర్బీకేల పరిధిలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో మేకలు, గొర్రెలు పెంపకందారులకు అల్లానా గ్రూపు అందుబాటులో ఉంటుందన్నారు.వ్యవసాయ అనుబంధ రంగా మరింత సృజనాత్మకతను సాధించే దిశలో మహిళలకు శిక్షణ అందిస్తున్నామన్నారు. వ్యవసాయంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్లు, చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటుంబాలకు ఆదాయం ఉంటుందన్నారు. కరువు,కాటకాలు వచ్చినా అవి ఆదుకుంటాయన్నారు. రైతన్నలకు అక్కచెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి అన్నారు. ఈ విషయంలో మహిళలకు ప్రోత్సాహం,ఆర్థికంగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు. ఇప్పటికే అమూల్,జగనన్న పాలవెల్లువ ద్వారా వారి సగటు ఆదాయాన్ని ప్రభుత్వం వృద్ది చేసిందన్నారు. అదే రీతిలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడ్డ మహిళల కోసం జీవక్రాంతి పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే 'జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే 'జీవక్రాంతి'పథకం ముఖ్యఉద్దేశం. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా రైతుల్లో మరింత ఆర్థిక అభివృద్ధి వస్తుందన్నారు.

## తెలంగాణలో రైల్వే అభివృద్ధి పనులకు ప్రధాని మోడి శంకుస్థాపన

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. శంకుస్థాపనలతోపాటు దేశవ్యాప్తంగా 500పైగా అమృత్ భారత్ స్టేషన్‌లను ప్రారంభించనున్నారు. సోమవారం రాష్ట్రంలో రూ.621కోట్లు పనులకు శంకు స్థాపన చేయనున్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో రూ.230కోట్లకు పైగా నిధులతో చేపట్టనున్న 15 అమృత్ భారత్ స్టేషన్లు, రూ.169కోట్లకు పైగా నిధులతో 17 రైల్వే ఫ్లైఓటర్లు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. అంతేకాకుండా రూ.221కోటతో పూర్తి చేసిన మరో 32 రైల్వే ఫ్లై ఓవర్, రైల్ అండర్ పాస్‌లను జాతికి అంకితంచేస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులవిలువ రూ.621కోట్లు, రాష్ట్రంలో మొత్తం 40 అమృత్ భారత్ స్టేషన్లు పునరావృద్ధికి రూ.224కోట్లు ఖర్చుచేస్తున్నారు. ఇందులో భాగంగానే రూ.894 అంచనా వ్యయంతో గత ఆగస్టు 21 అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రధాని భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అమృత్ భారత్‌లో భాగంగా దక్షిణ మధ్యరైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ఆర్‌ఓబీ, ఆర్‌యుబిల నిర్మాణానికి రూ.1853 కోట్లు కేటాయించారని జిఎం అరుణ్‌కుమార్ తెలిపారు.



శనివారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు. చిత్రంలో పవన్, నాదెండ్ల, అచ్చెన్నాయుడు, యనమల తదితరులు

# ఉమ్మడి అభ్యర్థులు రెడీ

>> ప్రస్తుతానికి జనసేన నుంచి తొలి జాబితాలో ఐదుగురి అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించారు. ఉమ్మడి జాబితా విడుదల సందర్భంగా టిడిపి నేత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం,భావి తరాల భవిష్యత్తు కోసమే జనసేనతో పొత్తు నిర్ణయం అన్నారు. తమ పొత్తు కుదిరిన రోజే వైఎస్సార్సీ పార్టీ కాడి వదిలేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ కలిసివస్తే తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. తాము ఈ రోజు ప్రకటించిన ఉమ్మడి అభ్యర్థుల జాబితాను గమనిస్తే జనసేన అభ్యర్థులంతా విద్యావంతులేనన్నారు. టిడిపి, జనసేన జాబితాలో మొత్తం 19మంది మహిళలకు అవకాశం కల్పించామన్నారు.అభ్యర్థుల్లో 45 ఏళ్లలోపు వారు 24 మంది ఉండగా 60 ఏళ్లలోపు వారు 55 మంది,70 ఏళ్లలోపు వారు 20 మంది ఉన్నారన్నారు

**తెలుగుదేశం పార్టీ తొలి జాబితా అభ్యర్థులు వీరే**

ఇచ్ఛాపురం- బెందాళం అశోక్, టెక్కలి-అచ్చెన్నాయుడు, ఆముదాలవలస- కూనరవికుమార్, రాజాం-కొండ్రు మురళీ,కురుపాం-తోయ్యక జగదీశ్వరి, పార్వతీపురం-విజయ్‌బోనేల,సాలూరు-గుమ్మడి సంధ్యారాణి, బొబ్బిలి -ఆర్ఎస్‌వికెస రంగారావు(బేబి నాయన) , గజపతినగరం-కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం-అదితి గజపతిరాజు, విశాఖ ఈస్ట్- వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ వెస్ట్ - పివిజిఆర్ నాయుడు,అరకు-సియ్యారి దొన్నుదొర, పాయకరావుపేట-వంగలపూడి అనిత, నర్సీపట్నం- చింతకాయల అయ్యన్న పాత్రుడు,తుని-యనమల దివ్య,పెద్దాపురం-నిమ్మకాయల చిన రాజప్ప, ముమ్మిడివరం-దాట్ల సుబ్బరాజు,పి,గన్నరం- రాజేశ్‌కుమార్, కొత్తపేట-బండారు సత్యానందరావు, మండపేట-జోగేశ్వరరావు, రాజమండ్రి సిటీ-ఆదిరెడ్డివాసు, జగ్గంపేట-జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రు), ఆచంట-పితాని సత్యనారాయణ, పాలకొల్లు- నిమ్మల రామానాయుడు, ఉండి-మంతెన రామరాజు, తణుకు-అరిమిల్లి రాధాకృష్ణ, చింతలపూడి-సోంగరోషన్, నూజివీడు- కొలసు పార్థసారధి, గన్నవరం-యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ-వెనిగండ్ల రాము,పెడన-కాగిత కృష్ణ ప్రసాద్, మచిలీపట్టణం-కొల్లు రవీంద్ర, పామర్రు-వర్ల కుమార రాజ, విజయవాడ ఈస్ట్ - గద్దె రామ్మోహనరావు, నందిగామ- తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట-శ్రీరామ్‌రాజగోపాల్(తాతయ్య),తాడికొండ - తెనాలి శ్రవణ్‌కుమార్,మంగళగిరి-నారా లోకేష్, పొన్నూరు- దూళిపాళ్ళ నరేంద్ర, మేమూరు(ఎస్సీ) - నక్కా ఆనంద్‌బాబు,రేపల్లె - అనగాని సత్యప్రసాద్, బాపట్ల - వి.నరేంద్రవర్మ, ప్రత్తిపాడు(ఎస్సీ)-బూర్ల రామాంజినేయులు,చిలకలూరిపేట-పత్తిపాటి పుల్లారావు, సత్తెనపల్లి-కన్నా లక్ష్మినారాయణ, వినుకొండ-జివి ఆంజనేయులు,మాచర్ల-జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యర్రగొండపాలెం(ఎస్సీ)-గూడూరి ఎరిక్సన్‌బాబు, పర్చూరు- ఏలూరి సాంబశివరావు, అద్దంకి-గొట్టిపాటి రవికుమార్,సంతనూతలపాడు(ఎస్సీ)- బొమ్మాజీ నిరంజన్ విజయకుమార్,ఒంగోలు-దామచర్ల జనార్ధనరావు, కొండపి-డోలా బాలవీరాంజనేయస్వామి, కనిగిరి-ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కావలి-కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు సిటీ- పి.నారాయణ, నెల్లూరు రూరల్-కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గుడూరు(ఎస్సీ)- పాశం సునీల్‌కుమార్, సూళ్లూరుపూట (ఎస్సీ)-నెలవేల విజయశ్రీ, ఉదయగిరి-కాకర్ల సురేష్, కడప -మాధవిరెడ్డి, రాయచోటి-మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పులివెందుల-మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,మైదుకూరు-పుట్టా సుధాకర్ యాదవ్, ఆళ్ళగడ్డ-భూమా అఖిలప్రియ, కర్నూలు- టిజి భరత్, పాణ్యం-గౌరు చరితారెడ్డి, నంద్యాల-ఎన్ఎండీ ఫరూక్, బనగాలపల్లి- బిసి జనార్ధనరెడ్డి, డోన్-కోట్ల సూర్యప్రకాశరెడ్డి, పత్తికొండ- కెఇ శ్యాంబాబు,కోడుమూరు-బొగ్గుల దస్తగిరి,రాయదుర్గం-కాలువ శ్రీనివాసులు,ఉరవకొండ-పయ్యావుల కేశవ్, తాడిపత్రి- జెసి అస్మిత్‌రెడ్డి,శింగనమల(ఎస్సీ)-బండారు శ్రావణిశ్రీ, కల్యాణ్‌దుర్గం-అమిలినేని సురేంద్ర బాబు, రాప్తాడు - పరిటాల సునీత, మడకశిర(ఎస్సీ)- ఎంఈ సునీల్‌కుమార్, హిందుపురం-నందమూరి బాలకృష్ణ, పెనుకొండ-సవిత, తంబళ్ళపళ్ళె-జయచంద్రారెడ్డి,పీలేరు-నల్లూరి కిశోర్‌కుమార్‌రెడ్డి, నగరి - గాలి భానుప్రకాశ్, గంగాధరనెల్లూరు(ఎస్సీ)-డాక్టర్ వీఎం థామస్, చిత్తూరు-గురజాల జగన్‌మోహన్, పలమనేరు-ఎస్.అమరనాథ్‌రెడ్డి, కుప్పం-నారా చంద్రబాబునాయుడులు టిడిపి అభ్యర్థులుగా పోటీ చేస్తారు.,

**జనసేనపార్టీ అసెంబ్లీ తొలిజాబితా అభ్యర్థులు వీరే ,**

నెల్లిమర నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, రాజానగరం నుంచి బత్తుల రామకృష్ణ,కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీ, తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్‌లు జెఎస్పీ అభ్యర్థులుగా రంగంలో ఉంటారు,ఈ జాబితా విడుదల సందర్బంగా పవన్ కల్యాణ్ ఉద్వేగంగా మాట్లాడుతూ మనం ఒక లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.ఎన్ని సీట్లుల్లో పోటీ చేస్తున్నామో కాదు,ఎన్నింటిలో మనం అనుహ్య విజయాలను సాధించాలనే దానిపై దృష్టి పెట్టాలన్నారు.

## తాకట్టు పెట్టిన పవన్

>> ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు, కేంద్రంలో చక్రం తిప్పుతానని డప్పుకొట్టుకునే చంద్రబాబు, పవర్‌లేని పవర్‌స్టార్‌లు సి.యం. జగన్మోహన్‌రెడ్డి చూసి వణికిపోతున్నారని ఎద్దేవ చేసారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో కలుసుకుని, ఎవరి చంకనెక్కాలో తెలియని గందరగోళంలో ఉన్నారన్నారు.

# జన నీరాజనం

>> ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆడబిడ్డలు మొక్కులు చెల్లించారు. డోలు వాయిద్యాలతో ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అక్కడి నుండి గుడికి బయలుదేరి వెళ్ళారు. సమ్మక్క గుడిలో పూజారులు, గ్రామపెద్దలు సమ్మక్క దేవతకు ఇష్టానుసారంగా మొక్కులు సమర్పించారు. మహాజాతర పండుగ సందర్భంగా ఏమైనా పొరపాట్లు జరిగేదుంటే క్షమించమని వేడుకున్నారు. అక్కడి నుండి బయలుదేరి గద్దెలకు చేరుకున్నారు. పోలీసులు రూప్ పార్టీ బందోబస్తు నడుమ గద్దెలకు వెళ్లారు. మహాజాతర పండుగ సందర్భంగా చిలకలగుట్ట నుండి సమ్మక్క దేవతను కుంకుమ భరణి రూపంలో గద్దెలపై ప్రతిష్ట చేశారు. అదే కుంకుమ భరణిని వన ప్రవేశం సందర్భంగా దేవుని కుండలను గద్దెలపై ఉంచి కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకుని చిలకలగుట్టకు పయనమయ్యారు. కిలో మీటర్ దూరంలో ఉన్న చిలకలగుట్టకు చేరుకుని యధాస్థానంలో ఉన్న కుంకుమభరణిని ఉంచుతారు. రాత్రి 9 నుండి 10 గంటల నడుమ పూజారులు అంతా ప్రత్యేక పూజలు నిర్వహించి మళ్ళొచ్చే రెండేండ్లకు ఒకసారి జరిగే మహాజాతర పండుగకు వచ్చి దర్శిస్తామని మొక్కులు సమర్పించారు. అక్కడి నుండి బయలుదేరి గమ్యస్థానాలకు చేరుతారు. దేవతలను గమ్యస్థానాలకు తరలించే క్రమంలో పగిడిద్దరాజు (సమ్మక్కభర్త)ను పెనక వంశస్తులైన పూజారులు పగిడిద్దరాజును తీసుకుని డోలు వాయిద్యాలతో గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపురం చేరుకున్నారు. శనివారం రాత్రికి అక్కడ విడిది చేసి మరుసటి రోజైన ఆదివారం నాడు అక్కడి నుండి కదిలి లింగాల, గుండాల మీదుగా పూనుగొండ్లకు చేరుకుంటారు. పగిడిద్దరాజు ఆలయంలో ప్రతిష్ట చేసి మొక్కులు సమర్పించారు. అదేవిధంగా గద్దెలపై ప్రతిష్ట కాబడిన గోవిందరాజును కాక వంశస్తులైన పూజారులు తీసుకుని ఊరట్టం మీదుగా అర్ధరాత్రి సమయంలో కొండాయికు చేరుకున్నారు. పూజలు నిర్వహించి మరుసటి రోజు ఆదివారం పండుగ చేస్తారు. ఈ క్రమంలో సమ్మక్క కూతురు అయిన సారలమ్మను కాక వంశస్తులైన పూజారులు గద్దెలపై నుండి ప్రధాన పూజారులు అయిన కాక సారయ్య, కాక శ్యాం, కాక కిరణ్ డోలువాయిద్యాలతో కదిలించి కన్నెపెల్లికి చేరుకున్నారు. ఈ విధంగా నలుగురు దేవతలు క్రమాధిక్రమంలో గమ్యస్థానాలకు చేరుకున్నారు. లక్షలాది మంది భక్తులు చివరి రోజు అయిన శనివారం రోజు రాత్రి వరకు దేవతలంతా వన ప్రవేశం చేసే వరకు వేచి ఉన్నారు. దేవతలు పయనమై వెళ్ళే క్రమంలో గద్దెల ముందట దేవతల దీవెనలను పొందారు. రెండేండ్లకు ఒకసారి జరిగే జాతరకు మళ్ళీ వస్తామని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్, తహసిల్దార్ తోట రవీందర్ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన 'సిద్ధ'మైతే.. మాది యుద్ధం

## రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే 24 సీట్లలో పోటీ: పవన్

**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎక్కువ స్థానాలు తీసుకుని ప్రయోగం చేసేకంటే తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా ముందుకెళ్తున్నామని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. శనివారం 99 మందితో టిడిపి-జనసేన అభ్యర్థుల తొలి జాబితా ప్రకటన సమావేశంలో పవన్ మాట్లాడారు. రాష్ట్రాన్ని దారిలో పెట్టటమే లక్ష్యమని, పార్టీ, వ్యక్తి ప్రయోజనాలు దాటి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్నామని అన్నారు.. 2019 నుంచి మనం అరాచక పాలనలో నలుగుతున్నామని, ఇలాంటి సమయంలో బాధ్యతతో ఆలోచించామని తెలిపారు.. కొందరు 45కావాలి, 75కావాలన్నారని, వారితో అపుడే చెప్పానని, 2019లో 10 స్థానాలన్నా గెలిచి ఉంటే నేడు ఎక్కువస్థానాలు అడగటానికి అవకాశం ఉండేదని, అందుకే తక్కువ స్థానాల్లో గట్టి పోటీ ఇవ్వాలని 24 స్థానాల్లో పోటీచేస్తున్నామని పవన్ తెలిపారు. జనసేనకు కేటాయించిన 24 స్థానాలే కనబడుతున్నాయని తెలిపారు.. కానీ 3 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేస్తే 21 స్థానాలు జనసేనలో భాగమవుతాయని తెలిపారు.. పార్లమెంట్ స్థానాల పరిధిని కలుపుకుంటే 40 స్థానాల్లో పోటీచేస్తున్నట్టే లెక్క అని అన్నారు.. టిడిపి-జనసేన పొత్తు బలంగా ఉండాలని బిజెపిని దృష్టిలో పెట్టుకున్నామని తెలిపారు.. నాయకులందరూ వ్యక్తిప్రయోజనాలు పక్కనబెట్టి రాష్ట్ర ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాగానే త్యాగాలు చేసినవారికి ప్రతిభను బట్టి ప్రతిఫలం భవిష్యత్తులో ఉంటుందన్నారు. జనసైనికులు, వీరమహిళలు మన ఓటు టిడిపికి వెళ్లటం ఎంతముఖ్యమో. టిడిపి ఓటు జనసేనకు వెళ్లటమూ అంతే ముఖ్యం అన్నారు. తప్పకుండా టిడిపికి జనసేన ఓటు బదిలీ అవ్వాలన్నారు. రాష్ట్రం అద్భుతంగా ఉంటుందన్నారు.. పొరపత్యాలు రాకూడదని, వైఎస్సార్సీ పన్నాగాలు సృష్టిస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటామని అన్నార.. ఆయన సిద్ధం అంటున్నారు.. మేము యుద్ధం చేస్తాం.మనం గెలుస్తున్నాం.. మన ప్రభుత్వం రాబోతోంది..అని పవన్‌కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:24/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 483891
2nd Prize Rs.7000/- 79806
3rd Prize Rs.3500/-
04454 26802 41576 43374 47256
61491 71534 79330 81294 94264
4th Prize Rs.200/-
0205 2784 3427 3643 4345 4514 5485
5652 8644 9614
5th Prize Rs.100/-
1328 1451 1461 1596 1667 1914 2696
4620 4665 5673
6th Prize Rs.50/-
0113 1442 2772 3556 5629 7501 8780
0321 1551 2783 3801 5665 7875 8883
0405 1573 2804 3815 5699 8026 9023
0562 1776 2845 3852 5755 8062 9151
0619 1799 3011 4285 5885 8151 9177
0628 1800 3054 4287 5976 8217 9634
0723 1948 3133 4671 6043 8258 9636
0774 2060 3186 4723 6110 8420 9755
0819 2103 3261 4725 6568 8517 9817
0905 2323 3276 4750 6918 8571 9951
0963 2450 3312 5028 6931 8597
0989 2495 3379 5169 7166 8691
1193 2621 3409 5286 7330 8692
1359 2663 3411 5470 7418 8707
1393 2678 3488 5538 7434 8724

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 372780
2nd Prize Rs.7000/- 84619
3rd Prize Rs.3500/-
11551 22901 29314 42620 43137
51047 76186 77735 79783 85056
4th Prize Rs.200/-
0015 0258 1810 1846 1983 2058 2169
2732 5339 6200
5th Prize Rs.100/-
0924 1728 3511 3529 3760 4126 4794
8191 8911 9276
6th Prize Rs.50/-
0021 1608 3689 4802 6330 7067 8504
0200 1609 3820 4871 6336 7087 9088
0214 1757 3874 5124 6345 7125 9094
0536 1841 4045 5183 6398 7172 9337
0657 1952 4076 5259 6520 7246 9358
0777 2370 4206 5304 6523 7282 9532
0844 2432 4285 5349 6579 7341 9606
0929 2682 4458 5380 6705 7354 9746
0988 2784 4470 5576 6755 7548 9776
1080 2913 4502 5602 6799 7583 9976
1132 3285 4519 5668 6810 7654
1135 3334 4594 6022 6850 7827
1360 3354 4610 6101 6893 7872
1472 3487 4707 6192 6942 7910
1531 3586 4801 6213 6996 7955

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:24/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 961500
2nd Prize Rs.7000/- 27977
3rd Prize Rs.3500/-
00456 03668 06168 06351 43910
52235 65501 71191 87910 91342
4th Prize Rs.200/-
0463 0887 1161 3880 5583 6021 6270
7592 8040 8595
5th Prize Rs.100/-
0204 1392 2741 3830 3899 6449 7010
7935 8181 9962
6th Prize Rs.50/-
0093 1666 2905 4847 6489 7561 8973
0121 1692 3141 4866 6559 7871 9006
0245 1811 3157 4951 6668 7900 9120
0307 2061 3166 5047 6784 7909 9175
0385 2142 3774 5304 6835 7963 9309
0446 2295 3946 5697 6910 8237 9390
0567 2324 3966 5788 6955 8286 9536
0624 2411 4020 5868 7034 8309 9540
0681 2439 4330 5881 7240 8356 9619
1071 2592 4351 6017 7286 8357 9870
1127 2612 4376 6194 7316 8619
1278 2670 4677 6241 7330 8640
1558 2693 4767 6256 7351 8732
1608 2713 4805 6353 7471 8762
1637 2754 4815 6395 7557 8852

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 246225
2nd Prize Rs.7000/- 72850
3rd Prize Rs.3500/-
13788 15794 22965 26701 26939
37207 83106 91583 93817 99958
4th Prize Rs.200/-
3044 3363 3704 3873 3901 5171 5439
5890 8032 8703
5th Prize Rs.100/-
0174 3297 3414 3662 4573 5193 6174
6203 6532 9583
6th Prize Rs.50/-
0128 1939 3785 4929 6282 7557 8849
0585 1954 3925 5008 6382 7682 8997
0636 1994 4059 5014 6562 7689 9342
0652 2146 4169 5115 6649 7832 9362
0887 2211 4286 5202 6676 8104 9414
0917 2316 4304 5314 6713 8154 9470
0954 2322 4369 5534 6724 8279 9673
1058 2634 4419 5536 6867 8291 9822
1352 2799 4486 5664 7247 8329 9900
1432 2841 4506 6076 7254 8427 9904
1476 2849 4520 6150 7297 8548
1585 2921 4623 6154 7341 8580
1737 3082 4722 6210 7412 8707
1771 3422 4816 6214 7468 8714
1885 3647 4908 6262 7495 8770

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:24/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 121307
2nd Prize Rs.7000/- 34329
3rd Prize Rs.3500/-
14319 15079 20781 20991 23485
27205 34771 54889 92928 93314
4th Prize Rs.200/-
0457 0584 2172 2700 2912 3525 3651
3897 4478 4813
5th Prize Rs.100/-
1570 2182 3074 3276 4237 5168 6666
7389 8043 8998
6th Prize Rs.50/-
0214 1578 3062 4196 5975 7456 9000
0360 1673 3105 4648 6004 7612 9068
0388 1757 3264 4705 6046 7644 9198
0564 1937 3329 4722 6275 7664 9422
0646 2023 3364 4764 6387 7678 9457
0778 2054 3421 4827 6714 7782 9665
0855 2152 3427 4846 6737 8054 9798
0876 2181 3434 5122 6890 8078 9938
0990 2186 3493 5388 7031 8113 9969
0992 2448 3665 5492 7096 8280 9987
1024 2630 3672 5529 7146 8632
1194 2710 3744 5673 7171 8693
1233 2806 3789 5723 7238 8736
1434 2950 3871 5756 7245 8795
1499 3039 4135 5894 7333 8806

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 598262
2nd Prize Rs.7000/- 55542
3rd Prize Rs.3500/-
04140 28701 30596 36590 63700
63780 68771 69759 82492 97364
4th Prize Rs.200/-
1051 2727 4984 5673 6081 7371 8218
8607 8774 9684
5th Prize Rs.100/-
0198 0498 0588 1614 3588 4362 5429
7064 7077 8563
6th Prize Rs.50/-
0064 1055 2731 4923 6458 7755 9232
0069 1091 2950 5036 6462 7916 9251
0180 1103 3190 5147 6681 7946 9289
0202 1127 3392 5187 6728 8108 9334
0235 1435 3835 5196 6935 8370 9358
0322 1520 3878 5268 6940 8493 9546
0523 1639 3900 5292 7006 8501 9633
0537 1698 3929 5308 7138 8530 9885
0591 1842 4183 5312 7153 8583 9906
0695 2191 4398 5352 7226 8603 9976
0710 2219 4443 5482 7260 8727
0801 2286 4452 5974 7285 8735
0862 2349 4651 6204 7464 8741
0879 2656 4693 6323 7586 8927
0892 2709 4766 6348 7619 9116

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:24/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 658223
2nd Prize Rs.7000/- 97104
3rd Prize Rs.3500/-
04645 10048 53447 58182 58740
67067 71238 75084 81072 85205
4th Prize Rs.200/-
1015 2040 2376 2800 3479 7509 7990
7994 8073 9003
5th Prize Rs.100/-
0135 1252 3644 5445 5615 6418 7339
7525 7552 7809
6th Prize Rs.50/-
0228 1882 3272 4930 6379 7226 8472
0230 1930 3421 4952 6428 7255 8481
0260 1935 3452 5003 6429 7383 8835
0358 1969 3740 5058 6442 7627 8965
0876 2365 3931 5351 6490 7681 9096
0926 2463 4099 5677 6493 7699 9166
1001 2528 4171 5801 6512 7728 9197
1291 2545 4188 6009 6658 7748 9304
1294 2560 4323 6035 6680 7754 9538
1300 2714 4527 6071 6717 7827 9579
1379 2720 4557 6212 6743 7917
1548 2807 4624 6278 6760 8000
1551 2832 4705 6280 7005 8055
1592 3238 4765 6317 7150 8071
1859 3249 4872 6376 7172 8303

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 824892
2nd Prize Rs.7000/- 48892
3rd Prize Rs.3500/-
13684 21515 29091 34056 49838
53762 54619 63774 76932 87600
4th Prize Rs.200/-
1337 1709 3595 4464 4587 5940 6602
6924 7036 8824
5th Prize Rs.100/-
0279 1193 1424 1702 1764 3846 5032
6743 7733 7853
6th Prize Rs.50/-
0065 2000 3317 4396 6254 7240 9169
0094 2299 3378 4601 6277 7301 9273
0172 2371 3424 4750 6334 7407 9596
0188 2382 3488 4790 6357 7438 9683
0551 2453 3700 4865 6544 7705 9732
0613 2498 3731 5129 6572 7779 9772
0851 2525 3767 5225 6587 7900 9795
0876 2714 3808 5488 6604 7919 9836
0977 2785 3868 5492 6701 8261 9844
1024 2839 3889 5541 6769 8518 9921
1079 3053 3916 5730 6782 8583
1146 3110 3976 5850 6922 8681
1310 3185 4030 6001 6952 8962
1419 3309 4275 6022 7089 9029
1990 3314 4366 6118 7138 9111

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:24/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 739404
2nd Prize Rs.7000/- 32492
3rd Prize Rs.3500/-
14715 15644 17446 20544 27138
39974 60727 61654 66899 94431
4th Prize Rs.200/-
0911 1170 1764 3614 5360 6909 8144
8698 9493 9677
5th Prize Rs.100/-
3645 3738 4457 4978 4997 5668 5734
6045 6939 8720
6th Prize Rs.50/-
0135 2088 3982 4885 5666 7971 9476
0212 2364 4202 4890 5672 8066 9550
0989 2543 4270 4929 5696 8083 9656
1096 2552 4318 4960 5742 8111 9661
1161 2750 4352 5107 5874 8123 9795
1234 2796 4360 5178 5969 8223 9802
1359 3001 4374 5215 6075 8359 9833
1429 3355 4384 5251 6335 8400 9876
1490 3611 4518 5373 6541 8669 9877
1608 3615 4537 5421 6597 8712 9931
1720 3681 4563 5460 7144 8715
1833 3700 4590 5482 7370 8812
1910 3755 4610 5533 7373 8918
2004 3832 4643 5577 7405 8956
2014 3948 4860 5607 7881 9263

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 835364
2nd Prize Rs.7000/- 46655
3rd Prize Rs.3500/-
08755 41346 43365 50810 53295
54084 79652 81250 92495 94185
4th Prize Rs.200/-
0676 0762 1652 1737 2486 3629 3630
5757 6162 9521
5th Prize Rs.100/-
0179 0614 0722 1471 2945 4157 5635
5735 6460 9126
6th Prize Rs.50/-
0066 1962 3500 4931 6303 7228 8463
0253 2029 3755 4999 6443 7231 8648
0269 2078 3820 5140 6615 7254 8782
0288 2267 3856 5316 6658 7267 8825
0324 2290 3885 5344 6660 7280 8923
0380 2359 3932 5406 6701 7422 9264
0554 2618 4051 5511 6728 7536 9509
0838 2806 4199 5652 6861 7711 9542
1050 2887 4226 5654 6870 7722 9796
1218 2914 4271 5704 6970 7801 9889
1648 2942 4308 5884 7077 8161
1681 3104 4366 5916 7101 8202
1838 3223 4663 5933 7132 8215
1878 3243 4692 5944 7152 8365
1930 3274 4834 6127 7227 8367

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:24/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 192425
2nd Prize Rs.7000/- 79775
3rd Prize Rs.3500/-
13632 13980 24226 35626 46519
57350 68393 68710 68851 81521
4th Prize Rs.200/-
0674 2337 2575 5086 5581 5676 6586
6841 6930 6998
5th Prize Rs.100/-
0305 1514 2386 3613 4475 4536 5477
5755 6949 8930
6th Prize Rs.50/-
0055 1870 3325 4644 5555 7232 8508
0309 1908 3561 4648 5769 7469 8834
0347 2260 3619 4653 5781 7486 9232
0366 2400 3663 4809 5963 7495 9240
0827 2418 3667 4819 6044 7497 9276
0924 2445 3740 4825 6053 7538 9369
0979 2636 3895 5040 6315 7551 9670
1159 2698 3969 5198 6319 7610 9854
1172 2702 4041 5310 6393 7753 9876
1334 2827 4070 5334 6505 8009 9901
1474 2863 4112 5343 6775 8032
1485 2915 4217 5432 6802 8109
1512 3058 4243 5445 7027 8340
1709 3117 4412 5495 7067 8406
1815 3162 4462 5546 7213 8455

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 434923
2nd Prize Rs.7000/- 67219
3rd Prize Rs.3500/-
12548 23587 34140 45150 56873
67645 78639 89137 89801 91960
4th Prize Rs.200/-
1345 2505 3502 3853 4267 5128 5541
8992 9019 9700
5th Prize Rs.100/-
4678 4886 5570 5682 6013 6049 7056
7617 8076 8511
6th Prize Rs.50/-
0168 1289 2869 4196 5839 7647 8630
0240 1321 3028 4226 5943 7669 8644
0318 1462 3171 4241 6237 7671 9117
0322 1465 3185 4297 6723 7688 9123
0481 1638 3246 4309 6860 7732 9428
0491 1655 3281 4470 6874 8278 9477
0570 1785 3294 4746 6910 8296 9796
0629 1831 3303 4804 7003 8316 9850
0776 2242 3402 4827 7141 8322 9932
0798 2314 3474 5082 7169 8346 9948
0808 2475 3475 5161 7305 8379
1039 2476 3510 5322 7336 8405
1164 2568 3754 5466 7466 8444
1215 2678 3802 5565 7499 8455
1264 2797 4105 5722 7636 8517

## వారం - వర్జ్యం

తేది : 25-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా.8.37, పుబ్బ తె.1.23
వ.ఉ.7.21-9.09
దు.సా.4.42-5.29, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.30
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యుల ప్రేమాభిమాలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**వృషభం :** రాజకీయ పలుకుబడి పెంపొందించుకోగలుగుతారు. మీ మాటలకు విలువ పెరుగుతుంది.

**మిథునం :** విదేశీ సంబంధిత అవకాశాలు మీ రక్తసంబంధీకులకు కలిసి వస్తాయి. ధనలాభం.

**కర్కాటకం :** ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఓ అర్థం ఉంటుంది. వినూత్నంగా ఆలోచనలు సాగిస్తారు.

**సింహం :** వృత్తి,ఉద్యోగాల పరంగా అనుకూలంగా ఉంటుంది. ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**కన్య :** సహోదర, సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

**తుల :** ప్రముఖుల యొక్క అండదండలతో అతికీలకమైన వ్యవహారాలను చక్కబరచుకోగలుగుతారు.

**వృశ్చికం :** వ్యాపారస్తులకు ఆర్థిక ప్రయోజనాలు బాగుంటాయి. ప్రత్యర్థివర్గంపైన విజయం సాధిస్తారు.

**ధనుస్సు :** చెవి,ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

**మకరం :** భాగస్వామ్య వ్యాపారాలలో పెట్టుబడులను పెడతారు. అనారోగ్య సూచన.

**కుంభం :** రహస్య చర్చలు మంతనాలను సాగిస్తారు. దైవానుగ్రహం రక్షిస్తున్నట్లు భావిస్తారు.

**మీనం :** గౌరవప్రదమైన స్థానంలోని వారితోటి సత్సంబంధాలు మరింతగా బలపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టిటిడి క్యాలండర్‌లో ఇక తిరుపతి పుట్టినరోజు వేడుక

## గోవిందనామస్మరణలతో పులకించిన తిరునగరి

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** రామానుజాచార్యుల దివ్యహస్తాలతో ప్రారంభించబడిన తిరుపతినగరం 894 సంవత్సరాలు పూర్తిచేసుకుందని, ఇకపై ప్రతి ఏటా ఫిబ్రవరి 24 తిరుపతి ఆవిర్భావ వేడుకలు జరుపుకునేలా టిటిడి క్యాలండర్‌లో భాగం చేస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. తిరుపతి ఆవిర్భావ వేడుకను ప్రతి ఏడాది ఇదే రోజు సాంప్రదాయంగా, ఆచారంగా మారడానికి శ్రీకారం చుట్టిన ప్రతి ఒక్కరికీ శతసహస్రవందనాలు అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా తిరుపతి ప్రజలందరూ కూడా వేనోళ్ళస్వాగతించారు. శనివారం ఉదయం తిరుపతి ఆవిర్భావ వేడుకలు గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి శోభాయాత్రగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి టిటిడి పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి. తిరుపతినగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, తిరుపతి ప్రజలు, కళాకారులు,సంగీత కళాశాల విద్యార్థులు భారీగా తరలివచ్చారు. తిరుపతి అభివృద్ధికి టిటిడి సంపూర్ణసహకారం అందిస్తుందని తెలిపారు. తిరుమల తరహాలో తిరుపతి సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచం నలుమూలల నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు తిరుపతిమీదుగా రావడం జరుగుతుందని, తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధిచేస్తున్నామన్నారు. తిరుపతి ఆవిర్భావ వేడుకలతో నగరం శనివారం వేళ గోవిందనామాలతో పులకించింది. ఆధ్యాత్మిక శోభాయాత్ర అలరించింది. ఉదయం 8గంటలకు గోవిందరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిటిడి ఛైర్మన్ భూమన, టిటిడి ఇఒ ధర్మారెడ్డి తదితరులు శోభాయాత్రను ప్రారంభించారు. గోవిందనామ సంకీర్తనలు, భజనలు చేస్తూ తిరుపతిప్రజలు భక్తిప్రపత్తులు చాటారు. ఇటు చెక్కభజనలు, కోలాటాలతో కళాబృందాలు లయబద్ధంగా ఆడుతూ పాడుతూ ముందువరుసలో కదిలాయి. పౌరాణిక వేషధారణలు ఆకట్టుకున్నాయి. వేదపండి తులు వేదమంత్రోచ్చరణల మధ్య భక్తిచైతన్య యాత్ర సాగింది.

భక్తులు కూడా బిందెలతో పసుపునీళ్ళుపోసి ముగ్గులేసి భక్తిపూర్వకంగా స్వాగతించారు. తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు తిరుపతి నగరపాలకసంస్థ కూడా తనవంతుగా భాగస్వామంతో సహకారం అందించింది.



# పవన్‌కు ఎందుకు ఇంతటి దయనీయ స్థితి: సజ్జల

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** టీడీపీ-జనసేన కూటమి తొలి జాబితాను గమనిస్తే పవన్ కల్యాణ్ ఎందుకు ఇంతటి దయనీయ స్థితిలో ఉన్నారన్న విషయం అర్ధమవుతుందని ఏపీ ప్రభుత్వ సలహాదారులు వ్యాఖ్యానించారు. 24 స్థానాలతో పవన్ వైకాంగ్రెస్‌పార్టీపై యుద్ధం చేయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ కనీసం ఆ 24 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేని స్థితిలో ఆయన ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి రెండు చోట్ల ఓడిపోయిన పవన్‌కు ఈ సారి కనీసం తాను పోటీ చేసే స్థానంపై కూడా స్పష్టత లేదన్నారు. మిగిలిన స్థానాల్లో కుడా టీడీపీ అభ్యర్థులే ఉంటారని పవన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్ష పదవి తీసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేసారు. పవన్‌ను అభిమానించే వాళ్ళు ఇకనైనా ఆలోచించాలన్నారు. చంద్రబాబుకు ఎందుకు మద్దతు ఇస్తున్నాడో పవన్ చెప్పలేకపోతున్నాడన్నారు. ఇటీవలి వరకు ఎన్నో మాటలు చెప్పిన పవన్ ఇప్పుడు ఎందుకు మద్దతు ఇస్తున్నాడో పవన్ చెప్పలేకపోతున్నాడు, జనసేన అభ్యర్థులను కుడా చంద్రబాబే నిర్ణయిస్తారా ? ఓ రాజకీయ పార్టీని నడిపే లక్షణాలు పవన్ కల్యాణ్‌కు లేవని స్పష్టంగా తెలిసిపోయిందన్నారు. ఎవరు ఎన్ని సీట్లలో ఎక్కడ పోటీ చేసినా వైకాంగ్రెస్ పార్టీకి వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది తిరిగి అధికారం చేపట్టేది తమ పార్టీనే అన్నారు. టీడీపీ, జనసేన అయిదేళ్ళ నుంచి నేరుగా పొత్తులో ఉన్నాయన్నారు. ఆ రెండు పార్టీలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ పడి గెలిచామన్నారు. ఇప్పుడు ఆ పార్టీ పొత్తులో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయడం మాకు పెద్ద ఆశ్చర్యం కాదన్నారు. చంద్రబాబు పొత్తుతో మా పార్టీ కాడిపాడేసిందని వ్యాఖ్యానించడం చూస్తుంటే ఆయన తెలివితేటలు చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. చంద్రబాబు బిల్డప్‌లు మానుకోవాలని హితవు చెప్పారు.



## తాడేపల్లిగూడెం సభనిర్వహణకు జనసేన-టిడిపి సమన్వయ కమిటీ నియామకం

**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 28వ తేదీన తాడేపల్లిగూడెంలో నిర్వహించే జనసేన-టిడిపి బహిరగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ కమిటీ ఏర్పాటైంది.. 10 మంది సభ్యులతో ఈ కమిటీ ఉంటుందని తెలిపారు. ఈ కమిటీలో తెలుగుదేశం నుంచి ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, ఎంవి సత్యనారాయణరాజు, జనసేన నుంచి కొటికలపూడి గోవిందరావు, కందుల దుర్గేష్, బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, చాగంటి మురళీకృష్ణ, రత్నం అయ్యప్ప ఉన్నారని జనసేన అధ్యక్షులకు రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ శనివారం తెలిపారు.

## ఎన్నికల్లో అవకతవకలను ప్రోత్సహిస్తున్న అధికార పార్టీ

### రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో అవకతవకలకు అధికార పార్టీ బహిరంగంగానే ప్రోత్సహిస్తోందని భారతీయ జనతా పార్టీ(బిజెపి) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. వాలంటీర్లు ఫ్యాన్ గుర్తుపై ఓటేసేలా చేయాలని సీఎం జగన్ బహిరంగ సభలో చెప్పారన్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు గ్రామ వాలంటీర్లను బూత్ ఎజెంట్లుగా ఉండాలని అన్నారు. ఇంకో ఎన్నికల సంగం నిబంధనలను అధికార పార్టీ అతిక్రమిస్తోందన్నారు. వీటిపై ఆధారాలతో ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసామన్నారు. దొంగ ఓట్ల అంశంలో ఎలక్షన్ కమిషన్ నిబంధనలను కొందరు ఉల్లంఘిస్తున్నారన్నారు. విజయవాడ బిజెపి కార్యాలయంలో 26 జిల్లా ఇంచార్జీల సమావేశంలో ఎన్నికల సమయంలో వ్యవహరించాల్సిన తీరుపై మార్గనిర్దేశనం చేయాలన్నారు. ఓటరును బూత్‌వరకు తీసుకురావడానికి చేయాల్సిన పనులపై ఇవాళ చర్చిస్తామని వెల్లడించారు. టీడీపీ-జనసేన మాత్రమే ప్రస్తుతానికి పొత్తులో ఉన్నాయన్నారు. తమ పార్టీలతో పొత్తులోకి వెళ్తుందా?లేదా అన్న విషయం అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. బీజేపీని రాష్ట్రంలో ఆశీర్వదించడానికి ప్రజలు ముందకొస్తున్నారన్నారు.

# మొదటి జాబితాకే కంపించిన తాడేపల్లి ప్యాలెస్

## వైఎస్సార్సీకి మైండ్ బ్లాంక్ తప్పదు: టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు బోండా ఉమా వ్యాఖ్య



**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు గానూ టిడిపి-జనసేన 118 స్థానాలు ఒకేసారి ప్రకటంచిందని, అంతా సాఫీగా జరిగిందని, వైకాపా మాదిరి ఎలా కుదుపులేమీ లేవని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. 80 సీట్లు ప్రకటించానికే వైకాపా కల్లోలమైందన్నారు. అనేకమంది ఎంపిలు, ఎమ్మెల్యేలు వైకాపా నుంచి జారిపోయారన్నారు. జగన్ ఫ్రస్టేషన్‌లో ఉన్నారన్నారు. టిడిపి-జనసేన అభ్యర్థుల ప్రకటనతో వైకాపా అగ్రనేతలకు ప్యాంట్లు తడిసిపోయాయని అన్నారు.. దీంతో సజ్జల తెరమీదకు వచ్చి అవాకులు, చవాకులు పేలారన్నారు. పవన్ కళ్యాణ్ సీటు ప్రకటించలేదన్న సజ్జల, జగన్‌రెడ్డి ఏ సీటు నుంచి పోటీ చేస్తారో ఇంకా ఎందుకు ప్రకటించలేదో ముందు చెప్పాలన్నారు. మా పొత్తులు, మా సీట్ల గురించి ఓవర్‌గా రియాక్ట్ అవుతున్నారంటే, మీరు భయపడుతున్నట్టే కదా? అని అన్నారు..ఎగిరెగిరిపడుతున్న అంబటికి అసలు సీటు ఉందోలేదో చెప్పాలన్నారు. ఆయన సీటుకే గ్యారెంటీ లేదని, మళ్లీ టిడిపి-జనసేన పొత్తుపై మాట్లాడతారా? అని అన్నారు.. జగన్‌ను నమ్మి ఎక్కువ నోరు పారేసుకోవద్దన్నారు.. తానుచేసిన తప్పులకు బదిలీలు అని ఇప్పటికే 77 మందిని బలిచేశారన్నారు.. మళ్లీ మళ్లీ మారుస్తు న్నారని, రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన ఘన విజయం సాధించి జగన్ దోపిడీ పాలనకు, ప్రజా పీడనకు స్వస్తిపలకటం ఖాయం అని అన్నారు.



# టిటిడి గోశాలకు సాహివాల్ దేశీయ గోవులు

## 25 ఆవులను బహుకరించిన దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి స్వచ్ఛమైన దేశీయజాతి ఆవుల నుండి పాలు, నవనీతం, నెయ్యి సేకరించేందుకు అవసరమైన దేశీయ సాహివాల్ జాతిగోవులను దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్ విరాళంగా అందజేశారు. గుజరాత్‌కు చెందిన ఈ సాహివాల్ 25గోవులను శనివారం సాయంత్రం టిటిడి ఎస్వీగోశాలకు అందజేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే వేణుగోపాల్ ఆవులను దాణా అందించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో నిత్యకైంకర్యాలకు 30కిలోల నెయ్యి అవసరమవుతుంది. గతంలోనూ మద్దిశెట్టి వేణు గిర్‌జాతిగోవులు 25వాటిని అందించారు. ఈ సందర్భంగా దాత కుటుంబసభ్యులను టిటిడి అభినందించి, శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. మరో 500వరకు దేశీయ గోజాతి ఆవులు అవసరమవుతాయి.

# టిడిపి-జనసేన అభ్యర్థుల ప్రకటనతో వైఎస్సార్సీకి వణుకు



## ఒక్కస్థానంలో అభ్యర్థిని ప్రకటించుకోలేని వైకాపా దుస్థితి

## అంబటి, రోజా, అమర్నాథ్‌లకు సీట్లున్నాయా? వైకాపా కార్యాలయాలు అద్దెకిచ్చుకోవటమే

## మీడియా సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి-జనసేన పార్టీల అధినేతలచే ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదలతో ఏకంగా తాడేపల్లి ప్యాలెస్ కిందే భూకంపం వచ్చిందని, రాష్ట్రంలో ఎండలు పెరిగినప్పటికీ తాడేపల్లి కొంపలో మాత్రం ఎన్నికూలర్లు వేసినా అక్కడున్న నాయకులకుచెమటలు ఆగటం లేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం-జనసేన పొత్తు ప్రకటించింది మొదలు, నేటి అభ్యరుథల ప్రకటన వరకు జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా నేతలు ఎందుకంతగా మితిమీరి స్పందిస్తున్నారో తెలియ టం లేదన్నారు. టిడిపి-జనసేన కలిసే పోటీచే స్తాయని తొలినుంచీ చెబుతూనే ఉన్నామన్నారు. ఇరుపార్టీలు పొత్తుకు సిద్ధమైనప్పటి నుంచి వైకాపా ఏదోరకంగా తమ మధ్య విబేధాలు సృష్టించటానికి చేయాల్సిన కుట్రలన్నీ చేసిం దన్నారు. తాజాగా టిడిపి-జనసేన అభ్యర్థుల ప్రకటన తర్వాత కూడా సజ్జల పాతపాటే మాట్లాడితే, వైవిసుబ్బారెడ్డి, మంత్రులు అంబటి, రోజా సహా వైకాపా నేతలంతా ఒకరి తర్వా ఒకరు తమకొచ్చిన వణుకుడు రోగంతో మాట్లాడారని అన్నారు. 175 స్థానాలు గెలుస్తామని, గొప్పలు చెబుతున్న వైకాపా నేతలు టిడిపి-జనసేన పొత్తుని చూసి ఎందుకు భయపడుతున్నారని అన్నారు. టిడిపి-జనసేన కూటమి ఒకేసారి 99 మంది అభ్యర్థుల్ని ప్రకటించేసరికి వైకాపా నేతలు ప్యాంట్లు తడుస్తున్నాయన్నారు.. ప్రతిపక్షపా ర్టీల పొత్తుపై ఏడ్చేబదులు, ఐదేళ్లలో తాను చేసింది జగన్‌రెడ్డి ఎందుకు చెప్పుకోలేకపో తున్నారని అన్నారు. 50 రోజుల్లో మొత్తం తతంగం ముగిసి పోతున్నా కూడా,. జగన్‌రెడ్డి ఇప్పటికీ పూర్తిగా ఒక్క స్థానానికి కూడ అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. ఇప్పటివరకు వైకాపా తరపున ప్రకటించిన వారంతా ఆయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలు మాత్రమేనని, పోటీచేసే అభ్యర్థులు కాదరని గతంలో జగన్‌రెడ్డే చెప్పారన్నారు. టిడిపి-జనసేన పొత్తుపై నోరు పారేసుకుం టున్న అంబటి, రోజా, గుడివాడ అమర్నాథ్‌లకు సీట్లున్నాయా? గత ఎన్నికల్లో ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధుల్ని ఇపుడు ఎన్నికలకు 6 నెలల ముందు వేరోచోరటకి మార్చటాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. గతంలో జగన్‌రెడ్డి పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేసినపుడు వైకాపాలోని కాపునేతల కు తమ వర్గం ఆత్మాభిమానం గుర్తుకురాలేదా? అని నిలదీశారు. టిడిపి-జనసేన పొత్తు ప్రజలు అంగీకరించి మనస్ఫూర్తిగా ఆహ్వానించిన పొత్తు అని అన్నారు. వారే స్వయగా ఏర్పాటు చేసిన పొత్తు అని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత వైకాపా కార్యాల యాలు అద్దెకివ్వటమే అని అన్నారు. తెలుగుదేశానికి పొత్తులు కొత్తకాదని, ఓటమి తర్వాత వైకాపా చాప చుట్టేయటం ఖాయం అన్నారు. ఒక దుర్మార్గుడు, దుష్టుడు ప్రభుత్వాన్ని నడుపుతున్న వ్యక్తిని సాగనంపటానికి, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చేయటానికి పొత్తులు అవసరం అని అన్నారు. 50 రోజుల్లో వైకాపా కథ ముగుస్తుంది..అని ఆనంద్‌బాబు అన్నారు.

## తిరుపతిలో జోరుగా బిజెపి ప్రజాపోరు

**తిరుపతి,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ ఆధ్యాత్మిక నగరం తిరుపతి సమగ్ర అభివృద్ధికి ,ప్రజలకు మౌళిక వసతులు కల్పనకు నిధులు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం కేటాయిస్తే,ఆ పనులు తాము చేశామని రాష్ట్రప్రభుత్వం చెబుతూ కేంద్రంపై విమర్శలు చేయడం దారుణమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి,ప్రజాపోరు తిరుపతి జిల్లా కన్వీనర్ ఎస్.మునిసుబ్రమణ్యం అన్నారు. వైసిపి ప్రభు త్వం తీరు చూస్తే సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్ర ప్రభుత్వాన్నదన్నట్లు వ్యవహారం తయారైందని విమర్శించారు. కేంద్రం లోని మోదీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఇంటింటికి వివ రించే పిలుపుతో చేపట్టిన ప్రజాపోరు శనివారం తిరు పతి నగరంలో జోరుగా సాగింది.

# తిరుమల సమాచారం

## వేడుకగా గరుడాద్రివాసుని గరుడవాహన సేవ



**తిరుమల,ఫిబ్రవరి 24 ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం, పౌర్ణమివేళ శనివారం రాత్రి గరుడాద్రివాసుడు శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తి మలయప్పస్వామి తనకెంతో ప్రీతి పాత్రమైన గరుడ్మంతునిపై ఆలయ మాఢ వీధుల్లో ఊరేగారు. 108 దివ్యదేశాలలో అత్యంత విశిష్టమైనది శ్రీవారి గరుడసేవ, శనివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగి సిన తరువాత స్వామివారు వాహనమం డపంవద్ద గరుడునిపై అధిరోహించి స్వామి వారు భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఆలయ మాఢవీధుల్లో ఊరేగారు.





## వెంకన్న ఆశీస్సులందుకున్న న్యాయమూర్తులు

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జికె మహేశ్వరి, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి డి. నాగార్జున్ కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన వీరికి ఆలయఅర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్ వెంకటేశ్వరన్ శనివారం ఉదయం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయం లోనికి చేరుకున్న ఈయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వ చనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. గోవిందుని దర్శనంతో మనసు ప్రశాం తంగా ఉందన్నారు.

# టిటిడిపై రమణదీక్షితులు వివాదాస్పదవ్యాఖ్యలు

## ఖండించిన అహోబిలం మఠాధిపతి

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిచెందిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న నిత్యకైంకర్యాలు ఆగమోక్తంగా జరపడం లేదని, స్వామివారికి నైవేద్యం సక్రమంగా సమర్పించడంలేదని, పలు రకాల ఆరోపణలు చేసిన మాజీ ఆలయ ప్రధాన అర్చకులు ఏవి రమణదీక్షితుల వ్యాఖ్యలను అహోబిలంమఠం ఖండించింది. తిరుమల ఆలయం ఒకపవిత్రమైన పుణ్యక్షేత్రమని, కలియుగ ప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయంలో వైఖానస ఆగమోక్తంగానే నేటికీ నిత్య కైంకర్యాలు జరుగుతున్నాయన్నారు. గతంలో తాను తిరుమల సందర్శించి ఆలయంలోని స్వామివారిని దర్శించుకోవడం చక్కగా జరిగిందన్నారు. భక్తులకు టిటిడి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని, భక్తుల సేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మరింతగా పాలన సాగిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. మాజీ ప్రధానఅర్చకులు రమణదీక్షితులు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, ఆయన వెంటనే టిటిడికి, భక్తులకు క్షమాపణలు చెప్పాలని అహోబిలం మఠ తరపున శ్రీకార్యం డాక్టర్ ఎస్.పద్మనాభా చారియార్ డిమాండ్ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులుగా పనిచేసిన రమణదీక్షితులు ఇలా అబద్దాలు ప్రచారం చేయడం, భక్తుల్లో విశ్వాసాన్ని కోల్పోతారన్నారు.


**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 4th March 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 22-02-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAMUNDRY | VILLURI VENKATA RAMESH | 7718446 | 3 | 937889.59 | 190.6 |
| 2 | KAKKINADA | PEETHA RAVI TEJA | 7727932 | 1 | 89155.1 | 18.8 |
| 3 | KAKKINADA | SANNIGANTI VENKATA LAKSHMI | 4554128 | 1 | 23495.8 | 5.2 |
| 4 | KAKKINADA | SANTHI NALINI KUMARI ALURI | 7397769 | 3 | 66386.45 | 14.1 |
| 5 | KAKKINADA | THOTA DURGAPRASAD | 7620969 | 1 | 55411.99 | 11.5 |
| 6 | RAMACHANDRAPURAM | CHEVA VEERAVENKATA SATYA SAI | 7417014 | 1 | 128335.5 | 26.6 |
| 7 | RAMACHANDRAPURAM | DWARAMPUDI SRIDEVI | 7404002 | 2 | 210630.75 | 43.8 |
| 8 | RAMACHANDRAPURAM | DWARAMPUDI VENKATA REDDY | 4360501 | 2 | 161534.34 | 33.4 |
| 9 | RAMACHANDRAPURAM | KONDAPALLI SUDHEER BABU | 7427760 | 1 | 524464.67 | 108.4 |
| 10 | RAMACHANDRAPURAM | LIMGAM KARTHIKEYA | 4573178 | 2 | 514369.5 | 107 |
| 11 | PEDDAPURAM | ANUVULA TATAJI | 4643945 | 1 | 91421.5 | 18.9 |
| 12 | PEDDAPURAM | PALLAPU KRANTHI KIRAN | 4407028 | 2 | 147861.25 | 30.8 |
| 13 | RAVULAPALEM | BANDARU NAGA DHANA RAJU | 4532034 | 4 | 334783.92 | 69.9 |
| 14 | RAVULAPALEM | CHOLLANGI VENKATA DURGA BHAVANI | 7718643 | 2 | 402450.44 | 84.1 |
| 15 | RAVULAPALEM | VEERAVILLI SURYA BRAMMA | 4611318 | 2 | 137786.5 | 29.1 |
| 16 | RAVULAPALEM | VETSA SATYANARAYANA | 7447194 | 1 | 577110.1 | 118.7 |
| 17 | SUNKARAPALEM | CHEEKATLA RAMAKRISHNA | 7358957 | 2 | 136082.52 | 29 |
| 18 | SUNKARAPALEM | CHEEKATLA VINAYAKI NAGARATHANAM | 7422489 | 2 | 515275.8 | 105 |
| 19 | SUNKARAPALEM | DADALA HEMA CHANDRIKA | 7522744 | 1 | 44291.4 | 9 |
| 20 | SUNKARAPALEM | DANTULURI VEERABHADRARAJU | 7395986 | 4 | 496371.73 | 102.4 |
| 21 | SUNKARAPALEM | KALLA VEERRAJU | 7393823 | 2 | 245611.13 | 51.1 |
| 22 | SUNKARAPALEM | KANAKALA RAMAKRISHNA DAS | 7371421 | 3 | 486250.45 | 100.6 |
| 23 | SUNKARAPALEM | KARRI MUTYAVENI | 7473097 | 1 | 17093.64 | 3.4 |
| 24 | SUNKARAPALEM | MANDAPALLI ARUN KUMAR | 7639081 | 5 | 288498.45 | 59.6 |
| 25 | SUNKARAPALEM | MENDA RAMBABU | 7462778 | 1 | 42867.38 | 8.9 |
| 26 | SUNKARAPALEM | PENTA JANAKI RAMAYYA | 7363975 | 1 | 144639.5 | 30 |
| 27 | SUNKARAPALEM | REVU VARA PRASAD | 7622837 | 2 | 359784.44 | 74.6 |
| 28 | SUNKARAPALEM | SIRANGU MANI BABU | 7436201 | 2 | 606074.46 | 123.6 |
| 29 | SUNKARAPALEM | UNDRU SIVARAJU | 7627959 | 3 | 73238.58 | 15.1 |
| 30 | SUNKARAPALEM | UNGARALA VENKATA GANESH | 7717482 | 1 | 113955.85 | 23.6 |
| 31 | ANNAVARAM | KOTNY CHANDRA SEKHAR | 7463876 | 6 | 444488.94 | 98.4 |
| 32 | ANNAVARAM | MATTALA CHIRANJEEVI | 7560930 | 1 | 182760.62 | 39.6 |
| 33 | KOTHAPETA | GUBBALA RAVI PRASAD | 4604141 | 1 | 74406.05 | 15.3 |
| 34 | KOTHAPETA | KAKARAPARTHI DURGA KALYANI | 7494807 | 2 | 133211.29 | 27.5 |
| 35 | KOTHAPETA | KASINA RAJA VEERRAJU | 7614772 | 2 | 452903.22 | 93.8 |
| 36 | KOTHAPETA | KOTA SATISH | 4561054 | 3 | 268038.72 | 56 |
| 37 | KOTHAPETA | KOTIPALLI LAXMIDEVI | 7524820 | 2 | 441231.38 | 91.2 |
| 38 | KOTHAPETA | KOTTA PALLI RAMBABU | 4619794 | 1 | 105522.8 | 22 |
| 39 | KOTHAPETA | KUNCHE SUJATHA | 7419101 | 1 | 19317.24 | 4 |
| 40 | KOTHAPETA | MUDRAGADA NAGESWARARAO | 7482140 | 2 | 1068791.19 | 221.9 |
| 41 | KOTHAPETA | PATI VENKATA SAI | 7589247 | 1 | 412393.6 | 86.8 |
| 42 | KOTHAPETA | PUPPALA RAGHU | 7470209 | 1 | 37344.36 | 7.6 |
| 43 | KOTHAPETA | RAAYI SRINUBABU | 4578747 | 1 | 15687.67 | 3.4 |
| 44 | ANAPARATHI | KONDAPALLI SUDHEER BABU | 7427760 | 2 | 214153.24 | 44.5 |
| 45 | JAGGAMPETA | BASHAPANGU RAMESH | 4620076 | 1 | 92308.05 | 19.4 |
| 46 | JAGGAMPETA | GADDE RAMBABU | 4492697 | 2 | 150090.47 | 31.5 |
| 47 | JAGGAMPETA | GALLA VEERAGANGADHAR | 7498639 | 2 | 574493.9 | 120 |
| 48 | JAGGAMPETA | GATTI SAIBABU | 7544686 | 2 | 444852.28 | 97.2 |
| 49 | JAGGAMPETA | GOLLAPUDI SRINIVAS | 7581940 | 1 | 22943.58 | 5 |
| 50 | JAGGAMPETA | JUVVALA JAGADISWARI | 7630715 | 2 | 77621.63 | 16.3 |

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 22-02-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 51 | JAGGAMPETA | KANDULA NARESH | 7697563 | 2 | 605802.15 | 126.5 |
| 52 | JAGGAMPETA | KARRA KRISHNARJUNA RAO | 7727749 | 1 | 67523.02 | 14.2 |
| 53 | JAGGAMPETA | KARRI LAKSHMI | 7604447 | 1 | 14380.23 | 3 |
| 54 | JAGGAMPETA | KOTTETI SURI BABU | 7589889 | 62 | 4614173.84 | 1009 |
| 55 | JAGGAMPETA | MIRTHIPATI NAVEENA | 7500552 | 1 | 62588.06 | 13.1 |
| 56 | JAGGAMPETA | NANGANA SATYANARAYANA | 7544223 | 1 | 71123.85 | 14.7 |
| 57 | JAGGAMPETA | PATAMSETTI VEERABABU | 4408978 | 1 | 75412.94 | 15.5 |
| 58 | JAGGAMPETA | PAVIDISHETTI SAI CHANDRA | 4495842 | 2 | 149891.33 | 31.1 |
| 59 | JAGGAMPETA | VENGALADASU RAVI KUMAR | 4531528 | 1 | 379566.47 | 78.8 |
| 60 | JAGGAMPETA | YENUGU PEDDA VENKATA SATYAMURTY | 4507551 | 2 | 67524.69 | 14 |
| 61 | JAGGAMPETA | YERRAVARAPU GANGADHAR | 7731303 | 1 | 81719.94 | 17.2 |
| 62 | DOWLESWARAM | NIMMAGADDA ARUNAKUMARI | 7713983 | 1 | 113256 | 23.1 |
| 63 | DOWLESWARAM | YANTRAPRAGADA SAI BABA | 7696744 | 2 | 663428.64 | 134.8 |
| 64 | KADIYAM | KANAGARLA NARAYANA MURTHY | 7681661 | 1 | 653073.45 | 133 |
| 65 | KADIYAM | KARRI BALAJI SREENIVASA REDDI | 7540658 | 1 | 126757.49 | 27.5 |
| 66 | KADIYAM | KARRI MUTYAVENI | 7473097 | 1 | 165785.14 | 35.1 |
| 67 | KADIYAM | KARRI SATISH KUMAR | 7682950 | 2 | 309690.92 | 65.5 |
| 68 | KADIYAM | PAVULURI SURESH | 7736236 | 1 | 137294.26 | 28.4 |
| 69 | KADIYAM | SHEIK IMRAN | 4566868 | 3 | 156163.43 | 32.69 |
| 70 | RAYAVARAM | NOWDU SIVA KUMAR | 4596961 | 2 | 32683.38 | 10.8 |
| 71 | UPPADA | GANTA KUMAR | 7589388 | 4 | 206973.64 | 45.6 |
| 72 | UPPADA | MACHHA NANI | 7575852 | 1 | 50141.58 | 10.3 |
| 73 | MUMMIDIVARAM | ADIVISHNU SIVA SAI RAM | 4640923 | 3 | 57811.58 | 12.2 |
| 74 | MUMMIDIVARAM | RAAYI SRINUBABU | 4578747 | 3 | 122065.38 | 25.7 |
| 75 | MUMMIDIVARAM | TALLURI RAJESWARI | 7557278 | 3 | 256042.55 | 53.3 |
| 76 | MUMMIDIVARAM | VADAPALLI SATYAKONDARAJU | 7725147 | 3 | 168587.09 | 35.4 |
| 77 | MALIKIPURAM | ADABALA DHANA SRINIVAS RAO | 7571311 | 2 | 513090.28 | 108.6 |
| 78 | MALIKIPURAM | ADABALA VENKATESWARARAO | 7591192 | 2 | 287013.52 | 72.2 |
| 79 | MALIKIPURAM | AK GANGA PRASAD ADABALA | 7591166 | 1 | 49323 | 10.6 |
| 80 | MALIKIPURAM | BONTHU SRINU | 7697597 | 3 | 190396.95 | 39.65 |
| 81 | MALIKIPURAM | CHELLUBOINA LAKSHMI DURGA | 7595120 | 1 | 100001.5 | 27.3 |
| 82 | MALIKIPURAM | CHEVVAKULA PRAVEEN KUMAR | 7579300 | 3 | 102280.33 | 21.6 |
| 83 | MALIKIPURAM | GELLI SUBRAHMANYAM | 7634533 | 1 | 49182.69 | 10.3 |
| 84 | MALIKIPURAM | MENDU UMAMAHESWARA RAO | 7641956 | 2 | 265103.64 | 56 |
| 85 | MALIKIPURAM | MUTYALA NAGA VENKATA SATYA SYAMALA | 7689180 | 5 | 1014865.5 | 215.8 |
| 86 | MALIKIPURAM | NALLI VENKATA SATYANARAYANA | 7593878 | 3 | 59130.58 | 12.35 |
| 87 | MALIKIPURAM | PADAVALA RAMARAO | 7701520 | 2 | 198054 | 42.3 |
| 88 | MALIKIPURAM | PADAVALA SATISH | 7661918 | 2 | 1149483.74 | 234.1 |
| 89 | MALIKIPURAM | YENUMULA BAPIRAJU | 7711436 | 4 | 484257.76 | 101.9 |
| 90 | PERURU | CHETLA SUDARSANAM | 4611452 | 1 | 27878.32 | 5.8 |
| 91 | PERURU | DUNNALA HEMA NAGENDRA SWAMY | 4546208 | 1 | 38938.48 | 8 |
| 92 | PERURU | KALISETTY VENKATA SIMHADRI | 7451521 | 1 | 142154.89 | 29.7 |
| 93 | PERURU | POLAMURI GOWRISWARI | 4552576 | 1 | 18438.25 | 3.8 |
| 94 | PERURU | SALADHI ARJUNARAO | 4509604 | 1 | 15710.31 | 3.3 |
| 95 | AMBAJIPETA | ARIGELA DURGA SATYA VARA PRASANNA | 7698022 | 3 | 1466459.01 | 302.8 |
| 96 | AMBAJIPETA | CHINTALA VENKATESWARA RAO | 4640447 | 1 | 33202.44 | 7.1 |
| 97 | AMBAJIPETA | DOMMETI RAMAKRISHNA | 7666971 | 3 | 735992.04 | 153.6 |
| 98 | AMBAJIPETA | GUTTULA SRI NETIKONDA | 4637795 | 2 | 166368.19 | 34.42 |
| 99 | AMBAJIPETA | KANDIBOTI KUMARA SWAMY | 4628562 | 2 | 31937.22 | 6.8 |
| 100 | AMBAJIPETA | KASARI RAMARAO | 7661270 | 3 | 775787.67 | 163.3 |
| 101 | AMBAJIPETA | NUKAPEYI SURESH | 7617403 | 2 | 303982.42 | 65.5 |
| 102 | AMBAJIPETA | TIRAMSETTI SURYANARAYANA MURTHY | 4568391 | 2 | 481535.44 | 98.8 |
| 103 | AMBAJIPETA | TOLETI SUBRAHMANYESWARA RAO | 7699020 | 2 | 911524.5 | 198.1 |
| 104 | DRAKSHARAMA | MEDISETTI SIVA SHANKARA VEERA MANIKANTHA SWAMY | 4652437 | 1 | 34896.44 | 7.5 |
| 105 | DRAKSHARAMA | SAMPATHI SATYA NARAYANA MURTHY | 7707925 | 2 | 268850.29 | 55.92 |
| 106 | DRAKSHARAMA | TADALA ADINARAYANA | 7730740 | 1 | 488290.75 | 101.52 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**Authorised Officer**
**CSB Bank**

EAST GODAVARI | 25 February 2024

అవినీతి భరతం పడతామని, ఉక్కుపాదాలతో అణిచి వేస్తామని పాలకులు చెబుతున్నా మాటలు తప్ప చేతల్లో కనిపించడం లేదు. లక్ష్యాలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టిసారించి పాలకులు పథకాలను తీసుకొస్తున్నా కొందరు రాజకీయనేతలు, అధికారులు,దళారుల అక్రమాలు వారికి చెడ్డపేరు తెస్తున్నాయి. రాష్ట్రపురోగతి, పేదల అభ్యున్నతికి లక్షలకోట్ల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అవినీతి కారణంగా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోగా అక్రమార్కుల జేబులను నింపుతున్నాయి. కిందిస్థాయి ఉద్యోగి నుండి ఉన్నతాధికారులవరకూ కొంతమంది స్వార్థపరుల అవినీతి వేళ్లూనుకుపోవడం ఒక కారణమైతే,ప్రభుత్వాలను నడిపించే రాజకీయపార్టీలకు గట్టి సంకల్పం,నైతిక విలువలులేకపోవడం మరో కారణం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల నిధుల్లోనూ వేలకోట్ల రూపాయల మేర పక్కదారి పట్టించి,ప్రజాధనాన్ని కొందరురాజకీయ నేతలూ మింగేస్తున్నారు. ఈ విధంగానే తెలంగాణలో గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా, దేశంలో ఎక్కడాలేని విధంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టినా కొందరు నేతలు,అధికారుల స్వార్థం, అక్రమార్జన,అవినీతి వాటిని బడుగు, బలహీనవర్గాల దరికి చేరకుండా పోయాయి. ప్రధానంగా పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, దళితబంధు, గొల్లకురుమలను సామాజికంగా అభివృద్ధిచేసేందుకు సబ్సిడీపై అందించేలా తీసుకొచ్చిన గొర్రెలపథకం. రాజకీయపార్టీలనాయకులు,అధికారులు ఇలా ఎవరికి ఇష్టంవచ్చినట్లు అవకాశంఉన్నంతమేరకూ దండుకుంటున్నారు.ఇక కొత్తగా వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వివిధ పథకాలను ప్రవేశపెడుతుండగా, అవినీతి, అక్రమాలు జరగకుండా ఇవి ప్రజల వద్దకు సక్రమంగా చేరతాయనేది వేచి చూడాల్సిందే.

# సంక్షేమంలో స్వాహాకారులు!

**సిహెచ్ వి వి రఘుబాబు**

రాష్ట్రంలో పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఒకటైన కళ్యాణలక్ష్మి పథకం ఎలా దుర్వినియోగం అవుతుందో కళ్లకు కట్టే సాక్ష్యం ఇది. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో కొందరు రాజకీయ నేతలు తమ చేతి వాటం చూపించారు. కూసుమంచి మండలానికి చెందిన ఒక మహిళకు 2017లో వివాహం జరిగింది. కిష్టాపురం అంగ్వాడీ కేంద్రంలో 2019 జనవరి 2న గర్భిణీగా నమోదు చేయించుకుని ప్రభుత్వం నుండి అందించే పౌష్టికాహారం కూడా నెలల తీసుకున్నట్లు రికార్డుల్లో నమోదైంది. ఆ తర్వాత ఆ మహిళ ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం రెండో కాన్పులో మరో బిడ్డకు కూడా జన్మనిచ్చింది. అయితే కొందరు నేతల వక్రబుద్ధి, అవినీతికి పాల్పడి ప్రభుత్వ సొమ్మును కాజేయాలనే దురుద్దేశ్యంతో అప్పటికే పెళ్లి అయి, ఇద్దరు పిల్లలు ఉన్న ఆ మహిళతో ఒప్పందం కుదుర్చుకుని కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2021 ఆగస్టు 16వ తేదీన మరో సారి పెళ్లి అయినట్లు ధృవీకరణ పత్రం కూడా తీసుకున్నారు. వాటితో పాటు పెళ్లికార్డులు, ఫొటోలు అన్నీ తయారు చేయించి కల్యాణ లక్ష్మిపథకం కోసం మీ సేవాలో దరఖాస్తు చేశారు. అనంతరం రూ.1,00,116 చెక్కుని అందుకుని ఒప్పందం ప్రకారం ఆ మహిళకు ఇవ్వాల్సిన వాటా ఇచ్చేసి మిగతా మొత్తాన్ని నేతలు తమ జేబులో వేసుకున్నారు. నిరుపేద ఆడపిల్లల పెళ్లి కోసం తీసుకొచ్చిన కళ్యాణలక్ష్మిని ఇటువంటి నేతలు, అధికారులు కలిసి పక్కదారి పట్టించడం విశేషం. ఇక దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తెచ్చింది. వాస్తవానికి దళిత బంధు అమలులో అవినీతి జరిగిందని గత సిఎం కేసీఆర్ బహిరంగంగా ఒప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023 ఏప్రిల్‌లో తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతూ దళితబంధు లబ్ధిదారుల నుండి కొందరు ఎమ్మెల్యేలు రూ.3 లక్షల వరకూ తీసుకుంటున్నారని, ఇది సరికాదని మందలించారు. కాగా వివిధ జిల్లాల్లో కొందరు దళారులు, ప్రజాప్రతినిధులు రవాణా, అధిక ధరలు, జిఎస్టీ పేరిట లబ్దిదారుల నుండి లక్షలకొద్దీ సొమ్ము వసూలు చేశారు. ఇంకొన్ని జిల్లాల్లో పార్టీ ఫండ్ పేరిట బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇవన్నీ ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి చేరవేశాయి. మరికొన్ని చోట్ల కొందరైతే నిబంధనలకు విరుద్ధంగా తమ ఖాతాల్లోకి అక్రమార్జన సొమ్మును మళ్లించుకున్నారు. రూ.10 లక్షల





విలువైన యూనిట్లు మంజూరైతే జిఎస్టీ తదితర పేర్లతో రూ.2 నుండి 3లక్షల వరకూ కొందరు ప్రజాప్రతినిధులు వసూలు చేశారు. కొన్ని చోట్ల యూనిట్లు లేకున్నా, ఉన్నట్లు ఫొటోలు, తప్పుడు పత్రాలు సృష్టించి స్వాహా చేశారు. చారగొండ మండలంలో లబ్దిదారులకు రూ.10 లక్షలకు గాను రూ.7 నుండి 8 లక్షల విలువైన పరికరాలు, వస్తువులు మాత్రమే చేతికి అందాయి. రూ.10 లక్షల యూనిట్లకు రవాణా చార్జీల కింద రూ.20 వేలు, జిఎస్టీ నిమిత్తం 18 శాతంతో పాటు, కమిషన్ కింద మరికొంత మొత్తాన్ని కట్ చేసి మిగిలిన డబ్బుకే యూనిట్లు శాంక్షను చేశారు. మరోపక్క మంజూరైన డబ్బుకు యూనిట్లను ఇవ్వాల్సిన సంస్థలు ఇష్టానుసారం దోపిడీకి పాల్పడ్డాయి. లబ్ధిదారుల ఖాతా నుండి యూనిట్ అమ్మిన సంస్థకు కాకుండా, ఇతరుల ఖాతాల్లోకి సొమ్ము మళ్లిపోయాయి. ఈ విధంగా ఒక ప్రజాప్రతినిధి తల్లికి చెందిన బ్యాంకు ఖాతాలోకి 7గురు లబ్దిదారుల నిధులు జమ అయ్యాయి. ఆ ప్రజాప్రతినిధి మేనత్త కుమారుడి ఖాతాలోకి మరో 5గురి సొమ్ము వెళ్లాయి. ములుగు జిల్లాలో పార్టీ డెవలప్‌మెంట్ ఫండ్ పేరుతో లక్షలు వసూలుచేశారు. కొందరి వద్ద రూ.20 నుండి 2లక్షల వరకూ వసూళ్లు చేశారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలంలో జరిగిన అక్రమాలపై కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కలెక్టరుకు వినతి పత్రం కూడా అందచేశారు. ఇక గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవినీతిని చూస్తే సంగారెడ్డి జిల్లాలో ఒక హీరోహోండా స్పెండర్ బండిపై 126 గొర్రెలను తరలించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆ రికార్డును బ్రేక్ చేస్తూ 168 గొర్రెలు టాటా ఇండికా కారులో సరఫరా చేశారు. ఖమ్మంలో 84 గొర్రెలు మారుతీ ఓమ్నీ అది కూడా అంబులెన్సు లో సర్దుకుని వెళ్లాయి. ఇక నల్లగొండ జిల్లాలో 126 గొర్రెలు ఒక ఆటోలో ప్రయాణం చేశాయి. ఇదేం అతిశయోక్తి కాదు. ప్రభుత్వ రికార్డులు ఇవే చెబుతున్నాయి. గొర్రెల పంపిణీలో భాగంగా ఈ గొర్రెలన్నీ అలా ఇరుకుగా సర్దుకుని లబ్దిదారుల ఇళ్లకు వెళ్లినట్లు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లుల్లో ఉన్నాయి. ఈ పథకం అమలుపై 7 జిల్లాల్లో లెక్కలు చేస్తే మొత్తం 336బిల్లుల్లో 53 రెండు చక్రాల బైకులు, 219 ప్యాసింజర్ ఆటోలు, 35కార్లు, 27బస్సుల్లో గొర్రెలను తీసుకెళ్లినట్లు రాశారు. మరో ఇద్దరు రెండు అంబులెన్సుల్లో తీసుకెళ్లినట్లు రికార్డు చేశారు.వీరింతా ఏదో ఒక బండి పేరు బిల్లుల్లో ఇరికించారు. మరో 262 బిల్లుల్లో అయితే వాళ్లు రాసిన నెంబరు పేరుతో అసలు ఏ బండీ లేదు. రవాణా శాఖ దగ్గర లేని రిజిస్ట్రేషన్ నంబర్లను రాసి గొర్రెలు పంపిణీ చేసిన అధికారులు, కాంట్రాక్టర్లునడబ్బు దండుకున్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నల్లగొండ, సంగారెడ్డి, సూర్యాపేట్, వరంగల్ జిల్లాల్లో లెక్కలు తీస్తే ఇవన్నీ బయటపడ్డాయి. ఈ జిల్లాల్లో మొత్తంగా 253.93 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగాయి. మిగిలిన 26 జిల్లాల్లో కూడా రికార్డులు పరిశీలిస్తే గొర్రెల కుంభకోణం ఎంత పెద్దదో అర్థమవుతోంది. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకూ రెండు రోజుల్లో ఇరవై ట్రిప్పులు వేయగలరా ఎవరైనా? కానీ గొర్రెల పంపిణీలో మాత్రం ఒకే బండి రెండు రోజుల్లో 74,364 కిలోమీటర్ల మేర ట్రిప్పు వేసింది. మహబూబ్‌నగర్ కేటాయింపుల్లో బిల్లు నంబరు 1808 కింద 9522 నంబరు కలిగిన బండి 2018 ఫిబ్రవరి 20న మీటర్ రీడింగ్ 2,54,553 కిలోమీటర్లు ఉంది. మళ్లీ ఫిబ్రవరి 22న మీటర్ రీడింగ్ 3,28,917కిలోమీటర్లు దగ్గరమొద లైంది.అంటే కేవలం రెండు రోజుల్లోనే ఇన్ని వేలకిలో మీటర్లు తిరేసిందని మన అధికారులు, కాంట్రాక్టర్ల లెక్క. ఒకే బండి ఒకే రోజు శ్రీకాకుళం నుండి మహబూబ్‌నగర్, కడప నుండి మహబూబ్‌నగర్ తిరిగింది. ఇక 2018 నుండి 2020 మధ్య చనిపో యిన 20 మందికి 2021లో గొర్రెలు ఇచ్చినట్లు రాశారు. వాళ్లు చనిపోయారని ప్రభుత్వమే ఆ కుటుంబాలకు బీమా కూడా ఇచ్చింది. దక్షిణ తెలంగాణలోని ఐదు జిల్లాల్లో 96 వేల యూనిట్ల పంపిణీ అని లెక్కల్లో చూపగా, వాస్తవానికి 29 వేలయూనిట్లే ఇచ్చారు.మరోపక్క గతఏడాది గొర్రెల స్కీం పేరుతో 8కోట్ల రూపాయల మేర అక్రమాలకు పాల్పడ్డారని మల్కాజిగిరి జిల్లా కొర్రెముల పశు వైద్యుని అరెస్ట్‌చేశారు.అంతేకాకుండా ఈ వ్యవహారంలో అతని భార్య, బావలతోపాటు,మరోవ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఇటీవల పశుసంవర్ధక,భూగర్భజలాలు, వయోజన విద్య శాఖలకు చెందిన నలుగురు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బినామీ ఖాతాలతో 2.01 కోట్ల రూపాయలను స్వాహా చేయడంతో వారిని ఏసీబీ అరెస్ట్‌చేసింది. కాగా రాజు తలచుకుంటే కొరడా దెబ్బలకు కొదువేముంది అన్నమాటను నేటి పాలకులు గుర్తుంచుకుని వ్యవహరించాల్సి ఉంటుంది.రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ,అభివృద్ధి ఫలాలను సక్రమంగా అందించేందుకు అవినీతి,అక్రమాలకు పాల్పడిన రాజకీయ నేతలనుండి అధికారులు, ఇతరులు ఎవరైనాసరే వారిపై కఠినంగా చర్యలుతీసుకుని శిక్షలు పడేలా చూడాలి.అయితే దీనికి పాలకులు కఠిన నిర్ణయాలు తీసుకుని అమలు చేసే దమ్ము, ధైర్యంఉంటేనే పేదప్రజలకు ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు,పథకాల ఫలితాలందుతాయి. ●

ఉత్తరప్రదేశ్

# ఎత్తులు..పొత్తులు

**ఎ.వి.వి ప్రసాద్**

ఇక కొద్ది రోజులలోనే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో అన్ని పార్టీలలోను వేడి పెరుగుతోంది.పార్టీల మధ్య పొత్తుల కోసం, సీట్ల సర్దుబాట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. శత్రువులు మిత్రులుగాను, మిత్రులు శత్రువులుగాను మారిపోతున్నారు. ఎవరు ఎవరితో ఎటువంటి పొత్తు కుదుర్చుకోవాలో, అందుకు ఎటువంటి ఎత్తులు వేయాలో, 'ఇదే ఆలోచన,' సమయం లేదు మిత్రమా'సర్దుకుపోదాం' అంటూ ఏదోఒక అంకెవద్ద రాజీపడుతున్నారు. ముఖ్యంగా 'ఇండియా' కూటమిలో ఈపాట్లు ఎక్కువగా కనిపిస్తున్నాయనిపిస్తుంది. మూడోసారి అధికారంలోకి రావాలనుకొంటున్న ఎన్డీయె ఈసారి 400 సీట్లు తమ టార్గెట్ అని ఘంటాపథంగా చెబుతుంటే, తమకు ఎన్ని సీట్లు రాగలవో, ఎన్ని వస్తాయో 'ఇండియా' కూటమి ఇంకా లెక్కలు వేసుకోలేక పోతోంది. 'మీకు 400 సీట్లురావు' అని ఖర్గే బిజెపిని ఎత్తి పొడుస్తున్నారుగానీ, తమ కెన్ని వస్తాయో చెప్పలేకపోతున్నారు. దానికి ప్రధాన కారణం 'ఇండియా' కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కప్పల తక్కెడలా మారడమే. ఆ కూటమిలో నిజంగా ఎన్ని పార్టీలున్నాయో ఇంకా అయోమయమే. తాము ఒంటరిగా పోటీ చేస్తామంటూ ప్రకటనలు చేసిన పార్టీలు మళ్లీ సీట్ల సర్దుబాటుకు ముందుకు రావడం, తాము సీట్ల సర్దుబాటు చేసుకొంటామని చెప్పిన పార్టీలు ఒంటరిగా రంగంలోకి దిగుతామనడం ప్రతిపక్ష శిబిరంలోకనిపిస్తున్న అస్పష్ట దృశ్యాలు.నితీశ్‌కుమార్ తన జెడి(యు)ను 'ఇండియా' కూటమి నుండి విడదీసి ఎన్డీయే కూటమిలోకి చేర్చిన తర్వాత ఆ బాటలో మరికొందరు కూడా నడవడం మొదలు పెట్టారు.బీహార్‌లో కూటమికి అనుకూల వాతావరణం బెడిసి కొట్టెనా,ఉత్తరప్రదేశ్‌లో సామరస్యంగా సాగుతుందను కొన్న కాంగ్రెస్‌కు తొలుత అక్కడకూడా బెడిసికొట్టినా, తర్వాతమార్గం సుగమం కావడం కొంతలో కొంతఆశాజనకం. యుపిలో ప్రస్తుతం బిజెపి బలంగానేఉంది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న రాష్ట్రం తర్వాత కొంతకాలం ఎస్పీకి, కొంతకాలం బిఎస్పీకి కూడా రాచబాట వేసింది.ఆ రెండు పార్టీలు సమర్థ పాలన ఇవ్వలేక అధికారాన్ని బిజెపికి అప్పగించాయి. అయితే గత వైభవాన్ని మాత్రం కాంగ్రెస్ తిరిగి పొందలేకపోయింది. రెండు దశాబ్దాల తర్వాత కూడా తిరిగి తలెత్తుకోలేని స్థితిలోనే ఉండి పోయింది.ఈ దశలో ఏర్పడిన 'ఇండియా' కూటమిలో యుపికి సంబంధించి కాంగ్రెస్‌తో పాటు సమాజ్ వాది పార్టీ కూడా ఉంది. ఈ రెండుపార్టీలు గట్టిగా ప్రయత్నిస్తే బిజెపిని తెర వెనుకకు పంప గలవు. కానీ సీట్ల సర్దుబాటు దగ్గర తేడాలు రావడంతో వాటి భవిష్యత్తుపట్ల అందరు పెదవి విరిచారు.అయితే గత మంగళవారం (20, ఫిబ్రవరి) కాంగ్రెస్,ఎస్పీల అధినేతలు మరో దఫా జరిపిన కీలకచర్చలు చాలా వరకు అనుకూల ఫలితాలనివ్వడంతో ఈ రెండుపార్టీలు బిజెపికి గట్టిపోటీ నివ్వగలవనే అభిప్రాయం వినిపిస్తోంది. యుపితోపాటు మధ్యప్రదేశ్‌లో కూడా ఇరుపక్షాలమధ్యసీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చింది.యుపిలో మొత్తం 80 లోక్‌సభసీట్లు ఉండగా 62చోట్లఎస్పీ,17చోట్లకాంగ్రెస్, ఒక్క సీటులో ఆజాద్‌సమాజ్ పార్టీ పోటీ చేయ దానికి అవగాహన కుదిరినట్లు ఉభయపార్టీల అధినేతలు ప్రకటించారు.ఇక పొత్తుపొసగదను కొంటున్న సమయంలో సీట్ల సర్దుబాటు కూడా జరగడం వెనుక ఎఐసిసి ప్రధాన కార్యదర్శి అయిన ప్రియాంకగాంధీ కీలకపాత్ర పోషించినట్లు చెబుతున్నారు. అయోధ్యలో రామాలయం పునఃప్రతిష్టతో బిజెపి 'ఇమేజ్' అనేక రెట్లు పెరిగిందని అందరు భావిస్తుండడంతో,యుపిలో ఇక తాము ఆశలు వదులుకోవలసిందేనని ఎస్పీ, కాంగ్రెస్ నేతలు భావించారు. దానికితోడు ఉభయ పార్టీలకు చెందిన రాష్ట్ర స్థాయినేతల మధ్య వైషమ్యాలు పెరగడంతో సీట్ల సర్దుబాటు సాధ్యం కాదనే అంతా భావించారు. ఎస్పీ అధినేత అయిన అఖిలేష్ యాదవ్‌కూడా కాంగ్రెస్ ఎస్పీ పొత్తుపై అనుకూల వ్యాఖ్యలు చేయకపోవడంతో ఇక ఈ రాష్ట్రంనుంచి నిష్క్రమించడమే మార్గమనికాంగ్రెస్ నేతలు భావించారు.కానీ అమేధి వంటి కంచుకోటలను వదిలివెళ్లడం ఇష్టంలేక పొత్తుయత్నాలు మళ్లీ చేశారు.అటు ఎస్పీకి కూడా కాంగ్రెస్ అవసరం చాలాఉంది.ఒంటరిగా బిజెపిని ఎదుర్కొనడం కష్టం గనుకచివరికి పొత్తుకు సమ్మతించింది. ఇప్పుడు సీట్ల సర్దుబాటు జరిగిన తర్వాత కూడా కాంగ్రెస్ అసంతృప్తిని వ్యక్తంచేస్తూ తాముకనీసం 25 సీట్లు ఆశించామనీ, కానీ17సీట్ల కంటె ఇవ్వబోమని ఎస్పీ చెప్పిందనీ అంటోంది. తొలుత 11 సీట్లు మాత్రమే ఇస్తామని చెప్పిన ఎస్పీ చివరికి 17 సీట్లు కొంత ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించాయి. ఎట్టకేలకు వారణాసిలో పోటీ చేయ బోమనీ కాంగ్రెస్‌కు పూర్తిగా సహకరిస్తామనీ ఎస్పీ తెలిపింది. అదే సమయంలో మొరాదాబాద్ సీటును వదులుకొనేందుకు ఎస్పీ అంగీకరించింది. 29 లోక్‌సభస్థానాలున్న మధ్యప్రదేశ్‌లో సమాజ్‌వాదీ ఒక్క ఖజురహో స్థానంలో మాత్రమే పోటీ చేసి, మిగిలిన సీట్లలో కాంగ్రెస్‌కు మద్దతు పలుకనుంది. మధ్యప్రదేశ్‌లో ఎస్పీకి తగినంత బలం లేకపోయినా, కాంగ్రెస్‌కు కూడా గణనీయంగా తగ్గడంతో 28 సీట్లలో పోటీ చేసే కాంగ్రెస్ ఎన్ని స్థానాలను గెలుచుకొంటుందనే విషయంలో మాత్రం కచ్చితమైన అంకెలు చెప్పలేకపోతోంది. మరోపక్క ఆప్‌తో కూడా కాంగ్రెస్ చర్చలు జరుపుతోంది.హర్యానా, గోవా, అసోం, గుజరాత్‌లలో ఆప్‌కు ఒక్కో సీటు ఇచ్చి మిగిలిన అన్ని సీట్లలో కాంగ్రెస్ పోటీ చేయాలనుకొంటోంది.దక్షిణాదిలో కూడా పొత్తుల కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదిగాని, అవి అనుకూల ఫలితాలు ఇచ్చేలా కనిపించడం లేదు. అధికారంలో ఉన్న తెలంగాణ మినహా మిగిలినచోట్ల చాలా బలహీనంగా ఉంది. ఏం చేసినా మరో 100 రోజులే. ఏ పార్టీతో ఎలాంటి పొత్తుకుదుర్చుకోవాలనే విషయంపైనే కాంగ్రెస్ భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పకతప్పదు. బిజెపికి అయోధ్య కొన్ని సీట్లు అదనంగా ఇవ్వనున్నట్లు, రాహుల్ జోడో యాత్ర కాంగ్రెస్‌కు ఎన్ని ఇవ్వగలదో చూడాలి. ●



అఖిలేష్ యాదవ్

పాకిస్థాన్

# జైల్లో ఉన్నా ఇమ్రాన్ రారాజే!

**గన్ని మోహన్**

ప్రజా జీవితంలో ప్రవేశించిన నాయకులకు జైళ్లు, అత్యవసర పరిస్థితి లాంటి చీకటి రోజులు కొత్తేమీ కాదు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిలదొక్కుకుని మళ్లీ ప్రజల్లోకి వచ్చిన నేతలు అనేకమంది ఉన్నారు. అందుకు అమెరికా, చైనా వంటి అగ్రరాజ్యాలు కూడా మినహాయింపేమీ కాదు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో ఇప్పుడు అదే జరుగుతోంది. సుమారు 171కిపైగా కేసులు ఎదుర్కొంటూ నాలుగు కేసుల్లో జైలుశిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ తాను జైలులో ఉన్నా రారాజునేనని నిరూపించుకుంటున్నారు. వాస్తవానికి పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ ఎన్నికల్లో పోటీచేసే అర్హత కోల్పోయింది. ఆయన పార్టీకి ఉన్న క్రికెట్ బ్యాట్ గుర్తును కూడా పాక్ ఎన్నికల సంఘం రద్దుచేసింది. అసలు ప్రతిపక్షమే లేకుండా చేసి ఎన్నికల్లో గెలవాలని సంకీర్ణ కూటమి తలపోసినా పప్పులేమి ఉడకలేదు. మాజీ ప్రధానిపై నమోదయిన కేసుల్లో సైబర్ క్రైమ్, అధికార రహస్యాల లీకేజి, తోషా ఖానా కేసు ఇలా ఒకటేమిటి ఒక్కొక్కటిగా తీర్పులు వెలువడుతూ వస్తున్నాయి. అయినప్పటికీ ఈనెలలో జరిగిన ఎన్నికల్లో పిటిఐ మద్దతుదారులు, పార్టీ నాయకులు అందరూ కూడా స్వతంత్రులుగా గెలిచి సంకీర్ణానికి సవాల్ విసిరారు. జాతీయ అసెంబ్లీలో ఉన్నమొత్తం 336 స్థానాల్లో 266మంది సభ్యులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70స్థానాల్లో పదిమంది మైనార్టీలు, 60 సీట్లు మహిళలకు రిజర్వు అయ్యాయి. ఎన్నికల్లో పార్టీలు గెలిచిన స్థానాల సంఖ్య ఆధారంగా ఈ నామినేటెడ్ స్థానాలు దక్కుతాయి. ప్రభుత్వం ఏర్పాటుకు కనీసం 135స్థానాలు కావాలి. ఇమ్రాన్‌పార్టీపై బ్యాన్ ఉంది. కానీ ఏపార్టీకి చెందని అభ్యర్థులుగా స్వతంత్రులుగా ఎన్నికయి ఇప్పుడు నవాజ్‌షరీఫ్ సంకీర్ణ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం ఏదో ఒక పార్టీతరఫున గెలిచినవారై ఉండాలి. అందుకోసం ఖాన్ మద్దతుదారులు వేసిన వ్యూహానికి ఇప్పుడు నవాజ్ కూటమికి కళ్లు బైర్లు కమ్మాయి. దాయాది దేశంలో ఇస్లామిక్ రాజకీయ పార్టీల గ్రూప్‌గా పేరున్న ఇస్లామిక్ రాజకీయ, మతపరమైన పార్టీల గ్రూప్‌లో ఒక చిన్న పార్టీగా ఉన్న సున్నీ ఇత్తేహాద్ మండలిలో చేరేందుకు నిర్ణయించారు. ఎస్ఐసిగా పిలుస్తున్న ఈపార్టీ ఛైర్మన్ సయ్యద్ మహఫూజ్ ఒక్కరే ఈ ఎన్నికల్లో గెలిచారు. ఈ కూటమి పార్టీలో చేరడం వల్ల ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటుకు వాతావరణం సానుకూలం అవుతోంది. ఇప్పటికే తమ పార్టీ ప్రధాని అభ్యర్థిని ఒమర్ ఆయూబ్‌ఖాన్‌ను రంగంలోకి దించింది. పిటిఐ ఛైర్మన్‌గా ఉన్న గోహర్ ఆలీఖాన్ అయితే కూటమి మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అన్న ధీమాతో ఉన్నారు. ఎస్ ఐసిలో చేరేందుకు ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేస్తుంది. దేశ ఎన్నికల సంఘం అంగీకరిస్తే రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతాయి. సుమారు 100కిపైగా సీట్లు గెలిచిన ఇమ్రాన్ మద్దతుదారులు మైనార్టీ, మహిళలకు కేటాయించిన రిజర్వుడు స్థానాలు కూడా మరికొన్ని కలుస్తాయి. ఒకటో రెండో తక్కువయితే మరికొన్ని చిన్నపార్టీలను తెరపైకి తెచ్చి వారికి మంత్రిపదవుల తాయిలాలు పంపిణీతో తామే ప్రభుత్వం ఏర్పాటు చేసే ఏకైక లక్ష్యంతో పిటిఐ మద్దతుదారులున్నారు. దీనికితోడు ఎన్నికల్లో రిగ్గింగ్‌కు తాను తలొగ్గానని సీనియర్ అధికారి ప్రకటించడం, ఎన్నికల ఫలితాలను వెనువెంటనే ప్రకటించకపోవడం వంటి విమర్శల పాలవుతున్న నవాజ్‌షరీఫ్ సంకీర్ణ కూటమి మాత్రం మరోసారి షెహబాజ్ షరీఫ్‌నే ప్రధానిని చేసే దృఢనిర్ణయంతో ఉంది. అవిశ్వాసంతో గద్దె నుంచి దిగిపోయిన ఇమ్రాన్‌ను కేసులు వెంటాడుతున్న సంగతి తెలిసిందే. ప్రజల మధ్య ఉన్నా, జైలులో ఉన్న తన పలుకుబడి, పరపతి, జనాదరణ తగ్గలేదని ఇమ్రాన్ మరో సారి నిరూపించు కుంటున్నారు. ఎన్నికల్లో నవాజ్ పార్టీకి 75 స్థానాలు, భుట్టో స్థాపించిన పిపిపికి 54స్థానాలు రావడంతో మళ్లీ సంకీర్ణ కూటమికి బీజం పడింది. జాతీయ అసెంబ్లీలో 93 స్థానాలు గెలిచి ఇమ్రాన్ మద్దతుదారులు మళ్లీ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇప్పుడు ఈ సంఖ్యాబలంతోనే రిజర్వుడు స్థానాలు దక్కించుకున్న తర్వాత చిన్న పార్టీలతో కలిసి పనిచేస్తే మళ్లీ ప్రభుత్వం మాదేనన్న ధీమాతో ఇమ్రాన్‌తో పాటు ఆయన మద్దతుదారులు ఉన్నారు. 266 స్థానాల్లో 134 స్థానాలు మెజార్టీ మార్కుతో ఉంటాయి. ఇవికాక 70 సీట్లు మహిళలు, మైనార్టీలకు కేటాయించేవి కూడా ఇమ్రాన్ మద్దతుదారులను ఊరిస్తున్నాయి. ఇప్పటికీ పిటిఐ మద్దతుదారులు 93స్థానాల్లో కాదని మేం 180 స్థానాల్లో గెలిచా మని, ఎన్నికల్లో అక్రమాలు వల్లనే 93గా ప్రక టించారని ఆరోపించారు. సంకీర్ణంలో నవాజ్ షరీఫ్‌తోపాటు పిపిపి బిలావల్ జర్దారీ భుట్టోపార్టీ, ఎంక్యూఎం పార్టీలు కలిసిప్రభుత్వం ఏర్పాటుకు స్పష్టమైన మెజార్టీతో ఉన్నాయి. అయినా కూడా ఎక్కడ తమ అభ్యర్థులను ఇప్పుడు సున్నీ ఇస్లామిక్ కౌన్సిల్ లాగేసుకుంటుందోనన్న భయం ఈ పార్టీల నేతలకు పట్టుకుంది.అదే జరిగితే ఇమ్రాన్ మళ్లీ పాకిస్థాన్ గద్దపై చక్రం తిప్పుతాడని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ఇప్పుడు ఇమ్రాన్ మద్దతుదారుల వ్యూహాలు ఇలా ఉంటే ఇక అధికార కూటమి నుంచి మాత్రం ఇమ్రాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోను జైలునుంచి రానీయకుండా చేసే లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మరో 25ఏళ్లపాటు పాక్ రాజకీయాల్లోకి ఇమ్రాన్ రాకుండా ఉంటే ఇక భవిష్యత్తు తమదేనని చెపుతున్నాయి. అందుకోసమే అన్నట్లుగా పాక్ కోర్టులు ఒక్కొక్కటిగా ఇమ్రాన్‌పై నమోదయిన కేసుల్లో తీర్పులు వెలువరిస్తున్నాయి. అయినా కూడా ఇమ్రాన్ జైలునుంచే చక్రం తిప్పుతున్నాడంటే మా నాయకుడు జైల్లో ఉన్నా మారాజే అని ఆపార్టీ నేతలు చెపుతున్న వివరాల్లో వాస్తవాలను కొట్టిపారేయలేం. ●



ఇమ్రాన్‌ఖాన్

# పాఠశాల విద్యపై సిసిఇ విఫల ప్రయోగం!

**డాక్టర్ ఏరుకొండ నరసింహుడు**

నిరంతరం సమగ్ర మూల్యాంకనం(సిసిఇ) వల్ల విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగం లేదని దేశంలోని 27 రాష్ట్రాలతో పాటు దీనిని 2009లో ప్రారంభించిన సెంట్రల్ బోర్డ్ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సిబిఎస్ఇ) సిసిఇ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దీనిని రద్దు చేసినా, ఇది విఫలవుతున్నదని రిపోర్టులు వచ్చే సందర్భంలో పూర్వపద్ధతులను పునఃరుద్ధరించుకుంటున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు దానిపై ఎటువంటి సమీక్షలు నిర్వహించకుండా, ఆయా రాష్ట్రాలు రద్దు చేయడానికి పేర్కొన్న ఏకారణాన్ని కూడా అధ్యయనం చేయకుండా పాఠశాల విద్యలో దీనిని కొనసాగిస్తుండటం వల్ల రోజు రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్యతోపాటు విద్యాప్రమాణాలు పడిపోయి పతనం అంచుకు చేరుకున్నాయి. ఒక విధానాన్ని ప్రవేశపెట్టేటప్పుడు అది ఎక్కడైనా విజయం సాధించిందా అని పరిశీలించిన అనంతరం, మన రాష్ట్రంలో కూడా ప్రయోగాత్మకంగా కొన్ని పాఠశాలల్లో ప్రారంభించి దానిని విస్తరించాలి. ఇదేది లేకుండానే సిసిఇలో భాగంగా ఒకసారి పరీక్షలలో, మరోసారి పాఠ్యపుస్తకాలలో, చివరకు ఉపాధ్యాయుల బోధనలో సంస్కరణలని ఎవరికి అంతుబట్టని, అర్థం కాని గందరగోళ విధానాలతో పాటు ఇటు ఉపాధ్యాయులను, అటు విద్యార్థులను గజిబిజికి దీనిని ప్రవేశపెట్టిన ఎస్‌సిఇఆర్‌టి గురిచేస్తున్నది. గతంలో యూనివర్సిటీ, ఆర్.ఐ.ఇ,సీఫెల్ లాంటి ఉన్నత విద్యా సంస్థలలో పనిచేసే సుదీర్ఘ బోధానానుభవం కలిగిన ఉన్నత విద్యావంతులతో విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా వారి పరిణతి పెంచే విధంగా పుస్తకాలు, పాఠ్యాంశాలు ప్రామాణికత కలిగి ఉండేవి. సిసిఇలో అర్హత, అనుభవం లేని కాపీ,పేస్ట్ మేధావులను రచయితలుగా మార్చడంతో, తమ పెత్తనంత పాఠ్యాంశాలుగా రాయడంతో బోధించాల్సిన సిలబస్ విపతీరంగా పెరిగిపోయి పాఠ్యాంశాల తయారీలో పూర్తిగా శాస్త్రీయత లోపించి విద్యార్థులకు అటు అర్థం కాక, ఇటు చదువు రాక విద్యావ్యవస్థ సర్వనాశనమైంది. అక్షరాల నుండి, పదాలు, వాక్యాలు నేర్చుకొనే విధానానికి స్వస్తి చెప్పి, వాక్యాల నుండి పదాలు, అక్షరాలు నేర్చుకోవాలని కొత్తగా సూత్రీకరించడంతో మొత్తం బెడిసికొట్టి పేద విద్యార్థులకు చదువు రాకుండా పోయింది. మీరు చదువు గిట్లనే నేర్చుకున్నారాఅయ్యా అంటే ఏ సమాధానం రాదు! బ్యాగ్ బరువు తగ్గించాలని కమిషన్ చెబుతూ, నో బ్యాగ్ డేలు జరుపుతుంటే విపరీతమైన సిలబస్‌పెంచి బ్యాగు బరువు పెంచారు. ఇంటర్, డిగ్రీ,పి.జి పాఠ్యపుస్తకాలతో లింక్ తెగిపోయింది.ఇవిచదివితే మెడికల్, ఐఐటి సీట్లు అటుంచి ఐటిఐ సీటు కూడా రాదు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సాంఘిక సబ్జెక్టులతో పాటు 1.కళలు, సాంస్కృతిక విద్య, 2.ఆరోగ్య,వ్యాయామ విద్యా, 3.పని, కంప్యూటర్ విద్యా, 4. విలువ విద్య, జీవన నైపుణ్యాలు లాంటి సహ పాఠ్యాంశాలను ప్రారంభించి విద్యార్థిపై భారం పెంచి, బోధకులను నియమించకపోవడంతో, ఈ 11 సంవత్సరాల కాలంలో ఏ పాఠాశాలలో వీటిని బోధించకుండానే మార్క్స్ వేస్తున్నారు. జాయ్‌ఫుల్ లర్నింగ్ పేరుతో ప్రారంభించబడిన ఈ ప్రోగ్రాం విద్యార్థికి ఏంజాయ్ లేకుండా చేయడమే కాక యాంత్రికంగా మార్చింది. ఉపాధ్యాయుడు, ఒక గైడ్‌గా, ఏమి బోధించకుండా ఉండాలట! విద్యార్థే అంతా అర్థం చేసుకోవడం, నేర్చుకోవడం ఎలా సాధ్యం? ఈ విధంగా భారం పెంచి అద్భుతమైన విద్యార్థిని సృష్టించబోతున్నామని అందమైన అబద్ధంతో సమాజాన్ని నమ్మించి సిసిఇని ప్రవేశపెట్టినవారు మోసం చేస్తున్నారు. పరీక్షల్లో సంస్కరణల పేరిట వాటి సంఖ్యను తగ్గించలేదు సరికదా, ఎప్పుడంటే అప్పుడు విద్యార్థికి చెప్పకుండా పరీక్ష పెట్టవచ్చు అనడం ఉపాధ్యాయుడిని, విద్యార్థిని గందరగోళానికి గురిచేయడమే కాకుండా సమయం వృధా అవుతున్నది!



ప్రశ్నపత్రం మొత్తం మార్చి పాఠ్యాంశం బయటి నుండి ప్రశ్నలు ఇచ్చి చిన్నపిల్లలను రాయమంటే ఎలా రాస్తారు? పాఠశాలల్లో నిరంతరం ఇచ్చి అన్ని సబ్జెక్టుల ప్రాజెక్ట్ పనులతో విద్యార్థి కంప్యూటర్ సెంటర్స్ చుట్టే తిరుగుతూ వేల రూపాయలను దోచిపెడుతున్నామని తల్లిదండ్రులు అభిప్రాయపడటం ఒక యూనియన్ అధ్యయనంలో తేలింది. ఈ విధానంలో ప్రవేశపెట్టిన పనుల వలన విద్యార్థిపై మానసిక ఒత్తిడి బాగా పెరిగి చదవడం, రాయడంలో వెనుకబడుతున్నాడు. పాఠశాలల్లో, ఇంటి దగ్గర కూడా విద్యార్థికి ప్రైవేట్ జీవితాన్ని ఈ విధానం దోచేసింది. దిన, వార,మాస పత్రికలు, గ్రంథాయాలు, ల్యాబ్‌లు, ఇంటర్నెట్ లాంటి సౌకర్యాలు అందుబాటులో లేని చోట ప్రాజెక్ట్ పనులు ఎలా సాధ్యం? అంతేకాదు ప్రతి ఉపాధ్యాయుడు తమ తమ సబ్జెక్ట్‌లకు చెందిన పనులను పదే పదే అడగడంతో ఆ బాధలు భరించలేక విద్యార్థులు పాఠశాలకు రోజుల తరబడి హాజరు కావడం లేదనేది ఆ యూనియన్ అధ్యయనంలో తేలింది. ప్రైవేటు పాఠశాలలు చదవడం, రాయడానికి ప్రాధాన్యత ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో సిసిఇ, పరీక్షల విధానం ద్వారా మోక్షం వెతుకుతున్నారు. ప్రతి సంవత్సరానికి 4 ఫార్మెటీవ్, 2 సమ్మెటీవ్ పరీక్షలు. 4.ఎఫ్ఏల నుండి 20 ఇంటర్నల్ మార్కులు వేయడానికి ప్రైవేటు పాఠశాలలకు సిసిఇ ఒక ఆదాయవనరు. కొన్ని పాఠశాలల వారైతే దీనిని పాఠశాల ఫీజులో భాగం చేశారు. అమ్మాయిలకు అనేక ఇబ్బందులు, వేధింపులతో సిసిఇ గుదిబండగా మారింది. కుల జాఢ్యం కూడా ఇందులో తగలబడి, హోదాలు, పలుకుబడి,పైరవీల వారీగా మార్కులు పడుతున్నాయి. 60 శాతం ప్రైవేటు పాఠశాలలు దీని పరంగా ఏ రికార్డు నిర్వహించడం లేదని తనిఖీ బృందాల అధ్యయనంలో వెల్లడైంది. ఈ పనులను సకాలంలో పూర్తి చేసి సమర్పించని విద్యార్థులను ఉపాధ్యాయులు మందలించారని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు జరిగి, తప్పు ఉపాధ్యాయుని మీదకు నెట్టి విద్యాశాఖాధికారులు బలిచేశారు.సి.సి.ఇలో గ్రేడింగ్ పద్ధతి చాలా విచిత్రంగా ఉంటుంది. ఈ విధానంలో ఎక్కడ కూడా ఒక సబ్జెక్ట్‌లో మార్కులు ఎన్నివచ్చాయో ఎవ్వరికి తెలియనివ్వరు. అన్ని సబ్జెక్టులలో 92పై బడిమార్కులు వచ్చి ఒక దానిలో 92కు లోపల వస్తే అతని సి.జి.పి.ఏ 10/10 అవకాశం లేదు. 10/10 సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థికంటే 9.8, 9.7సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థికి మొత్తం మార్కులు ఎక్కువగా కూడా ఉండే అవకాశంఉంది. దీనిని బట్టి అర్థమయ్యేదేమిటంటే మార్కులు ఎక్కువ వచ్చిన వానికంటే కూడా 10/10 సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థిని తెలివైన విద్యార్థిగా ఈ విధానం ద్వారా దీనిని ప్రవేశపెట్టిన మేధావులు గుర్తిస్తున్నారు. ఇది ప్రైవేటు పాఠశాలల ప్రచారానికి బాగా ఉపయోపడుతున్నది. సిసిఇకి ఉన్నతి, ఎఫ్.ఎల్.ఎన్ లాంటి అనేక ప్రోగ్రాములు తెచ్చి ట్రైనింగ్‌లు ఇవ్వడం వల్ల పాఠశాల బోధనా సమయం పూర్తి నాశమవడంతోపాటు, ఎస్.సి.ఇ.ఆర్‌టి.లో డిప్యూటేషన్లు, ఫారిన్ సర్వీస్‌లపై చేరిన కొంతమందికి ఇది ఓ పెద్ద ఆదాయ వనరుగా మారి విద్యాశాఖలో ఓ ముఠా సామ్రాజ్యం సృష్టించబడి ఇంతకాలం రాజ్యమేలింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపై చేస్తున్న ప్రయోగాలను ఆపి, సిసిఇని రద్దు పరిచి సెమిస్టర్ విధానం లేదా పాత విధానం ప్రవేశపెడుతూ, కొత్త పాఠ్యపుస్తకాలను నిపుణులతో రాయించి, విద్యార్థిపై బ్యాగు బరువును, పరీక్షల భారాన్ని తగ్గించి చదవడానికి, రాయడానికి ప్రాధ్యాన్యత ఇచ్చినప్పుడే పాఠశాలవిద్యావ్యవస్థ గాడినపడి విద్యార్థులకు నాలుగు అక్షరాలు వస్తాయి.పాపం చిన్న పిల్లలకు వాళ్లపై జరుగుతున్న ప్రయోగాలుతెలియవు. వాళ్ల అభిప్రాయలు అడిగే వాళ్లులేరు, వాళ్లకు తెలియజెప్పే వాళ్లులేరు. వాళ్ల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రయోగాల విషయంలో కళాశాల విద్యార్థుల్లాగా వాళ్లకు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం తెలియదు. ●

# కొత్త నేర చట్టాలు.. జులై నుంచి అమల్లోకి

## నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:**మూడు నేర చట్టాలు ఈఏడాది జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు కేంద్రం అధికారికంగా ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం -1872ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగర్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య చట్టాలను వర్తింపజేయనున్నారు. గతేడాది ఆగస్టులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈ మూడు బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఉభయ సభల ఆమోదం అనంతరం డిసెంబర్ 25న రాష్ట్రపతి సంతకంతో అవి చట్టరూపం దాల్చాయి. నేర న్యాయ వ్యవస్థలో సమగ్ర మార్పులతో నేర బిల్లులను కొత్తగా తెచ్చామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈబిల్లులు ఆమోదం సందర్భంగా పార్లమెంట్‌లో తెలిపారు. ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఇవ్వడంతో పాటు రాజద్రోహం వంటి పదాలను తొలగించామని, దేశానికి వ్యతిరేకంగా జరిగే దాడులను చేర్చామని వివరించారు. భారతీయ భావనతో న్యాయ వ్యవస్థ ఉండేలా బిల్లులను తెచ్చామని బానిసత్వ భావన నుంచి విముక్తి కల్పించామని చెప్పారు. పాతచట్టంలో అత్యాచారానికి 375,376 సెక్షన్లు ఉండేవి. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 63గా పేర్కొన్నారు. పాత చట్టంలో హత్యకు 302 సెక్షన్ ఉండగా.. కొత్త బిల్లులో దానిని 101 సెక్షన్‌గా పెట్టారు. కిడ్నాప్‌నకు పాత చట్టంలో 359వ సెక్షన్ ఉండేది. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 136 కిందచేర్చారు. ఏయే బిల్లులో ఏముందంటే.. న్యాయ సంహిత బిల్లులో కొత్తగా 20 నేరాల చేర్పు, ఐపీసీలోని 19 నిబంధనల తొలగింపు, 33నేరాల్లో జైలు శిక్ష పెంపు, 83 నేరాల్లో జరిమానా పెంపు, 23నేరాల్లో తప్పనిసరి కనీస శిక్ష విధింపు, కొత్తగా 6 నేరాల్లో సమాజ సేవా శిక్ష, పిల్లలకు నిర్వచనం, జెండర్‌లో ట్రాన్స్ జెండర్ల చేర్పు, దస్త్రాలుగా ఎలక్ట్రానిక్, డిజిటల్ రికార్డుల పరిగణన, చరాస్తికి విస్తృత నిర్వచనం, మహిళలు, పిల్లలపై నేరాలకు కొత్త అధ్యాయం, నేరప్రయత్నం, ప్రేరణ, కుట్రకు ప్రత్యేక అధ్యాయం. వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాద చర్యలు, హిట్ అండ్ నర్, మూక దాడి పిల్లలను నేరాలకు వినియోగించడం, మహిళలను వ్యభిచార వృత్తిలో దింపడం గొలుసు దొంగతనం విదేశాల్లో నేరాలను ప్రోత్సహించడం, భారత సార్వభౌమత్వాన్ని, సమగ్రతను ఐక్యతను దెబ్బ తీయడం, ఫేక్ వార్తలను ప్రచురించడం వంటి నేరాలకు నిర్వచనం, ఆత్మహత్యకు ప్రయత్నించడం నేర జాబితానుంచి తొలగింపు, 44చోట్ల కోర్ట్ ఆఫ్ జస్టిస్ స్థానంలో కోర్టు అని వాడుక. పిల్లలు అనే పదానికి బిల్లు మొత్తంలో ఏకీకృత నిర్వచనం, 12చోట్ల డీనోట్స్ స్థానంలో మీన్స్ వాడుక దటీజ్ టూసే స్థానంలో నేమ్‌లీ వాడుక. దటీజ్ టూసే స్థానంలో నేమ్‌లీవాడుక, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలో మేజిస్ట్రేట్ విధించే జరిమానా పరిమిత పెంపు, నేరాంగీక పరిధి విస్తరణ. గతంలో 19 నేరాలుండగా ప్రస్తుతం 10 ఏళ్ల అంతకంటే అధిక శిక్షల కేసులన్నింటికీ వర్తింపు. కొత్తబిల్లులో అత్యాచార కేసు చేర్పు మూడేళ్లలోపు శిక్షలుపడే కేసుల్లో అరెస్టుకు సీనియర్ పోలీసు అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి, మొదటి 40 నుంచి 60 రోజులు రిమాండ్‌లో 15 రోజుల పోలీసు కస్టడీకి అనుమతి. అయితే బెయిలు ఇవ్వడానికి ఇది అడ్డంకికాదు, జప్తు, స్వాధీనం వంటి చర్యలకు విధివిధానాలు, తీర్పు వచ్చేవరకూ స్వయంగా హాజరు కాకపోయినా విచారణకు అవకాశం, దేశమంతా జీరో ఎఫ్ఐఆర్, ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఎఫ్ఐఆర్ నమోదు, మూడు నుంచి ఏడేళ్ల లోపు శిక్షలు పడే కేసుల్లో ప్రాథమిక విచారణకు అనుమతి, దర్యాప్తుల్లో ఫోరెన్సిక్ సాయానికి అనుమతి, తీవ్రమైన నేరాల్లో డీఎస్పీస్థాయి అధికారి దర్యాప్తు, బెయిలుకు అర్థం సరళీకరణ, మొదటి కేసు నిందితుల సత్వర బెయిలుకు అవకాశం, నిర్దోషిగా విడుదల చేయాలని కోరుతూ వేసే కేసుల్లో బెయిలు సరళీకరణ, తొలిసారి నేరంచేసిన వారికివిధించే శిక్షల్లో మినహాయింపు నాలుగోవంతుగానీ, ఆరోవంతుగానీ విధింపు, కేసుల్లో పారదర్శకత, జవాబు దారీతనం, వేగంగా న్యాయంకోసం ఆడియో రికార్డుల పరిగణన, సాక్షులు, నిందుతుల వాంగ్మూలాల ఆడియో, వీడియో రికార్డులకు అవకాశం. ప్రజా ప్రతినిధులు, శాస్త్రీయ నిపుణులు, వైద్యాధికారి సాక్ష్యాలను రికార్డు చేయడానికి అవకాశం. శోధన, సీజ్ చేయడాన్ని విడియోతీసే అవకాశం. క్షమాభిక్ష పిటిషన్ విధి విధానాలు, సాక్షుల రక్షణకు ప్రత్యేక పథకం, మొదలైనవి ఉన్నాయి.



## గిర్ ఆవుల పెంపకంతో మేం ఆర్థికంగా బాగుపడ్డాం

### వారణాసిలో ప్రధానిమోడీతో మహిళా పాడిరైతులు

**వారణాసి, ఫిబ్రవరి 24:** ప్రధాని మోడీ తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, వివిధప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారు. కొత్తగా నిర్మించిన అమూల్ బనస్ డైరీ ప్లాంట్‌నుప్రారంభించిన ఆయన స్థానికంగా పాల వ్యాపారం నిర్వహిస్తున్న కొంతమంది మహిళలతో ముచ్చటించారు. పశువుల పోషణ, దానివల్ల ఆర్థికంగా వారికి చేకూరే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో సరదా వ్యాఖ్యలుచేసారు. గిర్ ఆవుల పెంపకంతో మా కుటుంబ ఆదాయం పెరిగింది. మేం ఆర్థికంగా ఎదిగాం. ఈ ఆవులు మా కుటుంబంలో భాగం అయ్యాయి. పాలద్వారా వచ్చిన ఆదాయాన్ని మహిళల ఖాతాలోనే జమచేయాలనేది మా ఆలోచన. మీకు ఇపుడు ఆదాయం వస్తోంది కదా ఇంట్లో మీరు దాదాగిరి చేస్తున్నారా, అయితే దీనివల్ల మీ ఇంట్లో ఏదైనా గొడవ జరిగితే మాత్రం మోడీ వల్లే అని అనకూడదు అంటూ సరదాగా అన్నారు. ఆవులతో సెల్ఫీ తీసుకున్నారా అని మోడీ అడిగితే ఆపని ఎప్పుడో చేసామని మహిళలు జవాబిచ్చారు. తన సోషల్‌మీడియా అకౌంట్‌లో వీటిని పోస్టుచేస్తూ మహిళా సాధికారతకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, గిర్ ఆవులు వచ్చిన తర్వాత వారణాసి తల్లులు సోదరీమణుల జీవితాలు మారాయని తెలిసి ఎంతో సంతృప్తిగా ఉందని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాద్యమాల్లో వైరల్ అయ్యాయి. గుజరాత్‌కు చెందిన మేలుజాతి రకమైన గిర్ ఆవులు భారత్‌తోపాటు అమెరికా, మెక్సికో వంటి దేశాల్లో కూడా చాలా పాపులర్, రాష్ట్రీయ గోకుల్ మిషన్‌కింద కేంద్రం వీటిని దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొంతమంది మహిళలకు అందిస్తోంది. తాజాగాప్రధాని ముచ్చటించిన మహిళలు ఈ పథకం కింద గిర్ ఆవులను పోషిస్తున్నవారే.



## బాలరామునికి నేపాల్ నుంచి కానుకలు!

**కట్మాండు,ఫిబ్రవరి 24:** అయోధ్యలో నూతన రామాలయం ప్రారంభమైంది. మొదట బాల రాముని దర్శనం కోసం భక్తులు బారులు తీరుతున్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా బాలరాముని దర్శనం కోసం జనం తరలివస్తున్నారు. తాజాగా నేపాల్ విదేశాంగ మంత్రి ఎన్.పి.సౌద్ అయోధ్యలో బాలరాముణ్ణి దర్శించుకునేందుకు వచ్చారు. ఆయన తనతో పాటు బాలరామునికి ఐదు కానుకలు తీసుకువచ్చారు. అయోధ్యలోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయంలో నేపాల్ విదేశాంగ మంత్రికి యూపీకి చెందని సీనియర్ అధికారులు స్వాగతం పలికారు. నేపాల్ విదేశాంగ మంత్రితో పాటు ఆయన భార్య జ్యోత్స్న సౌద్ కూడా అయోధ్యకు వచ్చారు. ఈ దంపతులు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేపాల్ విదేశాంగ మంత్రి రామ్‌లల్లాకు ఐదు రకాల వెండి ఆభరణాలను సమర్పించారు. వీటిలో విల్లు, గద, కంఠహారం, చేతులు, కాళ్లకు ధరించే కంకణాలు మొదలైనవి ఉన్నాయి. విదేశాంగ మంత్రి సౌద్ అయోధ్యను సందర్శించడానికి వచ్చిన నేపాల్ ప్రభుత్వ తొలి మంత్రి. ఆయన సరయూనది ఒడ్డున సాయంత్రం జరిగే హారతిలో కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే హనుమాన్ గరి ఆలయాన్ని సందర్శిస్తారు.

## యుపి జోడోన్యాయ్‌యాత్రలో పాల్గొన్న ప్రియాంక



**లక్నో, ఫిబ్రవరి 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర శనివారం రాష్ట్రంలోని మొరాదాబాద్‌నుంచే మళ్లీ ప్రారంభించారు. ఈసారి యాత్రలో యుపి ఇన్‌ఛార్జి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా పాల్గొనడంతో యాత్రకు ప్రాధాన్యత పెరిగింది. అమ్రోహా, సంభల్, బులంద్‌శహర్, ఆలిఘర్, హత్రాస్, ఆగ్రాలమీదుగా వెళ్లే యాత్ర పొడవునా ఆమె పాల్గొంటున్నట్లు ప్రకటించారు. జోడోన్యాయ్ యాత్ర ఫతేపూర్‌సిక్రీవద్ద ఆదివారం ముగుస్తుంది. రాహుల్ జిందాబాద్; ప్రియాంక జిందాబాద్ అంటూ కార్యకర్తలు, ప్రజలనుంచి పెద్ద ఎత్తున ప్రశంసలు లభించాయి. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ యాత్రపొడవునా కేడర్ నినాదాలతో ఆప్రాంతాలన్ని దద్దరిల్లిపోయాయి. మొరాదాబాద్‌నుంచి విభిన్నప్రాంతాల మీదుగా రాహుల్‌యాత్ర విజయవంతంగా సాగింది.

సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌కూడా ఆగ్రానుంచి రాహుల్ యాత్రలో పాల్గొంటానని ప్రకటించారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల కోసం యుపిలో సీట్ల పంపకాలను కూడా చేపట్టాల్సి ఉంది. ఆదివారం రోజున యాత్ర రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో బ్రేక్ ఇస్తుంది. అలాగే ఈనెల 26నుంచి మార్చి ఒకటవ తేదీవరకూ యాత్రకు బ్రేక్‌ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈలోపు కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఈనెల 27, 28 తేదీల్లో రాహుల్ ప్రసంగించాల్సి ఉంది. తిరిగి ధోల్‌పూర్‌నుంచి మార్చి 2వ తేదీ బయలుదేరుతుంది. మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశించి మోరేనా, గ్వాలియర్, శివ్‌పురి, గుణ, షాజాపూర్; ఉజ్జయిన్ జిల్లాల్లో పర్యటిస్తుంది. మార్చి 5వ తేదీ ఉజ్జయిన్‌లోని మహాకాళేశ్వర్ దేవాలయంలో రాహుల్ ప్రార్థనలు నిర్వహిస్తారు. గతంలో భారత్‌జోడో యాత్రలో కూడా రాహుల్ మహాకాళేశ్వర్ దేవాలయంలో పూజలునిర్వహించారు.

## గాజాను డీమిలిటరైజేషన్ చేస్తాం

### ఇజ్రాయెల్ ప్రధాని సంచలన నిర్ణయం



**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 24:** 2023 అక్టోబర్ 7వ తేదీ నుంచి హమాస్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న విషయం అందరికీ తెలుసు. ఉగ్రవాద సంస్థ అయిన హమాస్ అంతం చేయడమే లక్ష్యంగా.. గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఈ యుద్ధం తర్వాత గాజా పరిస్థితి ఏమిటి? ఇన్నాళ్లు హమాస్ పాలించిన ఆ ప్రాంతాన్ని యుద్ధం తర్వాత ఎవరుపాలిస్తారు? అనే ప్రశ్నలు తలెత్తాయి. మొదట్లో ఇజ్రాయెల్ తీరు చూసి, ఆ దేశమే గాజాను తన అధీనంలోకి తీసుకోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు అదే నిజమైంది. యుద్ధం ముగిశాక గాజాను ఎలా నియంత్రించాలన్న ప్రణాళికకు సంబంధించి .. ఓ కీలక పత్రాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు 'వార్ కేబినెట్' ముందు ఉంచారు. ఆ పత్రంలో.. గాజాను డీమిలిటరైజేషన్ చేస్తామని బెంజిమిన్ కుండబద్ధలు కొట్టారు. అంతే కాదు.. భద్రతతోపాటు పాలనా వ్యవహారాలను పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌తో పాటు గాజా, జోర్డాన్ పశ్చిమాన ఉన్న భూభాగాలపై భద్రతా నియంత్రణను ఇజ్రాయెల్ నిర్వహిస్తుందని చెప్పారు. అలాగే.. పాలస్తీనాను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించడాన్ని ఆయన తిరస్కరించారు. గాజాలో శాంతిభద్రతలను కాపాడుతూ హమాస్ పాలనను భర్తీ చేసేందుకు స్థానిక ప్రతినిధులతో కలిసి చేస్తామని తెలిపిన నెతన్యాహు.. ఉగ్రవాద గ్రూపులతో సంబంధం లేనివారితో కలిసి నడుస్తామని స్పష్టం చేశారు. గాజా-ఈజిప్ట్ సరిహద్దులో ఇజ్రాయెల్ తన ఉనికిని కలిగి ఉందని.. రాఫా క్రాసింగ్‌తోపాటు స్థానికంగా స్మగ్లింగ్ ప్రయత్నాలను నిరోధించేందుకు తాము ఈజిప్టు, అమెరికా దేశాలకు సహకరిస్తామని వెల్లడించారు. ఐక్యరాజ్య సమితి నేతృత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని మూసివేయాలని ప్రతిపాదించారు. దానిస్థానంలో ఇతర అంతర్జాతీయ సహాయ బృందాలను కొనసాగించాలని చెప్పుకొచ్చారు.

## బడ్జెట్ జాప్యానికి కారణాలు తెలపాలి



### 19న కేంద్రం ఆమోదిస్తే ఎందుకు జాప్యం జరిగింది?

### ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు లెఫ్టినెంట్ గవర్నర్ ఘాటులేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** మద్యం కుంభకోణంతో ఇరుకున పడిన ఢిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి లెఫ్టినెంట్ గవర్నర్‌నుంచి మరో చిక్కు వచ్చిపడింది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో గల జాప్యానికి కారణం తెలియజేయాలంటూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు లేఖరాసారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా తనలేఖలో కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా అకారణంగా బడ్జెట్‌ను జాప్యంచేసారని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ నిధులపై వివరణ కోరే హక్కు ఉంటుందని ఆయన అన్నారు. కాగ్ ఐదు నివేదికలను అనుసరించి కూడా ఆయన ప్రస్తావిస్తూ ఢిల్లీ ఆర్థికమంత్రి అతిషి వద్ద 2023 ఆగస్టు నుంచి పెండింగ్‌లో ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీనే బడ్జెట్ సమావేశాలను మార్చి మొదటి వారం వరకూ పొడిగించామని, ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఆర్థిక నివేదికలు ఖరారుచేయడంలో కొంత జాప్యం జరగడంవల్లనే బడ్జెట్ సమావేశాలు పొడిగించినట్లు తెలిపారు. గవర్నర్ తన లేఖలో బడ్జెట్ అంశాలనుప్రస్తావిస్తూ కేంద్రం నుంచి 19వ తేదీనే క్లియరెన్స్ వచ్చినట్లు తనవద్ద సమాచారంఉందని అయితే ఎందుకు బడ్జెట్ ప్రవేశపెట్టడం జాప్యం జరిగిందని వివరణ ఇవ్వాలనికోరారు. 19వ తేదీనే కేంద్రం బడ్జెట్‌ను ఆమోదించిందని, మూడు రోజుల తర్వాత ఢిల్లీప్రభుత్వం ఆ సమాచారం చెప్పిందని, ఆతర్వాతకూడా ఎలాంటి కారణం లేకుండానే బడ్జెట్‌ను స్తంభింపచేసారని తెలిపారు. ఢిల్లీప్రజల ప్రయోజనాలకోసం వార్షిక ఆర్థిక నివేదికను సాధ్యమైనంత త్వరగా ఆమోదించి అమలుకు తీసుకురావాల్సి ఉందని సక్సేనా అన్నారు. అలాగే కాగ్ ఇచ్చిన ఐదు నివేదికలను కూడా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే చర్చకు ప్రవేశపెట్టాలని కోరారు. ప్రభుత్వ పనితీరును అంచనావేసే రాజ్యాంగబద్ధమైన కాగ్ సంస్థ నివేదికలను పెండింగ్‌లో ఉంచడం చట్టవ్యతిరేకమని ఢిల్లీ ఎల్జీ తెలిపారు.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం 24 మంది దుర్మరణం

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి 24:** ఉత్తర ప్రదేశ్‌లోని కస్‌గంజ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నేటి ఉదయం 10గం. భక్తులతో నిండిన ఒక ట్రాక్టర్‌ట్రాలీ అదుపు తప్పి పటియాలీ- దరియావ్ గంజ్ రహదారిలోని చెరువులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇప్పటికి 24 మంది మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, పలువురు చిన్నారుల ఉన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## ఛత్తీస్‌గఢ్ నటుడు రాజ్‌పుత్ అరెస్టు

**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 24:** తన సమీప బంధువుని గడచిన 13 ఏళ్లుగా అత్యాచారంచేస్తున్నాడన్న అభియోగాలపై ఛత్తీస్‌ఘర్ నటుడు డైరెక్టర్ నిర్మాత మనోజ్ రాజ్‌పుత్‌ను పోలీసులు అరెస్టుచేసారు. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి 13 ఏళ్లుగా తనను శారీరకంగా వాడుకున్నా డని ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసింది. దీనితో పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేసారు. దుర్గ్‌జిల్లాలోని ఆయన కార్యాలయంలో ఉండగానే పోలీసులు మనోజ్ రాజ్‌పుత్‌ను అరెస్టుచేసారు. ఈనెల 22వ తేదీనే ఆమె రాజ్‌పుత్ సమీపబంధువు తన ఫిర్యాదులో రాజ్‌పుత్ 2011నుంచి తననున లైంగికంగా వేధించాడని, పెళ్లిచేసుకుంటానని నమ్మించి మరీ తనను శారీరకంగా వాడుకున్నాడని, ఆతర్వాత తాను ముఖం చాటేసాడని ఆరోపించింది. ఆమెచేసిన ఫిర్యాదును తీసుకున్నామని ఎస్‌హెచ్‌ఒ రాజ్‌కుమార్ బోర్జా తెలిపారు. పాతభిలాయి రైల్వేపోలీస్‌స్టేషన్‌లో ఆమెచేసిన ఫిర్యాదుపై కేసునమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని, ముందుగా ప్రాథమికంగా రాజ్‌పుత్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఐపిసిలోని రేప్, అసహజ శృంగారం, భయకంపితులను చేయడం వంటి నేరాలతోపాటు పోక్సో చట్టాన్ని కూడాప్రయోగించినట్లు తెలిపారు.

## 100 సీట్లతో బిజెపి తొలిజాబితా సిద్ధం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** లోక్‌సభ ఎన్నికలకోసం మరికొన్ని రోజుల్లో నోటిఫికేషన్ వచ్చేస్తుందన్న ప్రచారంతోను రాజకీయ పార్టీల ముందస్తు అంచనాలతో తల్లకిందు లవుతుండగా కేంద్రంలోని ఎన్డీయే ప్రధాన పక్షం బిజెపి తొలివిడతగా 100 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తుందని వినిపిస్తోంది. ఈ జాబితాలోనేన ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వంటివారిపేర్లు ఉంటాయని తెలుస్తోంది. బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ వచ్చే గురువారం ఇదే విషయమై సమావేశం అవుతుంది. ఆ తర్వాతనే మొదటి జాబితాను ఆరోజే ప్రకటిస్తారని అంచనావేస్తున్నారు. అధికారపార్టీకి ఈ సారి ఎన్నికల్లో మొత్తం 543 సీట్లలో 370స్థానాలుగెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉంది. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయేకు 400 స్థానాలవరకూ రావాలన్న లక్ష్యంతో పనిచే



స్తోంది. పార్లమెంటు ఉభయసభల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యనక్రమంలోకూడా ప్రధానిమోడీ మాట్లాడుతూ దేశం మూడ్ ఎలా ఉందో తెలుస్తోందని, ఎన్డీయే పరంగా 400 స్థానాలు గెలుస్తుందని, బిజెపి ఒక్కపార్టీకే 370 స్థానాలు లభిస్తాయని ప్రకటిం చారు. అంతేకాకుండా పదేపదే ప్రస్తావిస్తూ అబ్‌కీబార్ 400 పార్ అన్న

## పాకిస్థాన్‌పై ఇరాన్ సర్జికల్ స్ట్రైక్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 24:** బలూచిస్థాన్‌లోని ఉగ్రవాద గ్రూప్‌పై ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా పాక్ జరిపిన దాడితో రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో పాకిస్థాన్ భూభాగంలో ఇరాన్ మరోసారి మిలిటరీ ఆపరేషన్ చేపట్టింది. ఈ దాడిలో ఉగ్ర సంస్థ 'జైష్ అల్ అదిల్' కమాండర్ ఇస్మాయిల్ షాభక్ష్ హతమైనట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. అతడి అనుచరులు కొందరిని కూడా అంతమొందించినట్లు పేర్కొంది. గత నెల కూడా ఇరాన్ ఈ తరహా దాడులు చేసింది. బలూచిస్థాన్ ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా 'జైష్ అల్ అదిల్' ఉగ్రవాద సంస్థకు చెందిన రెండు ప్రధాన కార్యాలయాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఆ మరుసటిరోజే పాక్ ప్రతీకార దాడులుచేపట్టింది. ఇరాన్‌లోని సిస్తాన్-ఒ-బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులు చేసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ ప్రకటించింది. 'జైష్ అల్ అదిల్' సున్నీ మిలిటెంట్ గ్రూపు పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తూ ఇరాన్‌లోని సిస్తాన్-బలూచిస్థాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే పశ్చిమాసియాలో హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణలతో ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో ఇరాన్-పాక్ ఘర్షణపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## సింగిల్‌పంచ్ పద్ధతివల్లనే నవాల్ని మృతి

### రష్యాలో హక్కుల సంస్థ వెల్లడి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్నిని ఆతని గుండెపై వేసిన సింగిల్‌పంచ్‌తోనే అంతమొందించారని, ఈ విధానాన్ని కెజిపి చిరకాలంగా వినియోగిస్తోందని హక్కుల కార్యకర్త ఒకరు ఆరోపించారు. రష్యా అధికారులు ఇప్పటికీ నవాల్ని మృతదేహాన్ని బంధువులకు అప్పగించలేదు. వారం రోజుల నరకితం ఆర్కిడిక్ పీనల్ కాలనీలో నవాల్ని అనుమానాస్పద స్థితిలో మృతి చెందినప్పటికీ అధికారులు వారి కుటుంబసభ్యులకు అందచేయలేదు. సమాచారంకూడా ఇవ్వలేదన్న ఆరోపణలున్నాయి. నవాల్నిపై వివిధ కేసులు నమోదుచేసి ఆయనకు 30 ఏళ్లపాటు జైలులోనే ఉండేవిధంగా రష్యా అధికారులు అక్రమ కేసులు బనాయించారని హక్కుల సంఘం కార్యకర్త ఆరోపించారు. కెజిబిలోని స్పెషల్ ఫోర్స్ డివిజన్ సిబ్బంది ఈ పాతపద్దతిని ఎప్పటినుంచో వాడుతున్నారని హక్కుల గ్రూప్ గులాగు డాట్‌నెట్ ఆరోపించింది. తమకు పీనల్‌కాలనీనుంచే సమాచారం అందిందని పేర్కొంది. ఛాతిపై బలంగా వేసే ఒక్కగుద్దుతోనే ప్రాణం పోయే విధంగా వారుప్రత్యేక గ్రూప్‌కు శిక్షణ ఇస్తారని, కెజిబికి ఈ శిక్షణ హాల్‌మార్క్‌గా ఉంటుందని గులాగుడాట్‌నెట్ ప్రతినిధి ఓసెచ్‌కిన్ తెలిపారు. పాత సోవియట్ కాలంనాటి కెజిబి విధానాలు అత్యంత భయకంపితులను చేసేవిధంగా ఉంటాయి. 1991 డిసెంబరులో అధికారికంగానే కెజిబిని రద్దుచేసారు. ఆ తర్వాత రష్యా ఈ వ్యవస్థకు ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌గా అమలుకు తెచ్చింది. ఆ తర్వాత ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ఎఫ్ఎస్‌బిగా నామకరణంచేసింది. 47 ఏళ్ల నవాల్ని తలను బహిరంగప్రదేశంలో ఉంచారని, అత్యంత శీతల ఉష్ణోగ్రతల్లో ఉంచుతూ ఆతని మృతదేహాన్ని మరింత క్షీణించేవిధంగా చర్యలుచేపట్టారని ఆరోపించారు.

శీతల వ్యవస్థలో ఉంచడంద్వారానే ఆతని మృతదేహాన్ని ధ్వంసంచేయాలనిచూసారని, దీర్ఘకాలం ఉంచితే రక్తకప్రసరణ అత్యంత కనిష్టస్థాయికి చేరిపోతుందని ఓసెచికిన్ తెలిపారు. ఆ తర్వాత సెకన్లలోనే ఆ వ్యక్తిని చంపివేయవచ్చని జైలు నుంచే తమకు సమాచారం అందించారన్నారు. జైలులో చనిపోయినవారి మృతదేహాలను సహజంగా విదేశీ మెడిసిన్‌బ్యూరోకు తీసుకెళతారని, కానీ నవాల్ని మృతదేహాన్ని క్లినికల్ ఆసుపత్రికి తరలించారన్నారు. ఆతని మృతదేహంపై ఉన్న మచ్చలను తుడిచివేసేందుకే ఈ చర్యలు చేపట్టారని ఆరోపణలున్నాయి. ఆర్కిటిక్‌జైలులోనే నవాల్నిని ఖననంచేస్తామని నవాల్ని తల్లికి తెలిపారని కూడా హక్కులసంస్థ ప్రతినిధి తెలిపారు. నవాల్ని భార్య యూలియా ఒక విడియో విడుదలచేస్తూ తన భర్తమృతదేహం వెంటనే అప్పగించాలని, ఖననంచేసుకునేందుకు తమకు అందించాలని, పుతిన్ రాక్షసవైఖరితో కనీసం శవాన్ని కూడా మాయంచేస్తున్నారని ఆరోపించింది.

## 36 శాతం అభ్యర్థులపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 24:** రాజ్యసభ ఎన్నికల్లో పోటీ పడుతున్న 58 మంది అభ్యర్థుల్లోన 21మంది (36శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ ఎన్నిలకు సంఘం సిద్ధమైంది. ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. 15 రాష్ట్రాల నుంచి పోటీలో ఉన్న మొత్తం 59 మంది అభ్యర్థుల్లో ఒకరి వివరాలు మినహా, మిగిలినవారిలో 21 మంది (36శాతం) పై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.

'అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ ఫార్మ్స్', నేషనల్ ఎలక్షన్ వాచ్‌లు.. అభ్యర్థుల స్వీయ ప్రమాణ పత్రాలను విశ్లేషించి ఈ వివరాలు వెల్లడించాయి. పోటీదారుల సగటు ఆస్తులు రూ.127.81కోట్లుగా ఉన్నట్లు తెలిపాయి. డాక్యుమెంట్స్ సరిగా స్కాన్ చేయనందున కర్ణాటక నుంచి పోటీ చేస్తున్న జీసీ చంద్రశేఖర్ వివరాలను పరిగణలోకి తీసుకోలేదు. తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించిన 36శాతం మంది 17 శాతం అభ్యర్థులు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఒకరిపై హత్యాయత్నానికి సంబంధించిన కేసు కూడా ఉంది,

### సగటు ఆస్తులు రూ.127కోట్లు

మొత్తం 58మందిలో 12 మంది (21శాతం) కోటీశ్వరులు, వారు రూ.100కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నవారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వి (రూ. 1,872కోట్లు), సమాజ్ వాదీ పార్టీ నేత జయా బచ్చన్(రూ. 1,578కోట్లు), కర్ణాటక జేడీఎస్‌కు చెందిన కుపేంద్ర రెడ్డి (రూ. 871కోట్లు) మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు. మధ్యప్రదేశ్ నుంచి బీజేపీ అభ్యర్థి బాలయోగి ఉమేశ్‌నాథ్ (రూ. 47 లక్షలు) పశ్చిమ బెంగాల్ ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేస్తున్న అదే పార్టీనేతలు సమిక్ భట్టాచార్య, సంగీతలు (రూ. కోటి) తక్కువ ఆస్తులు కలిగి ఉన్నారు. 17శాతం మంది 5వ తరగతి నుంచి 12 వరకు విద్యార్హత కలిగినవారు, 79శాతం మంది గ్రాడ్యుయేట్, ఆపై డిగ్రీలు పూర్తిచేశారు. మెజార్టీ పోటీదారులు (76శాతం) ..51-70 ఏళ్ల మధ్యవయస్కులే. 31-50 ఏళ్లలోపు వారు 16శాతం మంది ఉన్నారు. ఐదుగురు 70ఏళ్ల పై బడినవారు. మొత్తం 11 మంది మహిళా అభ్యర్థులు పోటీ పడుతున్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

25 ఆదివారం, ఫిబ్రవరి 2024 6


# శ్రీ పాళమ్మ అమ్మవారికి వెండి చీర సమర్పణ.

**మామిడికుదురు.ఫిబ్రవరి 24 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని ఈదరాడ గ్రామంలో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ పాళమ్మ అమ్మవారికి స్థానిక భక్తులు యెరుబండి భాస్కరరావు మాస్టారు కుమారుడు సత్య రామకృష్ణరావు, అన్నపూర్ణ దంపతుల కుమారుడు నాగేశ్వరావు(నరేష్), సంతోషి మహాలక్ష్మి దంపతులు రూ. 142000 (ఒక లక్షా నలభైరెండు వేల రూపాయలు) విలువ గల వెండి చీరను శనివారం సమర్పించారు. ఆలయ అర్చకులు ఈ వెండి చీరకు సంప్రోక్షణ చేసి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి మూల విరాట్ కు అలంకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు,

## ఆదాయం 33 లక్షలు.

## - ఆలయ ఈవో బిహెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 24( ప్రభాత వార్త )**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈరోజు స్వామివారికి 33 లక్షల 88 వేల 738 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో బీహెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్ తెలిపారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమీ గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సౌకర్యం ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కే శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శ న గన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ అర్చకులు, సిబ్బంది వసతుల కల్పనకు, ఉచిత అన్న ప్రసాదాల పంపిణీకి సహకరించారు. అలాగే కొత్తపేట డిఎస్పి కెవి రమణ, రావులపాలెం సిఐ ఎం రామ్ కుమార్ ల పర్యవేక్షణలో ఆత్రేయపురం ఎస్సై ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాడపల్లి లో ట్రాఫిక్ ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.





# డమ్మీ ఇల్లు పట్టాలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న నల్లమిల్లి

**అనపర్తి ఫిబ్రవరి 24 : ప్రభాతవార్త.**

తాసిల్దార్ కార్యాలయంలో శనివారం ఉదయం డమ్మీ ఇల్లు పట్టాలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. భూ సేకరణ లేకుండానే 11 గ్రామాలకు సంబంధించిన ప్లాట్ నెంబర్లు, సర్వే నంబర్లతో సరిహద్దులతో డమ్మీ ఇల్లు పట్టాలను రడీ చేసినట్లు డిప్యూటీ తాసిల్దార్ శశిధర్ తెలిపారు. నల్లమిల్లి వివరణ అడగ్గా ఏమి చేసుకుంటారో చేసుకోమని ఆయన తెలిపారని, నల్లమిల్లి చెప్పారు. కలెక్టర్ కి ఫిర్యాదు చేసి మూడు రోజులైనా ఏ విధమైన విచారణ జరగలేదు ఆని పేర్కొన్నారు. డమ్మీ పట్టాల విషయంలో తాసిల్దార్ సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు అన్నారు.



# టికెట్ రావడంతో అనపర్తి లో తెలుగు తమ్ముళ్ల సంబరాలు.

**అనపర్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

అనపర్తి నియోజకవర్గంలో అది స్థానం తెలుగుదేశ టిక్కెట్ ఖరారు చేయడంతో. శనివారం అనపర్తి నియోజకవర్గం లో తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. అధిక మెజార్టీతో తెలుగుదేశం పార్టీ అనపర్తి నియోజకవర్గం లో గెలుపు పొందాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ విషయంలో ఆయన కేక్ కటింగ్ చేసి తెలుగుదేశం కార్యకర్తలకు నోటిని తీపి చేశారు. ఈ ఆనంద ఉత్సవాల్లో తెలుగుదేశం కార్యకర్తలు మరియు తెలుగుదేశం మహిళా మండల్ అధ్యక్షులు పాల్గొన్నారు



## కలెక్టరేట్ లో ట్రీ ప్లాంటేషన్ ద్వారా మరో మూడు

# వృక్షాలకి జీవం

### బ్రోచేర్ ఆవిష్కరించిన కలెక్టర్, జెసి, రోటరియన్స్

### :కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వృక్షో రక్షతి రక్షితః' కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకం అని, ఇందులో భాగస్వామ్యం అయ్యే ప్రతీ ఒక్కరు అభినందనీయులని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లో 'వృక్షో రక్షతి రక్షితః' కార్యక్రమం" లో ముఖ్య అతిథిగా కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, రోటరీ క్లబ్ అధ్యక్షులు తీగెల రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లడుతూ, అభివృద్ధి పనులు కోసం ప్రత్యేకమైన పరిస్థితులలో రోడ్ల విస్తరణ తదితర పనుల నిమిత్తం కొన్ని వృక్షాలను తొలగించడం జరుగుతోందనీ అన్నారు. అందులో భాగంగా మరిన్ని చెట్లు నాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని పిలుపు నివ్వడం జరుగుతోందనీ అన్నారు. అందులో భాగంగానే తొలగించిన వృక్షాలను సంరక్షించి వేరొక చోట యధావిధిగా వాటినీ నాటడం, సంరక్షించి వృక్ష సంపద కు నష్టం వాటిల్లకుండా రోటరీ క్లబ్, సభ్యులు చేపడుతున్న చర్యలు అభినందనీయం, స్ఫూర్తి నిచ్చే కార్యక్రమం అన్నారు. గతంలో ఒక మొక్కను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసి సంరక్షించినట్లు తెలిపారు. కోరుకొండ దగ్గర ఉన్న సీతారాంపురం గ్రామం నుంచి సుమారుగా 80 సంవత్సరముల వయస్సు పైబడినటువంటి ఒక రావి చెట్టు రెండు మర్రిచెట్టులను, క్లబ్ ప్రెసిడెంట్. తీగెల రాజా, ప్రోగ్రాం డైరెక్టర్ కం చైర్మన్. రేకపల్లి దుర్గాప్రసాద్ లు ఎన్నో శ్రమల కోర్చి బొమ్మూరు లో ఉన్నటువంటి కలెక్టర్ ఆఫీస్ దగ్గర వాటిని తిరిగి నాటడానికి చేసిన కృషి అభినందనీయం, స్ఫూర్తి వంతం అన్నారు. రోటరీ క్లబ్ ఐకాన్స్ ను ఎంతో అభినందిస్తూ ఇంకా భవిష్యత్తులో ఎన్నో ఇటువంటి కార్యక్రమాలు చేయాలని వాటికి తమ పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్. తీగెల రాజా మాట్లాడుతూ ఈ మూడు చెట్లే కాకుండా, భవిష్యత్తులో కనీసం నెలకు రెండు చెట్లను తీసుకువచ్చి ఏదైనా ఒక సురక్షిత ప్రాంతంలో పాతడానికి ప్రణాళికలు వేస్తున్నామని , అందుకు అయ్యే ఖర్చును రొటీరియన్సే ఒక్కొక్కళ్ళు ఒక చెట్టు కి అగు ఖర్చుని అందిస్తున్నారని బయటివారు కూడా వచ్చి ఆర్థిక తోర్పాట్లు ఇచ్చినట్లయితే వారి సంస్థల పేర్లు కానీ వారి పెద్దలు పేర్లు గాని ఆ చెట్టు వద్ద గ్రానైట్ పలకపై చెక్కించబడునని ఇది శాశ్వతంగా నిలిచిపోయి ఉండనని తెలిపినారు. ఈ మూడు వృక్షాలలలో ఒక వృక్షమును ఎమ్ వి ఆర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రోటరీ ఐకాన్స్ క్లబ్బు ఉపాధ్యక్షులు మండవల్లి వెంకన్న బాబు ఖర్చు చేసినారు. 2, 3 వ వృక్షమును శ్రీ పోలు చిన వెంగళరెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమార్తె కళ్యాణి పద్మజ స్పాన్సర్ చేసియున్నారు. అలాగే ఈ మూడు వృక్షాలను కూడా తరలించడానికి రీ-ప్లాంటేషన్ చేయటానికి కావలసిన పెద్దట్రాలీస్, పెద్దక్రేన్ ఓఎన్జిసి రాజమండ్రి వారు పూర్తిగా సహకరించినారు, ఓ ఎన్ జి సి తరపున ట్రాన్స్పోర్ట్ ఇంచార్జి నాగమల్లేశ్వరరావు వచ్చి ఏర్పాట్లు పరివేక్షించినారు, ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, ప్రెసిడెంట్. తీగెల రాజా, సెక్రెటరీ .అను కుమార్ , ట్రెజరర్. గ్రంధి రాజా, జాయింట్ సెక్రెటరీ . జాన్ కమిడి, వైస్ ప్రెసిడెంట్. వెంకన్న బాబు , సెక్రెటరీ పి అను కుమార్, ట్రెజరర్ జి రాజా వైస్ ప్రెసిడెంట్ మండవిల్లి వెంకన్న బాబు , క్లబ్ డైరెక్టర్లు రొటీరియన్స్, పాల్గొనడం జరిగిందన్నారు.



# రాజమండ్రిలో సీఎంఆర్ జ్యువెలరీ షోరూం ప్రారంభం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**

ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో అతిపెద్ద గ్రూపు సీఎంఆర్ టెక్స్టైల్స్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎక్స్ క్లూజివ్ జువెలరీ షోరూంను రాజమండ్రి కోట గుమ్మం వద్ద కందకం రోడ్ లో ఎస్.శివరామ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ గ్రూప్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో అతిపెద్ద బంగారు ఆభరణాల ఎక్స్క్లూజివ్ షోరూమ్ ను ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. తమ షోరూమ్ లో ప్రస్తుత తరానికి అనుగుణంగా నూతన డిజైన్లు సరికొత్త కలెక్షన్లతో జువెలరీ షోరూమ్ ప్రారంభించామన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా గ్రామ బంగారంపై రూ 250 వరకు క్యాష్ బ్యాక్ ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి సర్వారాయుడు, ఆర్ సుబ్బరాజు, డి బి వి రాజు, మాజీ శాసనసభ్యులు చందన రమేష్, చెరుకూరి వీర్రాజు, అక్కిన ముని కోటేశ్వరరావు, చెరుకూరి కృష్ణాజీ, డాక్టర్ పి పద్మజ తదితరులు పాల్గొన్నారు.





# కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన అభ్యర్థిగా పంతం ఖరారు

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**

కాకినాడ రూరల్ నియోజకవర్గం టిడిపి, జనసేన పార్టీలు పొత్తులో భాగంగా పంతం నానాజీ జనసేన పార్టీ అభ్యర్థిగా శనివారం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కాకినాడ గంగరాజు నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు నానాజీ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నానాజీ విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అభ్యర్థిగా రూరల్ నియోజకవర్గం లో స్థానం కల్పించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.గత ఐదు సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశామన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన భయపడకుండా ప్రజా సమస్యలపై గొంతు విప్పి పోరాటం చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో సామాజిక పరిపాలన తీసుకురావడం లక్ష్యంగా కృషి చేస్తానని, రాబోయే ప్రభుత్వంలో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. నానాజీ సీటు ఖరారు కావడంతో జనసేన పార్టీ కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.



# ఘనంగా వీరభద్రస్వామి సంబరం.

**మామిడికుదురు.ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మామిడికుదురు మండలం లోని అప్పనపల్లి గ్రామంలో శనివారం వీరభద్రస్వామి సంబరం ఘనంగా జరిగింది.మేళతాళాలు,సన్నాయి వాయిద్యాలు,బాణా సంచాకాల్పులు,భక్తుల కోలాహలం నడుమ వైనతేయ గోదావరి నది వరకు స్వామివారిని ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు.నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం తులా గోపాలకృష్ణ,నాగసూజ్యావతి దంపతులతో పాటు కంకిపాటి హేమంత్ నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో వీరభద్రస్వామి సంబరాన్ని వైభవంగా జరిపించారు.స్థానికంగా ఉన్న సాయి వీరభద్రస్వామి ఆలయం వద్ద విఘ్నేశ్వరస్వామి పూజ,శమీవృక్షం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులు వీరభద్రస్వామికి సూలాలతో వీరనాట్యం చేస్తూ పరవశింప చేశారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.ఆలయం వద్ద భారీ అన్న సమారాధన జరిగింది.



# వైభవంగా మాఘ పౌర్ణమి పుణ్య స్నానాలు

**యు.కొత్తపల్లి. ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

మాఘ పౌర్ణమి సందర్భంగా శనివారం ఉప్పాడ సముద్ర తీరంలో భక్తులు అధిక సంఖ్యలో పుణ్య స్నానాలు ఆచరించారు. పిఠాపురం నుంచి వచ్చిన దొంగ దేవుడు చక్రస్నానం అనంతరం భక్తులు స్నానాలు ఆచరించారు. కొత్తపల్లి మండలం నుంచే కాకుండా పిఠాపురం, సామర్లకోట, పెద్దాపురం, కాకినాడ రూరల్, గొల్లప్రోలు తదితర మండలాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యుల సమేతంగా సముద్ర స్నానాలు చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా. ఎస్సై స్వామి నాయుడు బందోబస్తు ను పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. భక్తులకు త్రాగునీరు వసతి ఏర్పాటు చేసారు. పలువురు దాతలు, స్వచ్ఛంద సంస్థలు భక్తులకు పులిహోర వితరణ చేశారు.



# యానాం జిప్మెర్ ఆసుపత్రివిద్యుత్ వెలుగుల్లో

**యానాం ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం రూ.48.85 కోట్లతో అధునాత వైద్యసదుపాయలతో నిర్మాణం పూర్తిచేసుకున్న జిప్మెర్ ఆసుపత్రిని ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ మధ్యాహ్నం 3.30గంటలకు జాతికి అంకితం చేయనున్నారని శుక్రవారం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కెజి గోయల్, డైరెక్టర్ రాకేష్ అగర్వాల్ తెలిపారు. గుజరాత్లో రాజ్కోట్ ఎయిమ్స్నుంచి వర్చువల్ పద్ధతిలో జరిగే ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య,కుటుంబసంక్షేమశాఖ, రసాయనాలు, ఎరువుల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, కేంద్ర ఆరోగ్య,కుటుంబసంక్షేమశాఖ, గిరిజన వ్యవహారాల మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్పవార్ పాల్గొంటారన్నారు. జిప్మెర్ ప్రాంగణానికి పుదుచ్చేరి వ్యవసాయ మంత్రి సి జయకుమార్, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్, న్యూఢిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రతినిధి ఎమ్ కృష్ణారావు పాల్గొంటారని తెలిపారు.




# విద్యతో పాటు వైద్యానికి ప్రాముఖ్యత...

**మామిడికుదురు.ఫిబ్రవరి 24 ప్రభాతవార్త.**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యతో పాటు వైద్యానికి కూడా ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. లూటుకుర్రు గ్రామంలో రూ.20.80 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ తో పాటు నగరంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయం.2 భవనాన్ని ఎమ్మెల్యే చిట్టిబాబు శనివారం ప్రారంభించారు.అనంతరం జరిగిన సమావేశంలోఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అన్ని సౌకర్యాలు గ్రామాల లోనే అందుతున్నాయన్నారు.అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న ప్రభుత్వానికి మీ ప్రోత్సాహం అందించాలన్నారు.ఈకార్యక్రమాల్లో జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు, ఎంపిపి కుసుమ వనజకుమారి, శ్రీధర్,అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చింతా కుమారి సర్పంచ్లు అడబాల తాతకాపు,జాలెం రమణ కుమారి,ఎంపీటీసీలు నామన వెంకటేశ్వరరావు,జాలెం అనూష, కో.ఆప్షన్ సభ్యుడు నూరైన్ అబ్బాస్,మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము,ఉప సర్పంచ్ అన్వర్ తాహెర్ హుస్సేన్,పార్టీ నాయకులు కడలి శ్రీను,కొప్పాడి జనార్ధనరావు,బర్రె చిట్టిబాబు, అడబాల చక్రపాణి,కొండేటి వెంకటేశ్వరరావు,తాడి రామకృష్ణ,వానరాసి బుజ్జి,గ్రామ కార్యదర్శిలు పి.వి.ఎస్.వి.ప్రసాద్, డి.సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలోనే ప్రతి కుటుంబానికి లబ్ది

## ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జ్ వరుపుల సుబ్బారావు

**శంఖవరం, ఫిబ్రవరి24, ప్రభాత వార్త**

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి జగనన్న పాలనలో సంక్షేమలబ్ది చేకూరిందని, అదే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుకు శ్రీరామరక్ష అని, ప్రతీ ఒక్కరు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ను మరొకసారి ఆశీర్వదించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జ్ వరుపుల సుబ్బారావు కోరారు. మండల కేంద్రం శంఖవరంలో మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ గృహంలో ఎంపీపి పర్వత రాజబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించిన శంఖవరం మండలం సచివాలయ కన్వీనర్ల సమావేశానికి నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జ్ వరుపుల సుబ్బారావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో జగనన్నను ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు ఏకమవుచున్నాయని, అయినప్పటికీ అధికారం మాత్రం జగనన్నదేనన్నారు.. గతంలో పాలించిన నాయకుడు తన వల్ల లబ్ది పొంది తన ఒక్క ఓటు వల్ల నెగ్గలేదన్నారని, అదే నేడు లక్ష ఓట్లుగా మారుతుందన్నారు. మర్రి చెట్టు క్రింద మొక్కలు మొలవవని హేళన చేసిన మనిషి నేడు ఆ మర్రి చెట్టునే పెకలించే స్థాయికి పరిస్థితులు మారాయని, పరోక్షంగా ఎమ్మెల్యే పర్వతపై వరుపుల విమర్శనాస్త్రాలు విసరగా, కార్యకర్తల్లో విశేష స్పందన చోటుచేసుకుంది. ఎంపీపీ పర్వత రాజబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం నిరంతరంగా కొనసాగాలంటే మరలా మనమంతా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా వరుపులను, ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పర్వత సత్యనారాయణమూర్తి, వైసిపి నేతలు పడాల దొంగబాబు, కూనిశెట్టి మాణిక్యం, దడాల సతీష్, నరాల శ్రీను, గౌతు వాసు, పోలం వెంకటరత్నం, సకురు విష్ణు, వెలుగుల రవి, పాకల రాజు, బొమ్మిడి చిట్టిబాబు, యామన సురేష్ బాబు, పిఎస్ భరత్, బోణం ఫణి, కుర్రే దొరబాబు, ఆచంట వెంకటేశ్వరరావు, పడాల సతీష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# తొలి ఓటు... తెలివిగా వేయాలి...

## మనం వేసే ఓటు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలి...

## సమర్ధత గల నాయకుడికి ఎన్నుకోవాలి...

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్.వర్మ

**పిఠాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

రానున్న ఎన్నికల్లో కొత్తగా ఓటు వచ్చి తొలిసారిగా ఓటు వేస్తున్న వారు చాలా చక్కగా ఆలోచించి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తెలివిగా ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నాయకులతో కార్యకర్తలతో కలిసి శనివారం స్థానిక సూర్యరాయ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే వర్మ విద్యార్థిని విద్యార్థులతో విద్యా వ్యవస్థ, నిరుద్యోగ, ఉద్యోగ, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం వంటి వాటిపై ముఖాముఖి చర్చించారు. అనంతరం ఓటు విలువ..., ఓటు ప్రాముఖ్యత..., ఓటు గౌరవం..., ఓటు ప్రాధాన్యత... లపై వర్మ మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి రూ.3000, యువతకు యువగళం నిధి కింద ఉద్యోగవాకాశాలు అందించడం జరుగుతుందన్నారు. యువతతోనే ఎక్కడైనా మార్పు వస్తుందని, ఒక్కసారి యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమేనన్నారు. నియోజకవర్గంలో చదువుకునే పిల్లలకు విద్యలోనూ, నిరుద్యోగులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అలాగే ఉన్నత చదువులకు, ఉద్యోగాలు వెళ్ళే విధంగా ప్రోత్సాహం, పాలిటెక్నిక్, ఎంసెట్ విద్యార్ధులకు ఉచితంగా కోచింగ్ ఇప్పించి , మెటీరియల్ సదుపాయం కల్పిస్తామన్నారు. అదేవిధంగా సెజ్ లో 30 శాతం ఉద్యోగాలు స్థానికులకు అవకాసం, మా హాయాంలో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతి ఏడాది జాబు క్యాలాండర్ పేరుతో యువత ఓట్లుతో నెగ్గి, నేటికి జాబ్ క్యాలండర్ విడుదల చేయకుండా యువతను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుని స్కిల్ డెవలప్ మెంట్ లో అవకతవకలు జరిగాయని నిరూపణ చేయకుండా అక్రమంగా అరెస్ట్ చేసారన్నారు. చంద్రబాబుకు దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారన్నారు. కేవలం స్కిల్ డెవలప్ మెంట్ తో నిరుద్యోగ యువత ఎంతో మందికి స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ పొంది ఉద్యోగాలు పొందారన్నారు. మన జిల్లాలోనే కాకినాడ జేఎన్టీయూకేలో ఈ కోర్స్ ను అందించేవారన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసిన దానిలో కనీసం 50 శాతం కూడా వైసిపి ప్రభుత్వం ఉన్నత విద్య, స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పై ఖర్చు చేయడం లేదన్నారు. వైసీపీతో పోలిస్తే టీడీపీ దాదాపు రెట్టింపు బడ్జెట్ ను క్రీడలకు ఖర్చు చేసిందని వైసిపి ప్రభుత్వం కేవలం సమస్యల నుండి పక్కదారి మళ్ళించడానికి మాత్రమే ఆడుదాం ఆంధ్రాని వాడుకుందన్నారు. విద్యా నాణ్యత, విదేశి విద్య దీవెన, ఫీజ్ రీయంబర్సుమెంట్ ఇవ్వని పక్కన పెట్టాలన్నారు. అదేవిధంగా మనం వేసే ఓటు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని, నిరుద్యోగ సమస్యలు, విద్య, వైద్యం, న్యాయం, భద్రత అందించగలిగే వారికే ఓటు వేయాలని వేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి రామారావు, రావు అక్షయ్, నల్లా శ్రీను, పంపనబోయిన అన్నపూర్ణ, కాలేజీ యాజమాన్యం, ప్రైవేటు టీచర్స్ ప్రెసిడెంట్ సుంకర అనిల్ కుమార్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# భక్తులతో కిటకిటలాడిన రత్నగిరి

## మాఘ పౌర్ణమి సత్యదేవుని ఆదాయం 71. 65 లక్షలు

**అన్నవరం /శంఖవరం, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంపై పవిత్ర మాఘ మాసంలో పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని రత్నగిరి భక్తులతో కిటకిటలాడింది. భక్తులు ఆచరించిన వ్రతాలు, ప్రసాదాలు, కళ్యాణాల ద్వారా సత్యదేవునికి 71.65 లక్షలు ఆదాయం సమకూరింది. ఈ మాఘ పౌర్ణమి తిధి శనివారం కలవడంతో ముందు రోజు రాత్రి నుండి అధిక సంఖ్యలో భక్తులు రత్నగిరి కొండపై చేరుకున్నారు. స్వామివారి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు.భక్తుల రద్దీ తగ్గట్టుగానే దేవస్థానం ఇఓ కె రామచంద్ర మోహన్ ముందస్తు ఏర్పాట్లు చేసారు. అర్ధరాత్రి ఒంటిగంట నుండి స్వామివారి వ్రతాలు, రెండు గంటలకే సర్వ దర్శనాలు కల్పించడం వలన వ్రత మండపాల్లో గాని క్యూ లైన్ వద్ద గాని భక్తులు ఇబ్బందులకు గురవ్వలేదు. సాయంత్రం 6 గంటలకల్లా 7311 వ్రతాలు, 78 నిత్య కళ్యాణాలు జరుగగా, సుమారు 50 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి నూతన రథంపై ప్రాకార సేవ కూడా నిర్వహించారు. వీటితోపాటు కొన్ని ప్రధాన విభాగాల ద్వారా శనివారం ఒక్కరోజే స్వామి వారి ఖజానాకు 71.65 లక్షలు ఆదాయం సమకూరిందని దేవస్థానం అధికారులు తెలిపారు..



# కొబ్బరి దింపు కార్మికుల సమస్యను అధిగమించేందుకు కృషి..

## డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు..

**అంబాజీపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త..**

కొబ్బరి రైతులకు సమస్యగా మారిన దింపు కార్మికుల కొరతను అధిగమించేందుకు కొబ్బరి అభివృద్ధి బోర్డు (సీడీబీ) ద్వారా ప్రవేశపెట్టిన కొబ్బరి వృక్ష మిత్రులు రైతులకు అండగా ఉండేందుకు కృషి చేయాలని అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు సూచించారు. స్థానిక పరిశోధన కేంద్రంలో గత ఆరు రోజులుగా జరుగుతున్న కొబ్బరి వృక్ష మిత్రుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా డాక్టర్ చలపతిరావు మాట్లాడుతూ కోనసీమలోని యువకులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొబ్బరి తోటల పెంపకంపై సమగ్ర యాజమాన్య పద్ధతులతో పాటు వృత్తి నైపుణ్యం, కాలాన్ని సద్వినియోగ పర్చుకోవడం, జీవిత భీమా వంటి అంశాలను శిక్షణలో వివరించారు. ఇప్పటి వరకు ఈ పరిశోధనా కేంద్రం ద్వారా 540 మంది గ్రామీణ యువతకు కొబ్బరి వృక్ష మిత్రులు ద్వారా శిక్షణ ఇవ్వడమైనది. శిక్షణలో భాగంగా కొబ్బరి చెట్టు ఎక్కు పరికరము ఉపయోగించి చెట్లు ఎక్కుటలో నైపుణ్యంపై పోటీలు నిర్వహించారు. బూడిద విజయ్, బూడిద సంజీవ కుమార్, బొక్కా శ్రీనివాసరావు (గంగలకుర్రు)లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి బహుమతులతో పాటు శిక్షణ ధృవీకరణ పత్రాలు, క్లైంబర్స్ను యువకులకు డాక్టర్ చలపతిరావు, సీడీబీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.కుమార్వేల్లు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో తెగుళ్ల విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి. గోవర్ధనరావు, శాస్త్రవేత్త బి.నీరజ, కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎ. అనూష, ఉద్యాన శాస్త్రవేత్త ఎ.కిరిటీ, ఏఈఓ పి.శశికళ, మాస్టర్ ట్రైనీలు పి. సోమశేఖర్ బాబు, ఇ.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు



# ప్రతీ పేదవాడు బాగుండాలన్నదే మా లక్ష్యం.

## మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్.

**సీతానగరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రతి పేదవాడు బాగుండాలనే ఉద్దేశంతోటే నవరత్నాలను అమలు చేస్తున్నామని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. మండలంలో క్రీడా వికాస కేంద్రం ప్రారంభోత్సవం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమాలకువిజయవాడ ఎంపీ కేసినేని నాని, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో అభివృద్ధి 1100 కోట్లు సంక్షేమం మరో పదకొండు వందల కోట్లుగానూ, ఇళ్ల స్థలాలు 20 వేల మందికి అందించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదని అన్నారు. దేశ చరిత్రలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాలకు అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని ప్రతిపక్షాలు కేవలం వారి సొంత లాభం కోసం మాత్రమే అధికారాన్ని వినియోగించుకున్నారని అన్నారు. ప్రతి పేదవాడు బాగుండాలన్నది జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి అయితే కేవలం తాను మాత్రమే అభివృద్ధి చెందితే చాలు అన్నది చంద్రబాబు అభివృద్ధి అని అన్నారు. బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించడమే లక్ష్యంగా గతంలో కంటే మరింత ఎక్కువమంది బీసీలకు సీట్లు ఇవ్వడం జరిగిందని, ఈరోజు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సీట్ల కేటాయింపులో కేవలం ఒకే వ్యక్తికి మాత్రమే మైనారిటీ అభ్యర్థికి సీటు కేటాయించారని అన్నారు. ఇటీవల పార్టీ పెట్టిన నాయకుడు తాను పార్టీ పెట్టింది కేవలం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడానికి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. కాపు సోదరులంతా ఆలోచన చేయాలని మీకు న్యాయం చేసింది ఎవరు మీ ఓట్లన్నీ హోల్సేల్గా అమ్మేయాలనుకున్నది ఎవరో గుర్తించాలని అన్నారు. జనసేన పార్టీ అధినేత 15శాతం సీట్లు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాబట్టి జనసేనకు వేసే ఓట్లు అన్ని పవన్ కళ్యాణ్ కు చెందవని అవన్నీ చంద్రబాబునాయుడుకే చెందుతాయని అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో మేము మంచి చేస్తేనే ఓట్లు వేయండని ఏ పొత్తులు అవసరం లేదని ప్రజలతోనే మాకు పొత్తు అని తెలిపిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రతిపక్షాలు అంతా కలిసి కూటమిగా ఏర్పడి చివరకు కుటుంబంలో చిచ్చు పెట్టి ఓట్లను చీల్చాలని దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లక్షలాదిమంది ఆత్మ గౌరవాన్ని పెంచిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి కావున రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా ఆలోచించి ఓట్లు వేయాలన్న అన్నారు. కేశినేని నాని మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహన్రావు రాజశేఖర్ రెడ్డి మధ్య ఒక విడదీయరాన్ని సంబంధం ఉందని ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జక్కంపూడి రాజాల మధ్య కూడా అదే కొనసాగుతున్న సందర్భంగా రాజానగరం నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఎన్నడు జరగలేనంత అభివృద్ధి ఒక రూరల్ నియోజకవర్గంలో జరుగుతుంటే ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రెండున్నర లక్షల కోట్ల రూపాయల సంక్షేమాన్ని ప్రజలకు అందజేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దని అందుకోసమే వైయస్సార్సీపీలో చేరటం జరిగిందని అన్నారు. జక్కంపూడి రామ్మోహన్రావు ప్రజల మనిషిని ఆయన ఎప్పటికీ జక్కంపూడి రాజా రూపంలో మన మధ్యనే ఉన్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని నిలబెట్టడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, జక్కంపూడి విజయలక్ష్మి ,జక్కంపూడి గణేష్ వైసీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని తొర్రేడు నుంచి బైక్ ర్యాలీగా సీతానగరం చేరుకున్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# నెహ్రూ కే టిడిపి టికెట్ ఖరార్..

## తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్ని అంటాయి

## జనసైనికులు నెహ్రూ టికెట్ పై హర్షం వ్యక్తం చేశారు

**గోకవరం, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త**

తెలుగుదేశం జనసేన పార్టీ అధినేతలు కలిసి పొత్తులో భాగంగా శనివారం నిర్ణయించిన టికెట్లలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు టికెట్ ఖరారు చేయడంతో. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు దేవి చౌక్ లో కనకదుర్గమ్మ వారికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తానా సెంటర్ సమీపంలో ఉన్న దివంగత నేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ.. నినాదాలు చేశారు. జనసైనికులు తెలుగు తమ్ముళ్లు కలిసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో జనసేన టిడిపి పార్టీలు పొత్తులో భాగంగా కలిసి పనిచేసే అత్యధిక మెజారిటీతో నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూని గెలిపించుకొని నియోజకవర్గం అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మంగ రౌతు రామకృష్ణ మాజీ జెడ్పిటిసి, పాలూరి బోసు బాబు, మాజీ సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునుపే భరత్, టౌన్ ప్రెసిడెంట్ పోసిన ప్రసాద్, మాజీ ఎంపిటిసి పులపర్తి బుజ్జి, నలమహారాజు, చీకట్ల రాజు, పాలాడి శ్రీను, మండిగ బాలాజీ, చిన్న బాలాజీ, గద్రెండి సన్యాసిరావు, జి భీమరాజు తదితరులు పాల్గొన్నారు.



# తోటకూర కుటుంబానికి పలువురు పరామర్శ

**గండేపల్లి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**

ఇటీవల తమ తల్లి తోటకూర నాగమణి మరణించిన విషయం విదితమే ఈ సందర్భంగా నివాళులు అర్పించి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ,పర్యావరణ మిత్ర గంగాధర్, టి.వి.వి.కుటుంబ సభ్యులను పరామర్శించిన సామర్లకోట మున్సిపల్ చైర్మన్ అరుణ కృష్ణమూర్తి, పి బి దేవం ఎం పి టి సి సభ్యుడు వై వి బి ప్రసాదరావు,ప్రముఖ వ్యాపార వేత్త చందువోలు సత్తి పండు, ఎం.వెంకట్రావు,వివిధఉపాధ్యాయ సంఘం నాయకులు నాగమణి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# చెరువులను కబ్జా చేస్తే ఊరుకోం

## - త్వరలో ఈ భూమిని గ్రామంలో పేదలకు పంచుతాం

## - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

**పితాపురం, పిబ్రవరి 24 ప్రభాతవార్త :**

పితాపురం మండలం చిత్రాడ గ్రామ పంచాయితీ ఇబిసి కాలని వద్ద మూడు ఎకరాల చెరువు భూమిని వైసీపీ నేతలు ఆక్రమించి కర్రలు వేశారు. కబ్జా చేయడం సరికాదని చెరువు భూములను ఆక్రమణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీపీఐ , వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘము , సీపీఐ నాయకత్వంలో ప్రజలతో చిత్రాడ చెరువు భూమును పరిశీలంచారు. అర్హత ఉండి కూడా



ఇల్లు లేని పేదలు అక్కడ కబ్జా చేసి కర్రలు వేసిన వాటిని తీసేశారు. సిపిఐ నాయకులు మధు , రామకృష్ణ నాయకత్వంలో భూములో ఉన్న తుప్పలను తొలగించి చదును చేశారు. ఈ సందర్భంగా మధు , రామకృష్ణ మాట్లాడుతూ త్వరలో జల్లి విల్సన్ , ఆవుల శేఖర్ నాయకత్వం లో ఇల్లు లేని పేదలకు భూ పోరాటం చేసి పాకలు వేస్తామని అన్నారు. అదే విధంగా పిడబ్ల్యుడి కాలవ పక్కన ఉన్న పాకలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 40 సంవత్సరాలుగా పేదలు ఇక్కడే జీవిస్తున్న పాలకులు న్యాయం చేయడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తగు న్యాయం చేయాలని, అర్హులైన పేదలందరికీ పట్టాలివ్వాలని సిపిఐ నాయకులు మధు, బికెఎంయూ జిల్లా ఉపాధ్యక్షులు సాకా రామకృష్ణలు కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి దేవి, పిట్టా భావాని యం.రామలక్ష్మి ,సంగం వినిత కీర్తన ,మానెపల్లి సరస్వతి, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

## :సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**



రాష్ట్రంలో పేద లందరికీ సొంతింటి కల నెరవేర్చడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.కాకినాడ సిటీ నియోజకవర్గ లబ్ధిదారులకు కొమరగిరిలో కేటాయించిన ఇళ్ళ స్థలాలు, అక్కడ జరుగుతున్న గృహనిర్మాణ ప్రగతిని వివరించేందుకు జగన్నాథపురం ప్రాంతానికి చెందిన 15,17,18 డివిజన్ల లబ్ధిదారులను శనివారం బస్సుల్లో తీసుకువెళ్ళి చూపించారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు, మాజీ మేయర్, వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న తదితరులు హాజరయ్యారు. ఇచ్చిన మాట ప్రకారం లబ్ధిదారులకు స్థలాలను కేటాయించి అక్కడ అన్నిరకాల మౌళిక సదుపాయాలను కల్పించి నిర్మిస్తున్న ఇళ్ళ ప్రగతిని ఎమ్మెల్యే ద్వారంపూడి ప్రజలకు వివరించారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. జగన్నాథపురం ప్రాంత లబ్ధిదారులకు ఇదే తరహాలో చొల్లంగి, పటవల ప్రాంతాల్లో ఇళ్ళనిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. సుమారు రెండువేల మంది లబ్ధిదారులు అక్కడకు వెళ్ళి ఇళ్ళు నిర్మాణం జరుగుతున్న తీరును, ప్రగతిని స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ గృహనిర్మాణ లక్ష్యాలను ఎమ్మెల్యే ద్వారంపూడి స్లైడ్స్ ద్వారా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిటీలోని 30వేల మంది లబ్ధిదారులకు 650 ఎకరాలను సేకరించి సకల మౌళిక సదుపాయాలు కల్పించి ఇళ్ళ నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ప్రధానంగా కొమరగిరి లేఅవుట్‌ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని సుమారు 350 ఎకరాల్లో 17వేల మందికి పట్టాలు ఇచ్చామని, దాదాపు 10వేల ఇళ్ళ నిర్మాణాలు చురుగ్గాసాగుతున్నాయన్నారు. సీఎం పాలనలో ఇళ్ళను కాకుండా ఊళ్ళను నిర్మిస్తోన్నారన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్క కుటుంబానికి సొంతింటికల సాకారం కావాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ ఇళ్ళ స్థలాలను మంజూరు చేశారన్నారు. కాకినాడ సిటీ లబ్ధిదారులకు నిర్మిస్తున్న కొమరగిరి లేఅవుట్‌లోని ఇళ్ళు పూర్తయితే ఆ ప్రాంతం మరో టౌన్‌షిప్‌గా అవతరిచబోతుందని చెప్పారు. ప్రజలు ఉత్సాహంగా ముందుకు వచ్చి ఇళ్ళను నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, గృహనిర్మాణశాఖ డిఈ సత్యనారాయణరెడ్డి, మెప్మా సీఎంఎం దేగల వెంకటరాజు, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, పలువురు మాజీ కార్పొరేటర్లు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దైవజనులు జగనన్న ను మరోసారి సిఎం అయ్యేవరకు ప్రార్ధించాలి

## -పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో

## వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం

**గండేపల్లి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గండేపల్లి లో గుడ్ షెఫర్డ్ కంఫేషన్ మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ చాట్ల సుదర్శన్ సామ్యూల్, గాబ్రియల్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పాస్టర్ల ఫెలోషిప్ ఆత్మీయ సమావేశం గండేపల్లి లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ దైవజనులు జగనన్న మరోసారి సిఎం అయ్యేవరకు ప్రార్ధించాలని. తనను జగ్గంపేట నుండి ఎమ్మెల్యే గా గెలిపించి హ్యాట్రిక్ సాధించాలన్నారు. యేసు ప్రభుయొక్క వాక్యాలు, ప్రార్ధనలు తనకెంతో ఇష్టమని, బాల్యం నుండి చర్చిలకు వెళ్లి ప్రార్ధన చేసేవాడినని, తన కుమారుడికి మొదటి పేరు ప్రభువు గా నామకరణ చేశానని,తన బామ్మర్ది పేరు రాంజీ అని, రాంజీ అకాల మృతి చెందడంతో తన కుమారుడి పేరు రాంజీగా మార్చడం జరిగిందన్నారు. వైయస్సార్ ప్రభుత్వంలో దైవ సేవకులు అయిన పాస్టర్లను గుర్తించి వారికి ప్రతి నెల గౌరవ వేతనం ఇవ్వటం జరుగుతుందని, తనకు అనారోగ్యం వచ్చినప్పుడు పాస్టర్లు అందరూ వచ్చి తనకు ఎన్నో ప్రార్ధనలు చేశారని అందువల్లనే పాస్టర్లకు తిరిగి సేవ చేయాలని ఉద్దేశంతో మీ ముందుకు వచ్చాను అన్నారు. నేను మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు మీరు చేసిన ప్రార్ధనలు ఫలించి నాకు విజయం వరించిందన్నారు. అనంతరం ఈ సభలో పాస్టర్ సుదర్శన్ సామ్యూల్ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో 600 మంది పాస్టర్ల ఉన్నారని, గుడ్ షెఫర్డ్ మినిస్ట్రీ ద్వారా ఏజెన్సీలో 150 బోర్లు కొట్టించానని, అదేవిధంగా గండేపల్లి, గోపాలపురం గ్రామాల్లో సుమారు యాభై లక్షల రూపాయలతో బోర్లు కొట్టించి వాటర్ ట్యాంకులు నిర్మించానన్నారు. మరియు పేదవారికి గ్రహణం మొర్రి ఉన్నవారికి ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్లు చేయించానని, వికలాంగులకు ట్రై సైకిల్లు, వితంతువులకు, కుష్టు వ్యాధిగ్రస్తులకు అనేక రకాల సేవలు అందిస్తున్నానని తెలిపారు. మూడు సంవత్సరాల నుండి ప్రతి నెలా 50 మంది దైవ సేవకులకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తోటరాంజీ, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, పరిమి వెంకటేశ్వరరావు, ఓబిన్ని వీరబాబు, కుంచే చినబాబు, తాళ్లూరి మధు కుమార్, మద్దిపట్ల రామకృష్ణ, సానిపిని తారకం, జాన్ వెస్లీ, బేకరీ బాబు, దైవ సేవకులు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# బత్తుల విజయానికి ఉమ్మడి కార్యాచరణతో సమిష్టిగా కృషి చేద్దాం

## -బొడ్డు వెంకటరమణ చౌదరి

## -రాజానగరం నియోజకవర్గంలో జనసేన,టిడిపి శ్రేణుల సంబరాలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**



కలిసి సాగుదాం, విజయాన్ని సాదిద్దాం.జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి లక్ష్యం వైసిపిని గద్దె దించడం, ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం. జనసేన, తెలుగుదేశం శ్రేణులు ఐకమత్యంతో, ప్రణాళికతో భారీ మెజారిటీతో గెలిచే విధంగా ముందుకు సాగుదాం అని ముక్తకంఠంతో నినదించారు.జనసేన, తెలుగుదేశం పార్టీల పొత్తులో భాగంగా మొదటి అభ్యర్థుల లిస్టును తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించిన సందర్భంగా రాజానగరం అసెంబ్లీ స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయిస్తూ బత్తుల బలరామకృష్ణ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ ప్రకటించిన శుభసందర్భంగా జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ . కోరుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను, కార్యకర్తలను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇరు నేతలు ఉమ్మడి ప్రణాళికతో, ఉమ్మడి మేనిఫెస్టో తో, ప్రణాళిక బద్ధంగా కార్యచరణను రూపుదిద్దుకుని రానున్న ఎన్నికల కోసం ముందుకు సాగుదామని ఇరు నేతలు మాట్లాడుకోవడం రాజానగరం నియోజకవర్గంలో బత్తుల బలరామకృష్ణ విజయానికి సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో ముగిసిన ఆదిత్

## -2024 మేనేజ్మెంట్ ఫెస్ట్

**గండేపల్లి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**

ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో ‘ ఆదిత్ 2024 మేనేజ్మెంట్ పేస్ట్ ఘనంగా ముగిసిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం గత రెండురోజులుగా ఫిబ్రవరి 23మరియు 24 తేదీలలో నిర్వహించామని ఈ పేస్ట్ పాల్గొనడానికి దేశం నలుమూలల నుండి విద్యార్థులు విచ్చేసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రెండవ రోజున ఫిబ్రవరి -24 తేదీన హైద్రాబాద్ నకు చెందిన ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్ అనురాగ్ కులకర్ణి విచ్చేసి పాల్గొన్నారు .ఈ పేస్ట్ ముగింపు సభలో మాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలు గా అనురాగ్ కులకర్ణి ఎంపిక చేసారని ఎంపిక అయిన వారికీ నగదు బహుమతులు ప్రశంస పత్రములను అందించామని వివరిస్తూ, విద్యార్థులు ఎంచుకొని మార్గాలలో త్వరిత గతిన చేరుకోవడానికి ఎటువంటి మేనేజ్మెంట్ పేస్ట్ లో ప్రత్యక్షంగా పాల్గొనపుడు మాత్రమే ఉన్నత శిఖరాలను త్వరిత గతిన చేరుకోవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యారులు చదువులలో సమానంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ఉత్తమ పౌరులుగా రాణించవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రినిసియల్ శ్రీమతి విజయ భార్గవి కళాశాల మేనేజ్మెంట్ విభాగాదిపతి యమ .గోవెర్ధన్ రెడ్డి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు .



# స్థానికులకే ఎమ్మెల్యే టికెట్ ను కేటాయించాలి..

## అభ్యర్థి ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు..

**అంబాజీపేట,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త..**

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? 2019లో జరిగిన పరాభవం నుండి గట్టెక్కెందుకు ప్రణాళికల సిద్ధం చేసుకుంటున్న తెలుగు తమ్ముళ్లకు అభ్యర్థి ప్రకటన శరాఘాతమైంది. టిడిపి, జనసేన పార్టీల పొత్తులో భాగంగా పి.గన్నవరం నియోజవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సరిపెల్ల రాజేష్ కుమార్ (మహాసేన రాజేష్) ను ప్రకటించడంతో టీడీపీ శ్రేణులు ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. దాదాపు ఐదేళ్లుగా పార్టీకి నియోజవర్గంలో ఇన్చార్జి లేకపోయినా పార్టీని అన్ని విధాలా అభివృద్ధి చేశామని, అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధం చేసుకుంటున్న సమయంలో స్థానికేతురుడుని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశకు గురిచేసింది. వివాదాస్పదుడిగా పేరొందిన మహాసేన రాజేష్ ను తక్షణమే మార్చాలని టిడిపి అధిష్టానంను డిమాండ్ చేశారు. పి.గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని మూసివేసి మండల శాఖ అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. పి.గన్నవరంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు స్వగృహం వద్ద పార్టీ శ్రేణులు సమావేశమయ్యారు. అలాగే అంబాజీపేటలో వెంకటరాజు ఆయిల్ మిల్ ఆవరణలో మండల పార్టీ శ్రేణులు సమావేశమై మహాసేన రాజేష్ అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎవరిని అడిగి ఎమ్మెల్యే అభ్యర్థిని ఎంపిక చేశారని, 40 ఏళ్ళుగా పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన తమను ఏమాత్రం సంప్రదించకుండా పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను చేపట్టేందుకు తమ అవసరం ఉంటుందని, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపికలో తమరు ఎందుకు సంప్రదించడం లేదని నిలదీశారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన మహాసేన రాజేష్ ను తప్పించి స్థానికేతరుడైన మరో అభ్యర్థికి అవకాశం కల్పించాలని, లేకుంటే పార్టీ నిర్ణయాన్ని అంగీకరించబోమన్నారు. ఈ సందర్భంగా పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ పార్టీ నాయకులు,కార్యకర్తలు నిర్ణయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, ఈనెల 28 తర్వాత టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో ముఖాముఖి చర్చించేలా పార్టీ పెద్దలతో మాట్లాడతానన్నారు. అంతవరకు పార్టీ శ్రేణులు సమన్వయం పాటించాలని కోరారు. ఈ సమావేశాల్లో నియోజవర్గ టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జివి పూర్ణచంద్ సాహితీ స్వర్ణోత్సవం

## విజయవాడలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

విజయకుమార్ ఘంటా/ విజయవాడ


డాక్టర్ జీవీ పూర్ణచంద్

ప్రపంచవ్యాప్తంగా తెలుగు విశిష్టతను నిలిపే దిశలో, భాషా పరిరక్షణ ఉద్యమంలోను కీలకంగా వ్యవహరిస్తున్న శక్తిలాంటి వ్యక్తి జీవీ పూర్ణచంద్, ఇప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో అయిదు పర్యాయాలు ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించిన ఘనత ఆయనది. వ్యక్తిత్వ వికాసం, పాత్రికేయంతో పాటుగా ఆయుర్వేద వైద్యంలో ఆయన పట్టభద్రుడు, చిత్రకారుడు, తెలుగు భాషా మూలాల్ని తవ్వి తీసిన భాషోద్యమ ప్రముఖుడు, మన ఆహార సంస్కృతి గురించి అనేక విశేషాలన్ని వెలుగులోకి తీసుకుని వచ్చిన సత్యాన్వేషకుడు. తెలుగు వారి ఆహారచరిత్ర రాసిన తొలి గ్రంథకర్త, ఐదు పర్యాయాలు ప్రపంచ తెలుగు మహాసబల భాధ్యతలను, మద్దతుగా ఎందరో సహకారులు అండగా నిలిచినా ఒంటి భూజంపై మోసిన ఘనుడు, తెలుగునాట ప్రపంచ తెలుగు మహాసభలో కాదు, ఎన్నో భాషోద్యమ కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను, తెలుగు ఉనికి కాపాడుతున్న విదేశాల్లోను పూర్ణచంద్ పేరు తెలియని వారు లేరు. భిన్నమైన శైలిలో సృజనాత్మక రచనలు గణనీయంగా ఆయన చేసారు. 3000కు పైగా రచనలు చేసారు. రెడియో నాటికలతో పాటు. విమర్శనా వ్యాసాలు, పరిశోధనా వ్యాసాలు, జీవిత చరిత్రలు కుడా రాసారు. వైద్య విద్యార్థిగా ఉన్నప్పుడే 1979-82 వారపత్రికలో కాలమిస్టుగా. వారధి పక్షపత్రిక సంపాదుకుడిగా వ్యవహరించారు. పరిశోధనా వ్యాస సంకలనాలు, పాలన భాషగా తెలుగు ఔచిత్యంపై అక్షర ఉద్యమం. తెలుగుభాషా పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించారు. కళారత్నతో పాటు ఎన్నో ప్రభుత్వ పురస్కారాలు ఆయన అందుకున్నారు, ప్రపంచ తెలుగు రచయితల సంఘం, ఏపీ తెలుగురచయితల సంఘం, కృష్ణా జిల్లా తెలుగు రచయితల సంఘానికి ఆయన ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈ నెల25వ తేదిన పూర్ణచంద్ సాహితీ స్వర్ణోత్సవ కార్యక్రమం విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో ఈ నెల 25వ తేదీ సాయంత్రం జరుగుతుంది. ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# సద్యోముక్తితో భక్తులు పునీతం: శివరాత్రికి శ్రీకారం

## త్రిశూల స్నానంతో స్వర్ణముఖి కళ కళ పండగలు సంప్రదాయాలకు నిలయాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ప్రతి ఒక ఉత్సవం మన పండగలకు నిలయంగా ఉన్నాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. వాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్సవం, చక్రస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది.

**సువర్ణముఖి నదిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు:**


సద్యోముక్తి ఉత్సవం త్రిశూలస్నానంలో పాల్గొన్న ఎంఎల్ఏ, చైర్మన్ తదితరులు

ఐదేళ్లుగా తాము త్రిశూల స్నానంలో పాల్గొంటున్నానని అయితే ఏ ఏడాది కాఏడాది మార్పులతో నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెండేళ్లుగా యువకుడైన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో ఆలయాలకు కొత్త కళ తెప్పించారని అలాగే ఉత్సవాలు భావి తరాలకు అర్థమయ్యే విధంగా తీర్చి దిద్ది అధికారులను పరుగులు తీయించి ఏర్పాట్లు చేసారని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి అన్నారు.

**సంప్రదాయ బద్ధంగా సద్యోముక్తి వ్రతం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా సద్యోముక్తి వ్రతం ఆచరించటం ఆనవాయితి. ఈ ఏడాది ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందడి చోటు చేసుకుంది. శనివారం త్రిశూల స్నానంతో ఈ హడావిడి చోటు చేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఉత్స గతానుభవాలతో ఈ ఏడాది ఆలయ ఇంజనీరింగ్ అధికారులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు సువర్ణముఖి నదిలో చక్కటి ఏర్పాట్లు చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శాశ్వతచలము ఏర్పాటు చేశారు. అలాగే వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా చలువపందిళ్ళు వేయించారు. ఏర్పా ట్లను ఆలయ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డి వారి సిబ్బంది పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు తో టెంపుల్ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు ఏకే ధనపాల్, సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి ఇన్స్‌పెక్టర్స్ సుదర్శనం, హరియాదవ్, నాగభూషణం, వేదపండితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ, ఆలయ అర్చకులు స్వామినాధన్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.


కుప్పం సభలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# హామీలతో మోసగించిన చంద్రబాబు

## రాష్ట్ర అటవీ,గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## బాబు చేయని అభివృద్ధి మేం చేస్తున్నాం..కుప్పంలో పాలారు ప్రాజెక్టుకు సిఎం జగన్ శంకుస్థాపన

## 3కోట్లతో గాండ్ల కమ్యూనిటీ భవనం నిర్మిస్తాం.. భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి

**కుప్పం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** 2014 ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఆరువందలకు పైగా హామీలతో రైతులు, మహిళలు, యువతకు మోసం చేశాడని రాష్ట్ర అటవీ, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కుప్పంలో గాండ్ల కమ్యూనిటీ భవన నిర్మాణంకు మంత్రి పెద్దిరెడ్డి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రాంత రైతుల చిరకాల వాంఛ అయిన పాలారు ప్రాజెక్టుకు క్లియరెన్స్ వచ్చిందని కుప్పం పర్యటనలో ప్రాజెక్టు నిర్మాణంకు సిఎం జగన్ శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. హంద్రీ-నీవా కాలువల ద్వారా నీళ్లు వస్తుండడంతోనే ప్రారంభానికి సిఎం జగన్ వస్తున్నారని తప్పుడు కథనాలు రాయరాదని ఓ పత్రికకు (వార్తకాదు) చురకలు అంటించారు. చంద్రబాబు హయాంలో రెండు లక్షల కాంట్రాక్టు ఉద్యోగుల్ని తొలగించారన్నారు. అదే వైఎస్సార్సీ పాలనలో ఏకంగా 3లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు. సచివాలయాల్లో 1.28లక్షలు, వైద్యఆరోగ్య శాఖలో 53వేల ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. కుప్పంలో చంద్రబాబు చేయని అభివృద్ధి తాము పట్టుదలతో చేస్తున్నామన్నారు. రెస్కోచైర్మెన్ సెంధిల్ ద్వారా ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించాలని భరత్ గెలుపు బాధ్యత సెంధిల్‌దేనన్నారు. గా ండ్ల కమ్యూనిటీ భవనంను సెంధిల్ పట్టుబట్టి సాధించారన్నారు. భవన నిర్మాణం కోసం 3కోట్లు మంజూరు చేస్తామన్నారు. త్వరగా భవన నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామన్నారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ రానున్న యజ్ఞంలో మరలా జగన్‌ను సిఎం చేయాలని కోరారు. ప్రజల కోసం పోరాడే భరత్, ఎంపి రెడ్డెప్పలను గెలిపించాలన్నారు. సిఎం జగన్ ప్రతి కులాన్ని తన కులం అంటున్నారన్నారు. ఎన్టీఆర్‌కు వెను్నపోటు పొడిచిన చంద్రబాబుకు 35 ఏళ్లుగా కుప్పం ప్రజలు గెలిపిస్తున్నారని ఆయన ఏం చేశారని ప్రశ్నించారు. పేదల హృదయాలను సిఎం జగన్ మార్చారని మరోమారు జగన్‌ను ఆశీర్వదించాలని పాదాభివందనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఎంపి రెడ్డెప్ప, రాష్ట్ర గాండ్ల కార్పోరేషన్ చైర్మెన్ భవాని, గాండ్లకుల పీఠాధిపతి స్వామి శ్రీ వీరభద్ర చెన్నమల స్వామి, ఎమ్మెల్సీ భరత్, రెస్కో చైర్మెన్ సెంధిల్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ డా॥ సుధీర్, ఎంసి చైర్మెన్ విద్యాసాగర్, వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ చైర్మెన్ వనిత శ్రీను, పరిశీలకుడు రెడ్డెప్ప, రాష్ట్ర నేత కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు రెస్కో చైర్మెన్ సెంధిల్‌కుమార్ అధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్సార్సీలో చేరారు.

# ఎన్నికల్లో వలంటీర్లే ప్రధాన పాత్ర: అభినందన సభలో పవిత్రారెడ్డి



వలంటీర్ల అవార్డు ఉత్సవంలో పాల్గొన్న వైకాపా నాయకురాలు పవిత్రారెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాబోవు ఎన్నికల్లో వాలంటీర్లే రథసారధులని, ఎన్నికల్లో మీదే ప్రధాన పాత్ర అని మీరే ప్రభుత్వాన్ని గెలిపించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ వైకాపా నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆమె శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్ల అవార్డుల పంపిణి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సభకు ఎంపిడిఓ రఫీఖాన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బియ్యపు పవిత్రారెడ్డి, ఆర్‌టిసి వైస్ చైర్మెన్ మిద్దెల హరి హాజరయ్యారు. ప్రభుత్వం వాలంటీర్ల సేవలను ప్రశంసిస్తూ సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను అందించాలని ఆదేశించింది. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తిలో వాలంటీర్లకు అభినందన సభను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పవిత్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు రెండు కళ్ళు అన్నారు. ఈ నూతన వ్యవస్థను తెచ్చిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే అన్నారు. వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చిన సందర్భంగా కొందరు అవహేళన చేసారు. అయితే ఆవ్యవస్తే కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించిసేవలందించారని పవిత్రారెడ్డి ప్రసంశించారు. **సంక్షేమ పథకాలను సకాలంలో అందజేస్తున్నది వాలంటీర్లే:** నేడు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలకు సకాలంలో అందిస్తున్నది వాలంటీర్లే అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కరోనా చుట్టుముట్టినపుడు భయపడకుండా సేవలందించింది వాలంటీర్లే అన్నారు. నేడు ప్రతి సంక్షేమ పథకాన్ని ముఖ్యంగా 1వ తేది సూర్యూడు పొడవకముందే అవ్వాతాతలకు పెన్షన్లు అందిస్తున్నది వాలంటీర్లే అన్నారు. ఇక నవరత్నాల పథకాలను అమలు చేయటంలో వారి సేవలు అభినందనీయం. సచివాలయాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించటమే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధను తప్పిస్తున్నది కూడా వాలంటీర్ల వ్యవస్తే అని పవిత్రరెడ్డి వివరించారు. ఇంతటి మహోన్నత వ్యవస్థకు రాబోవు రోజుల్లో జగనన్న అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వాటిని ఉపయోగించుకుంటూ రాబోవు ఎన్నికల్లో మళ్ళీ జగనన్న ప్రభుత్వం రావటానికి కృషి చేయాలన్నారు. కరోనా సమయంలో జగనన్న ప్రవేశ పెట్టిన వాలంటీర్ల వ్యవస్థను ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించటం గమనిస్తే ఈ వ్యవస్థ ప్రాధాన్యత అర్థమౌతుందన్నారు.

ఈ కార్యక్రమాల్లో వయ్యాల కృష్ణారెడ్డి, మావిళ్ళపల్లి వెంకటేష్, ఈశ్వరరెడ్డి, రవీంద్రరెడ్డి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొత్తును ఆహ్వానించాం..అభ్యర్థిని అంగీకరించలేకపోతున్నాం

## పి.గన్నవరం టీడీపీ అభ్యర్థి నిర్ణయంపై జనసైనికులు ఆగ్రహం..

**అంబాజీపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** అభివృద్ధికి ఆటంకంగా మారిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఏర్పడిన అనివార్య పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం, జనసేనపార్టీల ఉమ్మడి పొత్తును ఆహ్వానించామని, పొత్తులో భాగంగా పి.గన్నవరం నియోజకవర్గంనకు ప్రకటించిన టీడీపీ అభ్యర్థిని అంగీకరించలేకపోతున్నామని జనసేనపార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వేంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికలకు టీడీపీ, జేఎస్పీ ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనతో పి.గన్నవరం నియోజకవర్గంలో జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ అభ్యర్థిగా స్థానికేతురుడైన సరిపెళ్ళ రాజేష్‌కుమార్ (మహాసేన రాజేష్)ను ప్రకటించడంతో జనసైనికుల అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా పి.గన్నవరంలోని జనసేన పార్టీ ఎన్నికల కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విషయంలో పున: పరిశీలించుకోవాలని, లేకుంటే జనసేన పార్టీకే టికెట్‌ను కేటాయించాలన్నారు. వివాదాస్పదుడుగా పేరొందిన రాజేష్‌కుమార్‌ను నియోజకవర్గంలో త్రిప్పుతూ ఓటు అడిగే పరిస్థితి లేదన్నారు. కులాల కురుక్షేత్రంగా మారిన కోనసీమలో మరో కులాల కుంపటి పెట్టద్దని, సౌమ్యుడైన జనసేనపార్టీ ఇన్‌ఛార్జి గిడ్డి సత్యనారాయణనే ఉమ్మడి అభ్యర్థిగా పెట్టాలని కోరారు. దాదాపు నాలుగున్నరేళ్ళగా పార్టీకి ఇన్‌ఛార్జి లేకపోయినా పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సహకారంతో 1 ఎంపీపీ, 17 ఎంపీటీసీలు, 14 గ్రామ సర్పంచ్‌లు, 26 ఉప సర్పంచ్‌లు, 220 వార్డు మెంబర్లను గెలుపించుకున్నామని, పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచామని వెంకటేశ్వరరావు తెలిపారు. ఇంతటి ఘనకార్యాన్ని సాధించిన నియోజకవర్గ జనసైనికులను జనసేనాని పవన్‌కల్యాణ్ అభినందించారన్నారు. పొత్తులో బాగంగా తప్పదనుకుంటే మంచి అభ్యర్థిని నిలిపేందుకు టీడీపీ, జేఎస్పీలు పునరాలోచన చేయాలని కోరారు. లేకుంటే రాజకీమ భవిష్యత్ నిర్ణయాన్ని త్వరలోనే వెల్లడిచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట, మామిడికుదురు మండలశాఖల అద్యక్షులు దొమ్మేటి సాయికృష్ణ, జాలెం శ్రీనివాసరాజా, ఎంపీపీ గనిశెట్టినాగలక్ష్మి, యడ్లపల్లి ఏసు, కంకిపాటి నరసింహారావు, పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


శనివారం పి.గన్నవరంలో మీడియాతో మాట్లాడుతున్న జనసైనికులు

# మార్చిలో అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలు

## 2024-25 సంవత్సరానికి 117 కోట్లుతో బడ్జెట్ ఆమోదం, ఉగ్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్‌సెల్ ఏర్పాటు: ఆలయ ఛైర్మన్, ఈఓల వెల్లడి


పాలకమండలి సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు

**కాణిపాకం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మార్చి మొదటి వారంలో ప్రారంభోత్సవాలు చేసి భక్తులు అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలి తీర్మానించినట్లు ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. శనివారం పాలక మండలి ఛైర్మన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో పాలక మండలి సమావేశం జరిగింది. ఈసందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంభందించి బడ్జెట్ ప్రతిపాదనలు ఆమోదిండచడంతో పాటు ఆలయ అభివృద్ధికి సంభందించి పలు అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. ఈసందర్భంగా దేవస్థానంలో వినాయకసదన్ అదనపు గదులు, నూతన లడ్డూపోటు, వివిధ ప్రాంతాల్లో ఆర్చిలు, ప్రహరి గోడలు నిర్మాణం పూర్తయినందున ఎన్నికల నోటిఫికేషన్ ముందుగానే మార్చి మొదటివారంలో ప్రారంభోత్సవం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలిలో నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంభందించి 117 కోట్లుతో తయారు చేసిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదిస్తూ పాలకమండలి తీర్మానించినట్లు తెలిపారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేవస్థానంకు 93 కోట్లు రూపాయలు ఆదాయం రాగా 91 కోట్లు రూపాయలు ఖర్చు చేసినట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. అలాగే ఈనెల 14న పలు లీజు హక్కులకు సంభందించి దేవస్థానం నిర్వహించిన టెండర్లుపై చర్చించి ఆమోదించినట్లు తెలిపారు. అలాగే రానున్న వేసవి సెలవుల్లో భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని పాలకమండలి నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా చలువపందిళ్ళు, కూలైన్లును ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దేవస్థానం వద్ద క్యూకాంప్లెక్స్ నిర్మాణానికి కమీషనర్ కార్యాలయంలో టెండర్లు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. దేవస్థానంలో పనిచేసే ఉద్యోగులు, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్, దినసరి కూలీలకు ప్రభుత్వ నిబంధనల మేరకు జీతభత్యాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్ సెల్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు పలు అంశాలకు సంభందించి చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు గోపి, కాంతమ్మ, సుబ్బలక్ష్మమ్మ, జయశ్రీ, వెంకట రమణమ్మ, సుశీల, రామసుబ్బమ్మ, ప్రతిమ, ఎక్స్ అఫిషియో సభ్యులు సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు ఎస్వీ, కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# 10 కేజీల గంజాయి స్వాధీనం: నలుగురు అరెస్టు

**చిత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** చిత్తూరు టూ టౌన్ పోలీసులు శనివారం అక్రమగంజాయి సరఫరా చేసే ఓ ముఠాను పట్టుకొని వారి నుండి 4.5లక్షల రూపాయల విలువైన 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం చిత్తూరు డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, తనతో పాటు ఎస్‌బిడిఎస్పీ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో చిత్తూరు టూటౌన్ సి.ఐ ఉలసయ్య, నగర శివారు ప్రాంతంలో దాడులు నిర్వహించగా ఈ దాడుల్లో చిత్తూరు సంతపేట ఓల్డ్ బ్రహ్మణవీధికి చెందిన జె.తులసీరామ్(26)' ఐరాల మండ లంమద్దిపట్ల పల్లికి చెందిన జె.చరణ్‌కు మార్(22), తవణంపల్లిమండలం గాజులపల్లికి చెందిన ఎం.మాధవ (22), చిత్తూరు తెనెబండకు చెందిన కణ్ణ(36)లను పట్టుకొని వారి నుండి 4.5 లక్షల రూపాయల విలువైన 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులోమొదటి నిందితుడైన చిత్తూరుకు చెందిన పాండ్యా తప్పించుకుని పారిపోయాడన్నారు. చిత్తూరుకు చెందిన పాండ్యా విశాఖపట్నం నుండి అక్రమంగా గంజాయిని కొనుగోలు చేసి జె.తులసీరామ్, జె.చరణ్‌కుమార్, ఎం.మాధవ, కణ్ణల ద్వారా చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు ఎక్కువ ధరలకు అమ్మేవారన్నారు. వీరు చిత్తూరుపరిసరాల్లో ఎక్కువ కాలంగా రహస్యంగా గంజాయి విక్రయిస్తున్నారన్నారు.

నిందితులను అరెస్టు చేసి వారి నుండి 10 కేజీల గంజాయితో పాటు ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారన్నారు.


10 కేజీల గంజాయి పట్టుకొని నలుగురు నిందితులను అరెస్టు చేసిన టుటౌన్ పోలీసులు

# ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి

## రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు వినతి పత్రం అందచేసిన విఆర్‌ఓ సంఘం నేతలు

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులను అర్హులైన విఆర్‌ఓలతో అడ్‌హాక్ ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని, గ్రేడ్2 విఆర్‌ఓలకు ప్రొబెషన్ డిక్లేర్ చేసే విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నేతలు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును కోరారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం 2024రాష్ట్ర డైరీని మంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు లు మంత్రితో మాట్లాడుతూ సర్వేఎగా ంలో ఫెయిలయిన గ్రేడ్2 విఆర్‌ఓలకు, ప్రొబేషన్ డిక్లేర్ చేసేవిషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాల లక్ష్మీనారాయణ, వాడ్రేవు ప్రసన్న, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం బాపూజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలపై రాష్ట్రపతికి ఫిర్యాదు

## ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్సీ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ శనివారం రాష్ట్రపతికి లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. మరో యాభై రోజుల్లో ఎన్నికలు రానున్న తరుణంలో వైకాపా పార్టీ ప్రభుత్వ ప్రేరేపిత దాడులకు పాల్పడుతోందని తద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా మాట్లాడే ప్రజలపై కూడా దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ దాడులన్నీ ప్రభుత్వ ప్రోత్సాహంతోనే జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై వైఎస్సార్సీ గూండాలు దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 18న సిఎం జగన్ రాప్తాడు సభలో ఓ పత్రిక ఫోటోగ్రాఫర్‌పై విచక్షణారహితంగా వైకాపా గూండాలు దాడి చేశారని లేఖలో పేర్కొన్నారు. అలాగే ఈనెల 20వతేది కర్నూలు ఓ పత్రిక కార్యాలయంకు దాడులకు తెగబడ్డారన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభం లాంటిదని అలాంటి మీడియాపైనే దాడులకు తెగబడడం దారుణమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ లేఖలో కోరారు.



# వైఎస్సార్సీకి షాకిచ్చిన 'సిమ్స్' భరత్‌రెడ్డి దంపతులు

## అనుచరులతో లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిక

**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార వైకాపాకు గుంటూరు జిల్లాలో భారీ షాక్ తగిలింది..గుంటూరుకు చెందిన సిమ్స్ విద్యాస్థంస్థల డైరెక్టర్ భీమనాథం భరత్‌రెడ్డి, కరస్పాండెంట్ శిరీష శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో భరత్‌రెడ్డి ఆయన సతీమణి శిరీషలకు లోకేష్ పసుపుకండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.. వైకాపా, కాంగ్రెస్ పార్టీల్లో వివిధ పదవుల్లో ఉన్న వారి అనుచరులు కూడ లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు..ఆయన అనుచరులు శంకర్‌రెడ్డి, సిద్దార్థ అరవింద్, ఫోయబ్, దినేష్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, హారీష్‌రెడ్డి, మన్సూర్, మన్సూర్ గయాజ్, బేగ్, కృష్ణ, బుజ్జి, వెంకటేశ్వరరావు, నరేష్, వెంకటేశ్వరరావు, బాలయ్య, సుబ్బారావుతోపాటు పలువురు పార్టీలో చేరారు.

# చంద్రబాబును కలిసిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు

## తిరస్కార పత్రం జగ్గూభాయ్ రిపోర్ట్‌కార్డ్ 2019-2024 కరపత్రం విడుదల, -టిడిపికే మత మద్దతు అని నేతల స్పష్టీకరణ



**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికే తమ సంపూర్ణ మద్దతని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నేతలు స్పష్టం చేశారు. ముస్లింపలై దమనకాండను సాగించిన వైకాపా ప్రభుత్వానికి ఎన్నికల్లో బుద్ధిచెబుతామన్నారు. ఉండవల్లిలో శనివారం టిడిపి జాతీయఅధ్యక్షుడు చంద్రబాబు ను కలిసి తిరస్కార పత్రం జగ్గూభాయ్ రిపోర్ట్ కార్డ్ 2019-2024 కరపత్రాన్ని ఆవిష్కరింపజేశారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన ఫారూఖ్ షిబ్లీకి చంద్రబాబు ఈసంరద్భంగా శుభా కాంక్షలుతెలిపారు. 49 నియోజకవర్గాల్లోని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యుల సమావేశంలో టిడిపికి మద్దతు ప్రకటించాలని నిర్ణయించామని నేతలు వివరించారు.

టిడిపి విజయానికి తమవంతు కృషిచేసానతమని తెలిపారు. ముస్లింల హక్కుల కోసం పోరాడుతున్న తమపై అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి-జనసేన ప్రభుత్వం రాగానే ముస్లింలకు వైకాపా ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని, ముస్లింల అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉందని చంద్రబాబు అన్నారు. ముస్లింలపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామన్నారు.

# 'జనసేన' ప్రచార రథాలను ప్రారంభించిన నాగబాబు



**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున ప్రచారం నిర్వహించేందుకు ఎన్నారై కట్టే ఉదయభాస్కర్ సమకూర్చిన ప్రచార రథాలను శనివారం పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ప్రారంభించారు. ఇక్కడి మంగళగిరి జనసే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు.. ఈసందర్భంగఆద కొట్టే ఉదయ్‌భాస్కర్‌ను నాగబాబు అభినందించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేస్తూ, వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమి విజయానికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉదయ్‌భాస్కర్ సోదరుడు కొట్టే వెంకట్రావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి హక్కుల సాధనకు 13 కోట్ల మంది ఏకమవ్వాలి

## ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం ఫౌండర్ చలసాని శ్రీనివాస్




శనివారం హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం ఫౌండర్ చలసాని, మాజీ సిబిఐ జెడి వివి లక్ష్మీనారాయణ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తెలుగుజాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం తెలుగుజాతి మొత్తం ఉమ్మడిగా పోరాడాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం ఫౌండర్ చలసాని శ్రీనివాస్, జైభారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సిబిఐ జెడి వివి లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. చలసాని మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు, పెట్రోలియంలో 5 శాతం వాటా, సింగరేణి గనుల వంటి అంశాలపై తెలుగుజాతి ఒక్కటిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణాగోదావరి బేసిన్‌లో ఇటీవలే ముడిచమురు ఉత్పత్తి మొదలైందని స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం 50శాతం వాటా రాష్ట్రాలకు రావాలన్నారు. విశాఖ ఉక్కు, సింగరేణి భూగర్భ గనులకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉండాలన్న విషయంపై ఉమ్మడిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా తెలంగాణకి కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, ఖమ్మం బయ్యారం ఫ్యాక్టరీ ఇవన్నీ అమలుచేయలేదని రెండు రాష్ట్రాల కోసం తాము పోరాటం చేస్తామన్నారు. ఒయు లా కాలేజీ మాజీడీన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతున్నదని తెలంగాణ రాష్ట్రం విడిపోయింది దీనికోసమేనా అని ఆవేదన వ్యక్తం చేశారు.

# నాటి రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన ఈశ్వరీబాయి

## 33వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఈశ్వరీబాయి 33వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో డా. గీతారెడ్డి, మంత్రులు జూపల్లి, పొన్నం, పొంగులేటి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ప్రస్తుతం రాజకీయాల్లో మహిళలు రావాలంటేనే సంకోచిస్తున్నారని, కాని నాడు రాజకీయాల్లోకి వచ్చిన ఈశ్వరీబాయి తనదైన ముద్ర వేశారని ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. ఆమె ఒకవైపు రాజకీయాల్లో రాణిస్తూనే, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. అలాగే మరొకవైపు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని గీతారెడ్డిని డాక్టర్ చదివించడానికి ఎంతో శ్రమించారని ప్రశంసించారు. భాషా సాంస్కృతిక శాఖ, ఈశ్వరీ బాయి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రవీంద్ర భారతిలో జరిగిన ఈశ్వరీబాయి 33వ వర్ధంతిసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి పురుషుడి విజయం వెనుక మహిళ సహకారం ఉంటుందని, కాని గీతారెడ్డి విజయం వెనుక ఆమె భర్త డాక్టర్ ఉన్నారని గుర్తుచేశారు. పిసిసిలో గీతారెడ్డి నాలుగు దశాబ్దాలుగా క్రియాశీలకంగా పనిచేశారని, తన ఆరోగ్యం బాగాలేక పోయినప్పటికీ పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా కొనసాగుతూ పార్టీకి విశేషమైన సేవలు అందించారన్నారు. నల్లగొండ జిల్లా ఇన్‌చార్జిగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా డిజిటల్ సభ్యత్వం చేయించిన ఘనత ఆమెదేనన్నారు. నల్లగొండ జిల్లాలో అత్యధిక ఎంఎల్‌ఏ సీట్లు దక్కించుకున్నామని, గీతక్కలాంటి వారు మంత్రి వర్గంలో లేకపోవడం లోటని సిఎం అన్నారు. మంచి చెడులకు తనకు అండగా ఉండే గీతక్కకు ఏఒక్క అవకాశం వచ్చిన వారి కుటుంబానికి అండగా ఉంటానని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈశ్వరీబాయి వర్ధంతి కార్యక్రమానికి తాను హాజరుకావడం బాధ్య తగా భావిస్తానన్నారు. అంతకుముందు ఆయన ఈశ్వరీబాయి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో మ ంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే సత్యనారాయణ, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్ పర్సన్ డాక్టర్ జె.గీతారెడ్డి, ఎమ్మెల్యే కె.సత్యనారాయణ, శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో నెగ్గిన అవిశ్వాస తీర్మానం

## పదవులు కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మారిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అధికారం నుండి అవిశ్వాసం ద్వార తొలగించే క్రమంలో మంథని డివిజన్‌లో రెండు స్థానిక సంస్థల చైర్మన్లను అవిశ్వాసంతో తొలగించే పనిని కాంగ్రెస్ నాయకులు విజయవంతంగా పూర్తి చేశారు. డివిజన్ కేంద్రమైన మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు సతీమణి పుట్ట శైలజతో పాటు వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌ను మున్సిపల్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టి పదవినుండి తొలగించారు. మంథని మున్సిపాలిటిలో 13మంది కౌన్సిలర్లకు గాను కేవలం 2 మాత్రమే కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు. ఇక్కడ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శ్రీనుబాబు సూచనల మేరకు డిసిసి అధికార ప్రతినిధి, మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తనదైన శైలిలో రాజకీయ తంత్రం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 7గురు కౌన్సిలర్లను కాంగ్రెపార్టీలోకి తీసుకవచ్చి చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌పైన అవిశ్వాసం నోటీసు ఇప్పించి అవిశ్వాస ప్రక్రియలో అవిశ్వాసానికి అనుకూలంగా ఓటువేసి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మంథని మున్సిపల్‌లో లేకుండా చేశారు . అదేవిధంగా ముత్తారం మండల సింగిల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డిపైన డైరక్టర్లు 10మంది పెట్టిన అవిశ్వాసం శు క్రవారం నెగ్గటంతో ఇక్కడ బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. దీనితో మంథని డివిజన్‌లో రెండు బిఆర్ఎస్ స్థానిక సంస్థలను ఆపార్టీ కోల్పోవలసి వచ్చింది. ఈ రెండింటిలో అవిశ్వాసంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులే కీలకంగా వ్యవహరించటం విశేషం. కాగా ముత్తారం సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డిని, వైస్ చైర్మన్ రమణారెడ్డిలపైన అవిశ్వాసం పెట్టి వారిని పదవినుండి తొలగించటంలో మాజీ జడ్పీటీసీలు నాగినేని జగన్‌మోహన్‌రావు, చొప్పరి సదానందం, మండల పార్టీ అద్యక్షుడు బాలాజీ, మద్దెల రాజయ్య కీలక భూమిక పోషించారు.

# ఎస్ఐ చెంపపైకొట్టి.. కింద కూర్చోబెట్టిన ఎస్పి

## మేడారం జాతరలో ఉన్నతాధికారి దురుసు ప్రవర్తన

### వివరణ కోరిన డిజిపి ఆఫీస్?

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే ఎస్ఐలు, ఇతర సిబ్బందిపై మంత్రులతోపాటు ఉన్నతాధికారుల దురుసు ప్రవర్తన చర్చనీయాంశంగా మారుతోంది. గత యేడాది అక్టోబర్‌లో అమీర్‌పేట్‌లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభోత్సవవేళ అప్పటి హోంమంత్రి మహమూద్‌అలీ తన గన్‌మన్ చెంపచెళ్లుమనిపించడం సంచలనంకావడం తెలిసిందే. పోలీసు అధికారుల సంఘం మౌనంగా ఉండడం విమర్శలకు తావిచ్చింది. ఇదిలా శనివారం మేడారం జాతరలో బందోబస్తుకు వచ్చిన వరంగల్ కమిషనరేట్ ఎఆర్ఎస్ఐ రవికుమార్ రోప్ పార్టీ ఇనఛార్జిగా వున్నారు. అప్పుడే తన కుటుంబ సభ్యులు జాతరకు రాగా వారిని క్యూలైన్‌లో పంపించారు. అది నచ్చని ఆదిలాబాద్ జిల్లా ఎస్పి గౌస్‌ఆలం ఎఆర్ఎస్ఐని చెంపపై కొట్టి కింద కూర్చోబెట్టారు. అక్కడే వున్న రవికుమార్ సహచరసిబ్బంది నిరసన తెలిపేందుకు యత్నించగా ఉన్నతాధికారులు సర్దిచెప్పారు. కాగా ఈ ఘటనపై ఆదిలాబాద్ ఎస్పిగౌస్ ఆలంను డిజిపి కార్యాలయ వివరణ కోరినట్లు తెలిసింది.

# సహకార రంగం బలోపేతానికి కృషి చేస్తాం

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 8వ జాతీయ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సహకార రంగాన్ని బలోపేతానికి కృషి చేస్తామని, ఆ దిశగా ఉద్యోగులు కూడా తమ వంతుగా కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సహకార రంగం బలపడితే ఆ రంగం మిమల్ని బలోపేతం చేస్తుందన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో ఆల్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 8వ జాతీయ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుంచి తాము ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తున్నామని తెలిపారు. ఎర్రజెండా లేకపోతే ఈ ట్రేడ్ యూనియన్స్ కూడా లేవని గుర్తు చేశారు. సహకారం రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల డిమాండ్లు ఆమోదయోగ్యమైనవని, ఈ డిమాండ్ల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామి అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గ్రామగ్రామాన సహకార బ్యాంకులున్నాయని, వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సహకార బ్యాంక్ ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్‌కు భారతరత్న ఇచ్చారని, అయితే మరోవైపు ఆయన చేసిన సిఫార్సులను అమలు చేయాలని పోరాటం చేస్తున్న వారిని చంపేస్తున్నారని విమర్శించారు. ఎఐబిఈఏ జాతీయ కార్యదర్శి బిఎస్.రాంబాబు మాట్లాడుతూ పెన్షన్ స్కీంను కోఆపరేటివ్ బ్యాంకులో పనిచేస్తున్న వారికి కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిరువ్యాపారులతో పాటు రైతులకు కూడా సహాయం చేస్తున్న సహకార వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా కోఆపరేటివ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సురేందర్, పిఎస్‌సిఏబి ప్రెసిడెంట్ గొంగడి మహేందర్‌రెడ్డి, కె.నాగభూషణయ్య, డాక్టర్ ఎన్.మురళీధర్, చిట్టి దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట మండలం మల్కాపురం మునేటి ఒడ్డున ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని ఆందోళన చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు.

# ఇంకెంత కాలం ఇసుక బొక్కుతారు

## ప్రభుత్వంపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** పేదల పొట్ట కొడుతూ అక్రమంగా ఇసుక మైనింగ్ చేస్తూ అవినీతి సొమ్ము బొక్కుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలకులు ఇంకెంతకాలం అవినీతి, అరాచకాలకు పాల్పడతారని ప్రశ్నిస్తూ గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఇప్పటికైనా అవినీతి పనులు మానుకోవాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని మల్కాపురం గ్రామంలో మునేటి వద్ద శనివారం అక్రమంగా కొనసాగుతున్న ఇసుక క్వారీని రైతులు, పార్టీ నాయకులతో సందర్శించి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇసుక, మద్యం అక్రమ సంపాదనతోనే రాబోవు ఎన్నికల్లో గెలవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందజేస్తే ఇప్పుడున్న ప్రభుత్వం అక్రమార్జనకు పాల్పడుతూ భవన నిర్మాణ రంగంలోని పలు విభాగాల కార్మికులను రోడ్డుపాల్జేసిందని ఆరోపించారు. కేంద్రప్రభుత్వంతోపాటు న్యాయస్థానాలు మొట్టికాయలు వేసినా ఈప్రభుత్వానికి బుద్ధిరాలేదని మండిపడ్డారు.కాగా శనివారం నాటికి 601 రోజులుగా రాజగోపాల్ జగ్గయ్యపేట పట్టణంలో కొనసాగిస్తున్న అన్నక్యాంటీన్ పేదలు, రోజూవారి కూలీలు, చిరు వ్యాపారులు, నిరుద్యోగుల ఆకలి తీరుస్తోంది.

**జగ్గయ్యపేట టిడిపి అభ్యర్థిగా శ్రీరాం రాజగోపాల్**

జగ్గయ్యపేట అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించటంతో పార్టీ శ్రేణులు, నాయకులు హర్షం వ్యక్తంచేశారు. పట్టణంలో బాణాసంచా కాలుస్తూ పార్టీ జెండాలతో బైక్‌ర్యాలీ నిర్వహిం చారు. తనకు పార్టీ టిక్కెట్టు ప్రకటన తెలుసు కున్న వెంటనే రాజగోపాల్ జగ్గయ్యపేట మండ లంలోని బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రాన్ని సందర్శించి ప్రముఖ తాత్వికులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణను కలుసుకుని ఆయన ఆశీస్సులు స్వీకరించారు. తనపై నమ్మకంతో పార్టీ టిక్కెట్టును నాల్గవ సారి ఇచ్చిన పార్టీ అధినేత చంద్రబాబునాయుడకు రాజగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

తదనంతరం ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ నివాసానికి వెళ్ళి ఆశీస్సులు పొం దారు. కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని రాజగోపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

## 26న శ్రీ దుర్గా సౌందర్యలహరి మహా శతావధానం, పాల్గొననున్న 126 మంది పండితులు



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ప్రతి మాసంలోను పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరప్రదక్షిణను శనివారం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా నిర్వహించారు. శ్రీ కామధేనుమాత వద్ద ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు కొబ్బరికాయలు కొట్టి వేదోక్తంగా ఈ గిరప్రదక్షణను ప్రారంభించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ అమ్మవారి పాత గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి వద్దనుండి ఉదయం 5.55గంటలకు ప్రారంభించిన ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ప్రచారరథంలో కొలువైవున్న శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా స్థానికులు మంగళహారతులర్పించి, టెంకాయలు సమర్పించుకుని మొక్కులు మ్రొక్కుకున్నారు. కర్పూర నీరాజనాలు సమర్పించారు. గిరిప్రదక్షిణ మార్గమంతా జయ దుర్గా, జయజయ దుర్గా అంటూ దుర్గమ్మను కీర్తిస్తూ భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షణను పూర్తిగావించారు.

**26న శ్రీ దుర్గా సౌందర్యలహరి మహా శతావధానం**

తెలుగు మరియు దేవభాష సంస్కృతంలో మాత్రమే ప్రత్యేకంగా వుండే శతాశధానం నేటి విద్యార్థులకు, ప్రజలకు పరిచయం చేసే దిశగా విజయవాడలో శతావధానం నిర్వహించబోతున్నట్లు బ్రహ్మశ్రీ డా మాడుగుల నాగఫణి శర్మ శనివారం మీడియాకు వెల్లడించారు. శ్రీ దుర్గా సౌందర్యలహరి మహాశతావధానం ఈనెల 26 నుండి మార్చి 1 వరకు ఉదయం 9 నుండి 1 వరకు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 8 వరకు 5 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. సంస్కృతం, తెలుగు భాషా పరిరక్షణ దేవాలయాల బాధ్యతగా స్వీకరించి ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అవధాన సహస్రఫణి, బృహత్ ద్విసహస్రావధాని వంటి బిరుదాంకితులు బ్రహ్మశ్రీ డా మాడుగుల నాగఫణిశర్మ నేతృత్వంలో ఈనెల 26 నుండ మార్చి 1 వరకు ప్రతిష్టాత్మకంగా శతావధానం నిర్వహించాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆదేశం మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. 126మంది పృచ్ఛకుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చే ఈ బృహత్ సాంస్కృతిక కార్యక్రమాన్ని భవిష్యత్‌తరాలకు భాషను, సాహిత్యాన్ని, సంస్కృతిని అందించేందుకు నిర్వహిస్తున్నామన్నారు. భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు, అటల్‌బీహారీ వాజ్‌పేయి, మాజీ రాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మ వంటి ప్రముఖుల సమక్షంలో అవధానములు నిర్వహించిన బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ చేత శ్రీ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ కనకదుర్గమ్మ వారి వైభవం, కీర్తి, మహిమలు గురించి విశేషరీతిలో వివరిస్తూ, సంస్కృతాంధ్ర భాషలో 126 మంది పండితులు పాల్గొనే ఈ కార్యక్రమం విజయవాడలోనే మొదటిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు విద్యాభాషా వికాసం, విజ్ఞన వికాసం కలిగించే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

**మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహ స్వామివారికి పట్టువస్త్రసమర్పణ:** మంగళాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారు ప్రథమంత సీతానగరంలోని శ్రీమద్వీరాంజనేయ సమేత శ్రీ కోదండ రామస్వామి వార్ల దేవాలయంకు శనివారం విచ్చేసిన సందర్భంగా ఆ దేవాలయం తరపున శ్రీలక్ష్మీ నరసింహస్వామివార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం సాయంత్రం కృష్ణానదిలో తెప్పోత్సవం సందర్భంగా దుర్గాఘాట్‌కు వచ్చిన సందర్భంగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు చేతుల మీదుగా ఈ పట్టువస్త్ర సమర్పణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**దుర్గమ్మ సేవలో తమిళనాడు స్వామీజి :** దుర్గమ్మను శనివారం తమిళనాడు 27వ గురు మహాసన్నిధానం శ్రీల శ్రీకయిలై మసిలమని దేశిగ జ్ఞానసంబంధ పరమాచార్య స్వామిగల్ వారు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, అందజేశారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు. శ్రీ స్వామి వారు అనుగ్రహభాషణం చేశారు.



**దుర్గమ్మకు నృత్యనీరాజనం:**

శనివారం దుర్గమ్మ ఆలయంలో దుర్గమ్మను కీర్తిస్తూ సాగిన కీర్తనలకనుగుణంగా పలువురు కళాకారులు నృత్యమందించి దుర్గమ్మను సేవించుకున్నారు. దుర్గమ్మను ప్రస్తుతిస్తూ సాగిన కీర్తనలకు నర్తించి వీక్షకుల మన్ననలందుకున్నారు.

మాఘపౌర్ణమి సందర్భంగా సూర్యోపాసన: దుర్గమ్మ ఆలయంలో మాఘమాసం పౌర్ణమి సందర్భంగా శనివారం సూర్యోపాసనను అర్చకులు నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణపరాయణ పఠిస్తూ సూర్యనమస్కారాలు చేశారు. పూజలనంతరం శ్రీ స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

# 'ఉజాలా'తో ఆపేయొద్దనుకున్నా..

**సంస్థ పగ్గాలు తీసుకున్న తొలిరోజు.. ఇంటి నుంచే పనిచేయాల్సిన పరిస్థితి. ఆరునెలల తర్వాత ఆఫీసులో అడుగుపెట్టినా పట్టుమని పదిమంది ఉద్యోగులు కూడా లేరక్కడ. అదంతా కొవిడ్ ప్రభావం! అలాంటి గడ్డు పరిస్థితుల నుంచి సంస్థని ముందువరుసలో నిలిపింది జ్యోతి లేబొరేటరీస్ అధినేత్రి ఎంఆర్ జ్యోతి. ఫోర్బ్స్ ఇండియా కవర్‌పేజీ మీదకెక్కిన ఈ అమ్మాయి స్ఫూర్తి తెలుసుకుందాం.**



జ్యోతి అంటే ఠక్కున గుర్తుపట్టకపోవచ్చు. కానీ, దుస్తులు తెల్లగా మార్చే 'ఉజాలా' పాత్రలని మెరిపించే ప్రిల్ లిక్విడ్ డిష్‌వాషర్, మార్గో సోప్, హెన్కో, ఎక్సో, మిస్టర్ వైట్ డిటర్జెంట్.. వీటిల్లో వేటిని చూసినా ఆమె శ్రమ. నాయకత్వ లక్షణాలని తేలిగ్గానే అంచనా వేయొచ్చు. నిజం చెప్పాలంటే.. ఉజాలా నీలిమందు కంటే ఓ ఐదేళ్ల ముందు పుట్టింది జ్యోతి. ఆమె తండ్రి రామచంద్రన్ కేరళలోని త్రిసూర్ నుంచి వచ్చి, బతుకుతెరువు కోసం ముంబయిలో స్థిరపడ్డారు. చిన్న సంస్థలో అకౌంటెంట్‌గా పనిచేసేవారాయన. ఆయనకో అలవాటు ఉండేది. తెల్లని దుస్తుల్లో తన ఆత్మగౌరవాన్ని చాటాలనుకొనేవారు. వాటిని ఎవరు ఉతికినా, ఆయనికి నచ్చేదికాదు. స్వయంగా ఉతుకోనకవాలినసందే. ఈ క్రమంలో తను పనిచేసునతన్న సంస్థలోని పాత ల్యాబ్‌ని వాడుకుని బట్టల్ని మెరిపించే ప్రయోగాలు చేసేవారు. ఆ ప్రయోగాల ఫలితమే 'ఉజాలా'. నలభై ఏళ్ల క్రితం అన్నగారిచ్చిన ఐదువేల రూపాయలతో.. తన పెద్దకూతురు జ్యోతి పేరుతో ఈ ల్యాబ్‌ని స్థాపించారాయన. రామచంద్రన్ దుస్తులు ఉతకడానికి సిగ్గుపడలేదు. అలాగే తన కూతురికి ధైర్యం నూరిపోసి మగపిల్లాడిలా పెంచడంలోనూ వెనక్కి తగ్గలేదు. కుట్టీ.. గర్ల్ పవర్ గురించి తెలుసా నీకు? తెలుసుకోవాంటే ఇందిరాగాంధీ గురించి చదువు! అనేవారు నాన్న. ఆ మాటలే నాపై మంత్రంలా పనిచేశాయి. ఉజాలాని కొనిపించడానికి నాన్న, ఓ పదిమంది మార్కెటింగ్ అమ్మాయిలు ముంబయిలో ఇంటింటికీ తిరగడం నాకు గుర్తే. నాలుగు చుక్కల ఉజాలా అంటూ నాన్నే పాట (జింగిల్) రాసి ప్రచారం చేశారు. మా వ్యాపారం దేశమంతటా విస్తరించింది.

కానీ ఒక్క దానితోనే ఆగిపోతే..వ్యాపార ప్రపంచంలో నిలదొక్కుకోలేం అనిపించింది. సంస్థ సంపదనే కాదు.. సవాళ్లనూ వారసత్వంగా తీసుకోవాలనుకున్నా అనే జ్యోతి 2005లోనే మార్కెటింగ్ విభాగంలో అడుగుపెట్టింది. ముంబయిలోని వెలింకర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ రిసెర్చ్ నుంచి ఎంబిఎ.. హార్వర్డ్ యూనవర్సిటీ నుంచి ప్రెసిడెంట్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్, ఫ్యామిలీ బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులనీ పూర్తి చేసింది.

**రెండున్నరవేల కోట్లతో...**

తండ్రి నమ్మకాన్ని నిలబెట్టాలి. ఎఫ్ఎమ్‌సిజి విభాగంలో గట్టి పోటీనిస్తున్న బహుళజాతి సంస్థలు హిందుస్థాన్‌లీవర్, పిఅండ్‌జి, ఐటిసి.. వంటి సంస్థలతో సమానంగా ముందుకు వెళ్లాలన్న లక్ష్యంలో ఎన్నో సవాళ్లనీ ఎదుర్కొంది. జ్యోతి ఒక మహిళ అవసరాన్ని తోటి మహిళలే అర్థం చేసుకోగలదు. అందుకే సామాన్య మహిళతో మాట్లాడేదాన్ని. ఇళ్లకి వెళ్లి వాళ్ల అవసరాలను తెలుసుకునేదాన్ని మార్కెటింగ్ సహా అన్ని విభాగాల్లో పనిచేయడంతో సంస్థ బలాలు. బలహీనతలు అర్థమయ్యాయి. పరిశోధనా విభాగాన్ని బలోపేతం చేసి మాక్సో మస్కిటో రెపల్లెంట్, నీమ్ టూత్‌పేస్ట్, చెక్, మిస్టర్ వైట్ డిటర్జెంట్ వంటి కొత్త బలోపేతం చేసి మాక్సో మస్కిటో రెపల్లెంట్, నీమ్ టూత్‌పేస్ట్, చెక్, మిస్టర్ వైట్ డిటర్జెంట్ వంటి కొత్త ఉత్పత్తులు తయారు చేయడంతోపాటు.. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న మార్గో, హెన్కో వంటి సంస్థల్ని టేకోవర్ చేయగలిగాం. టీంవర్క్‌పై పట్టుండటంతో కొవిడ్‌లాంటి గడ్డు పరిస్థితుల్లోనూ ఏ ఆటంకాలూ లేకుండా మా ఉత్పత్తులు ప్రజలకు చేరవయ్యాయి. ఏ మధ్యతరగతి ఇంట్లో అడుగుపెట్టినా మా ప్రొడక్ట్స్ కనిపించాలన్నదే నా కల' అనే జ్యోతి సంస్థ ఆదాయాన్ని రూ.1,700కోట్ల నుంచి రూ.2,500 కోట్లకు చేరింది. జ్యోతి ల్యాబ్స్ షేర్‌మార్కెట్‌లో అడుగుపెట్టి లాభాల బాట పట్టడానికి కారణం. ప్రజల మాపై పెట్టుకునన నమ్మకమే. కుటుంబం, కెరియర్ ఈ రెండింటి మధ్య సమన్వయం చేయడం నేర్చుకుంటే మనం విజయం సాధించడం తేలిక అంటోంది జ్యోతి □

# మహిళాశక్తితో దేశమంతా విస్తరించి ..


**ఇల్లు కట్టుకోవాలన్నా, బాగు చేయించుకోవాలన్నా వాళ్లు రుణాలిస్తారు. కానీ మహిళలకు మాత్రమే! ఇంకా చెప్పాలంటే ఆ రుణాలు ఇచ్చేది, ఇప్పించేది కూడా మహిళలే! ఆశ్చర్యంగా ఉంది కదా? లక్షమంది 'మహిళాశక్తి'తో దేశమంతా విస్తరించిన ఏవియోమ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ విజయగాథ ఇది..**

ఇల్లాలు, గృహిణి, హౌస్‌వైఫ్.. అంటూ ఇంటితో ముడిపెట్టి ఆడివాళ్లని పిలుస్తారు. కానీ ఆ ఇంటిపై ఎంతమంది మహిళలకు హక్కుంది? ఆర్థికంగా ప్రతి చిన్న అవసరానికీ భర్తపై ఆధారపడాలి. వాళ్లు కాదంటే ఆ నీడా ఉండదు. అదే ఆ ఇల్లు వాళ్ల పేరనే ఉంటే? దేశ ఆర్థిక ప్రగతిలో స్త్రీలకో గుర్తింపుతోపాటు.. వాళ్ల జీవితాలకు భద్రత, భరోసా ఉంటాయి. అందుకే ఏవియోమ్ హౌసింగ్ ఫైనాన్స్ ఆడవాళ్లకు మాత్రమే ఇంటి రుణాలిస్తుంది. అంటారు ఆ సంస్థ సిఇవో కాజల్ ఇల్మీ. రెండు దశాబ్దాలపాటు. లింగవివక్షపై లోతుగా అధ్యయనం చేసిన కాజల్ ఆడవాళ్ల సమస్యలను ఇల్లు ఓ పరిష్కారం ఇస్తుందని భావించి 2016లో ఏవియోమ్‌కి శ్రీకారం చుట్టారు. కాజల్ తండ్రి దౌత్యవేత్త కావడంతో చైనా, డెన్మార్క్, ఒమన్, బహ్రెయిన్, మంగోలియా వంటి చోట్ల విద్య అభ్యసించారు. ఇండియాకొచ్చాక రిలయన్స్, పివిఆర్, డిఎల్ఎఫ్ వంటి కార్పొరేట్ సంస్థలతో పనిచేసి అనుభవమూ ఉంది. ఆపై రెండు దశాబ్దాలు.. మానవహక్కుల సంఘాలతో కలిసి లైంగిక వివక్షని తగ్గించే దిశగా పనిచేశారు. నగరాలతో పోలిస్తే.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలపై వివక్ష ఎక్కువ. అందుకే మహిళలకు రుణాలివ్వడం అక్కడి నుంచే ప్రారంభించాం. ఇల్లు నిర్మించుకోవాలన్నా, మరమ్మతు చేయించుకోవాలన్నా రూ.5వేల నుంచి రూ.5 లక్షల వరకూ రుణాలిస్తాం. టాయిలెట్ మాత్రమే నిర్మించుకోవాలన్నా రుణం ఇస్తాం. మనదేశంలో ఎంతోమంది మహిళలు.. ఇప్పటికి బహిరంగ విసర్జననే ఆశ్రయిస్తున్నారు. దాంతో వారిపై అఘాయిత్యాలూ జరుగుతున్నాయి. అంతేకాదు పాఠశాలల్లోనూ మరుగుదొడ్ల నిర్మాణ అవసరం చాలా ఉంది. అవి లేకనే టీనేజీ అమ్మాయిలు బడి మానేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికే టాయిలెట్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నాం. ఇంతవరకూ 45, 00 మరుగుదొడ్లని నిర్మించాం. అలాగే ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎక్కువగా బలయ్యేది మహిళలే! దానిని దృష్టిలో పెట్టుకుని రుణంతోపాటు.. బీమా సదుపాయమూ కల్పిస్తున్నాం అంటున్నారు కాజల్.




**లక్షమంది మహిళాశక్తితో...**

ఏవియోమ్ తమ ఉద్యోగుల విషయంలోనూ భిన్నంగా అడుగులు వేసింది. ఇంట్లో ఉండే గృహిణులు, అంగన్‌వాడీ వర్కర్లు, స్వయం సహాయన సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చి 'శక్తి' పేరుతో వాళ్లని సిబ్బందిగా నియమించుకుంది. వీళ్లే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా సాధికారతపై అవగాహన తీసుకొస్తారు. ఇంటి రుణాలకు సంబంధించిన రిపోర్టులూ తయారు చేస్తారు. వాళ్ల పనితీరుని బట్టి రూ.నలభైవేల నుంచి యాభైవేల వరకూ ఆదాయం పొందుతారు. పేద మహిళలకు స్థిరమైన ఆదాయ వనరులు ఉండవు. కాబట్టి బ్యాంకుల నుంచి రుణాలు పొందడం అంత తేలికైన పనికాదు. అందుకే శక్తి పేరుతో స్థానిక మహిళలకు శిక్షణ ఇచ్చి వారి సాయంతో క్షేత్ర స్థాయికి చేరుకుని మహిళలకు రుణాలు అందేట్టు చేస్తున్నా. ఇప్పటివరకూ 75 వేల మందికి రుణాలిస్తే అందులో సగం మంది శక్తిమహిళల ద్వారా రుణాలు పొందిన వాళ్లే ప్రస్తుతం లక్షమంది మహిళలు 'శక్తి' శిక్షణ పొందారు. ఏటా ఐదువేలమంది కొత్తగా ఈ శిక్షణ అందిపుచ్చుకుని ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారు అని అంటున్నారు సంస్థ జీఎమ్ ఫౌజియా, పదెనిమిది రాష్ట్రాల్లో.. 250 శాఖలతో విస్తరించిన ఏవియోమ్ ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఏయూ స్మాల్ ఫైనాన్స్, టాటా క్యాపిటల్, యూఎస్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి సంస్థలతో కలిసి రూ.155 కోట్ల వ్యాపారం చేస్తోంది. ఇంతకూ ఏవియోమ్ అంటే అర్థం తెలుసా? పేదలకోసం అంకితమైన సంస్థ అని! □



# తేలిగ్గా కాల్చేద్దాం..





చల్లచల్లగా వానజల్లు పడుతున్నప్పుడు వెచ్చవెచ్చగా మొక్కజొన్న పొత్తు తింటే ఆ హాయే వేరు కదూ! అందుకోసం యటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంట్లోనే కాల్చుకుని తింటే మరీ బాగుంటుంది కదూ! ఎంచక్కా మాట్లాడుకుంటూ ఇష్టంగా తినేయొచ్చు. కావలసిందల్లా కార్న్ హోల్డర్. దాంట్లో మొక్కజొన్న పొత్తులు అమర్చి, స్టవ్ మీద గ్రిల్ పెట్టి కాల్చుకుంటే సరి. ఒకేసారి నాలుగు కండెలు సిద్ధమౌతాయి. హ్యాండిల్ పొడుగ్గా ఉన్నందున చేతులకు సెగ తగలదు. కుటుంబమంతా ఆ రుచిని ఆస్వాదించవచ్చు.

# ఇంట్లో గాలిని శుద్ధి చేసే మొక్కలు

**మనం వాడే రకరకాల ఎలక్ట్రిక్ గ్యాడ్జెట్లూ, క్లీనింగ్ వస్తువుల నుంచి విడుదలయ్యే రసాయనాల వల్ల ఇల్లు లేదా ఆఫీసులో గాలి కలుషితం అవుతుంటుంది. దానివల్ల రకరకాల అనారోగ్య సమసనయలు చుట్టుముడుతుంటాయి. మరి గాలిని శుద్ధి చేసి మనల్ని ఆరోగ్యంగా ఉంచే మొక్కలు ఏంటో చూసేద్దాం.**



**కలబంద..** ఇంట్లో సులభంగా పెరిగే మొక్క ఇది. దీనికి ఎక్కువ నీరు అవిసరం ఉండదు. ఇది నిరంతర ఆక్సిజన్‌ను విడుదల చేసి కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకుంటుంది.


**స్నేక్ ప్లాంట్..** ఇంట్లో పెంచుకోదగ్గ మొక్కల్లో ఇది ఒకటి. ఇది కాలుష్య కారక వాయువులను పీల్చుకుని బయటకు ఆక్సిజన్‌ను సమృద్ధిగా విడుదల చేస్తుంది. ఇది పెరగడానికి తక్కువ సూర్యరశ్మిచాలు. ఎక్కడైనా పెరుగుతుంది.

**బ్రమీలీయాడ్ ..** ఇది ఇండోర్ మొక్క బెడ్‌రూమ్, హాల్లో ఎక్కడైనా అలంకరణకు అందంగా ఉం టుంది. గాలిని శుద్ధి చేయడంలో సాయపడు తుంది. ప్రశాంతమైన నిద్రను ప్రేరేపిస్తుంది.

**బ్రమీలీయాడ్..** ఇది ఇండోర్ మొక్క బెడ్‌రూమ్, హాల్లో ఎక్కడైనా అలంకరణకు అందంగా ఉంటుంది. గాలిని శుద్ధి చేయడంలో సాయపడుతుంది. ప్రశాంతిమైన నిద్రను ప్రేరేపిస్తుంది.

**పీస్ లిల్లీ ...** తెల్లని పూలు, ఆకులతో చూడ్డానికి అందంగా ఉంటుంది. ఇది సువాసనను అందించడమే కాదు గాలిని శుభ్రపరుసూనఒత ఎయిర్ ప్యూరిఫైయర్‌లా పనిచేస్తుంది. స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది. □

# క్షమించే మనసుండాలి..



'యెహోవా దృష్టి నీతిమంతునిమీద నున్నది. ఆయన చెవులు వారి మొరలకుఒగ్గియున్నవి...నీతిమంతులు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించును, వారి శ్రమలన్నిటిలో నుండి వారిని విడిపించును. నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు. వాటి అన్నిటిలో నుండి యెహోవా వానిని విడిపించును ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును వాటిలో ఒక్కటైనను విరిగిపోదు' (కీర్తనలు 34:15-20). నీతిగా జీవించాలని అనుకునేవారు తప్పనిసరిగా శ్రమలగుండా పయనిస్తారు. సమాజంలో అవినీతి, అన్యాయం, అక్రమం పాతుకునిపోయింది. దేవుడిని విశ్వసించేవారు నీతిగా జీవించాలని అనుకుంటారు. లోకమర్యాదలను అనుసరించరు. అక్రమం, అన్యాయం జోలికి అసలు వెళ్లరు. ఇక్కడే సమస్యలు మొదలౌతాయి. ఎన్నో శోధనలు వారిని వెంటాడుతాయి. దేవుడి నుంచి వారి విశ్వాసాన్ని తొలగించేందుకు అపవాది ఎంతో ప్రయత్నిస్తుంటాడు. అయినవారే అపార్థం చేసుకుంటారు, కుటుంబ సభ్యులనుంచే శ్రమలు, నిందలు ఎదురవుతాయి. అలాగని మన నీతి, నిజాయితీని చూసుకుని అతిశయించేందుకు వీలులేదు. మన భక్తి, నీతి ఏవైనా దేవుడిని నుంచి పొందినవే. ఆయన కృపను బట్టి మనం దేవుడికి సమీపంగా జీవిస్తున్నాం. కాబట్టి దేవుడి నామం బట్టి కష్టాలు, శ్రమలు, నిందలను పొందుతుంటే దావీదును జ్ఞాపకం చేసుకుందాం. దావీదు తన శత్రువులను క్షమించమని ప్రార్థించాడు. కొన్నిసార్లు గద్దించమని, శిక్షించమని కూడా వేడుకున్నాడు. అయితే కొత్తనిబంధనలో ప్రభువు 'మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించువారి కొరకు ప్రార్థన చేయుడి' (మత్తయి 5:44,45) అని యేసుప్రభువే చెప్పారు. యేసుప్రభువు సిలువలో మరణిస్తున్న సమయంలో కూడా 'తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను' (లూకా 23:34). ప్రభువు మనల్ని క్షమించినట్లే మనం కూడా మనపట్ల తప్పు చేసిన వారిని క్షమించి, దేవుడి నీతిలో ముందుకు పయనించాలి. అప్పుడే దేవుడు మన ప్రార్థనలకు జవాబు ఇస్తాడు. శ్రమలకు అధైరపడక, దేవుడిపై మరింత విశ్వాసంతో ఆయనను సేవించాలి.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# చేపా.. రొయ్యా.. రుచులు

చేపలు, రొయ్యలు సమృద్ధిగా దొరుకుతున్నాయి. ఊరకనే ఉంటామా? నాన్‌వెజ్ రుచులని ఓ పట్టు పట్టేద్దాం.

## ఫిష్ బిర్యానీ

**కావాల్సినవి :** వైట్ పాంప్లెట్-కెజి, ఉల్లిపాయలు-అరకేజీ, పచ్చిమిర్చి-50గ్రా, అల్లం, వెలుల్లి పేస్ట్-50గ్రా. నిమ్మకాయలు-2, కొత్తిమీర తరుగు-కప్పు, పెరుగు-కప్పు, ఉప్పు-తగినంత, బియ్యం-కేజీ, నెయ్యి-4 చెంచాలు, నూనె-అరకప్పు, టొమాటో-అరకిలో, పసుపు-అర చెంచా, జీడిపప్పులు-10, ఎండు ద్రాక్షలు-2 చెంచాలు, నీళ్లు-బియ్యానికి తగ్గట్టు, యాలకులు-3, లవంగాలు-3, దాల్చినచెక్క-చిన్నది, గరంమసాలా-అరచెంచా.



**తయారీ :** బాణలిలో అరకప్పు నూనె వేసి వేడయ్యాక జీడిపప్పు, కిస్మిస్‌లను వేయించి పక్కన పెట్టాలి. అదే నూనెలో రెండు ఉల్లిపాయల్ని సన్నగా తరిగి ఎర్రగా వేయించి పక్కన పెట్టుకోవాలి. మిగిలిన నూనెలో చేప ముకనకల్ని వేయించి అవీ పక్కన పెట్టాలి. మిగిలిన ఉల్లిపాయల్ని బ్లెండర్లో మెత్తగా రుబ్బాలి. అడుగు మందంగా ఉండే పాత్రలో నూనె వేసి. ఉల్లిపాయ పేస్ట్‌ని బాగా వేయించాలి. అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి మరో 3 నిమిషాలు వేపాక పచ్చిమర్చి టొమాటో ముక్కలు, పెరుగు ఉప్పు, పసుపు వేసి బాగా కలిపి నీరు ఆవిరయ్యే వరకు ఉడికించాలి. దానిలో వేయించి పెట్టుకున్న చేపముక్కలు, కొత్తమీర, నిమ్మకాయ రసం వేసి నెమ్మదిగా కలపాలి. వేరొక గిన్నెలో 2 చెంచాల నెయ్యి వేసి.. దాంట్లో యాలకులు, దాల్చినచెక్క వేసి వేయించాలి. కడిగిన బియ్యాన్ని ఇప్పుడు అడుగు మందంగా ఉండే గిన్నె తీసుకుని..ముందు ఒక పొర ఉడికించిన అన్నాన్ని వేయాలి. తర్వాత తయారు చేసి పెట్టుకునన చేపముక్కలు, కొనినన వేయించిన ఉల్లి పాయలు, జీడిపప్పు, ఎండుద్రాక్షలు మళ్లీ అన్నం వేసుకుని పైనుంచి కొత్తిమీర, కొద్దిగా రోజ్ వాటర్, 2 చెంచాల నెయ్యి వేసుకొని పాత్రకు మూతపెట్టి 30 నిమిషాలు సన్న సెగ మీద బిర్యానీ దమ్‌లో ఉంచాలి. అంతే వేడి వేడి ఫిష్ బిర్యానీ సిద్ధం.

## రొయ్యల మసాలా ఫ్రై ..



**కావాల్సినవి :** శుభ్రం చేసి రొయ్యలు-250 గ్రా, పసుపు-పావు చెంచా, ఉల్లిపాయ పేస్ట్ కోసం: ఉల్లి పాయలు- 2, పచ్చి మిర్చి-4, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు -8 మసాలా కోసం: నూనె-పావుకప్పు, కరివేపాకు-రెండు రెబ్బలు, కారం-చెంచా, ధనియాలపొడి-చెంచా, జీలకర్రపొడి-చెంచా, ఉప్పు-తగినంత, తరంమసాలా- అరచెంచా.

**తయారీ :** శుభ్రం చేసిన రొయ్యల్లో ఉప్పు, పసుపు వేసి అరగంట పక్కన పెట్టేయాలి. ఉల్లిపాయ ముక్కలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చిని మిక్సీలో మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. ఒక పాన్ తీసుకుని కొద్దిగా నూనె పోసి.. రొయ్యలని నీరు పోయేంత వరకూ సగం ఉడకనిచ్చి పక్కన పెట్టుకోవాలి. ఈసారి పాన్‌లో కొద్దిగా ఎక్కువ నూనె పోసి కరివేపాకు, ఉల్లిపాయ పేస్ట్ వేసి, నూనె పైకి తేలే వరకు సన్న సెగ మీద వేయించాలి. తర్వాత కారం, ధనియాలపొడి, జీలకర్ర పొడి, ఉప్పు, అవసరమైన నీళ్లు పోసి ఉడికించుకోవాలి. ఈ గ్రేవీలో వేయించిన రొయ్యలను వేసి చికనకబడనివ్వాలి., చివరిగా గరంమసాలా, కొత్తిమీరతో గార్నిష్ చేసుకుంటే మసాలా ఫ్రై సిద్ధం.

## బోన్లెస్ ఫిష్ ఫ్రై ..

**కావాల్సినవి :** బోన్లెస్ చేపి-400 గ్రా, నిమ్మరసం-చెంచా, అల్లం వెల్లుల్లి పేస్ట్ - చెంచా, కొత్తిమీర పొడి- ముప్పావు చెంచా, గరం మసాలా-అరచెంచా, కారం-చెంచా, పసుపు- అరచెంచా, సెనగపిండి-నాలుగు చెంచాలు, బియ్యప్పిండి-చెంచా, నీళ్లు-నాలుగు చెంచాలు, నూనె- వేయించడానికి సరిపడ.



**తయారీ :** నూనె తప్పించి చేపముక్కలకి తక్కిన పదార్థాలని బాగా పట్టించి ఓ గంట నానబెట్టాలి. మూకుడులో నూనె పోసుకొని వేడయ్యాక నూనెలో చేపముక్కలు వేసి సననసమంట మీద రెండువైపులా ఎర్రగా వేయించి తీసుకోవాలి. చేప ముక్కలు పుదీనా చట్నీ లేదా టొమాటో చట్నీతో చాలా రుచిగా ఉంటుంది.

## ఎండు రొయ్యలు, టొమాటో పచ్చడి..

**కావాల్సినవి :** ఎండు రొయ్య పొట్టు-కప్పు, వెల్లులి-పది, టొమాటోలు-పావుకిలో, ఉల్లిపాయ ముక్కలు-కప్పు, పచ్చిమిర్చి-నాలుగు, ఎండు మిర్చి-5, ఆవాలు- చెంచా, మినపప్పు-చెంచా, పసుపు-పావుచెంచా, ధనియాల పొడి-రెండు చెంచాలు, ఉప్పు-రుచికి సరిపడ, కరివేపాకు-రెండు రెబ్బలు, నూనె-ముప్పావుకప్పు.



**తయారీ :** రొయ్య పొట్టుని మూకుడులో వేసి మీడియం ఫ్లేమ్ మీద కలుపుతూ 2-3 నిమిషాలు సెగ తగిలేలా వేపితే రొయ్యకి ఉండే సన్నని పొట్టు ఊడుతుంది. ఆ రొయ్యలని జల్లెడలో వేసి నీళ్ళు పోసి కడగాలి. వెల్లుల్లిని దంచుకోవాలి. కడిగిన రొయ్యల్లో నూనె, ఉప్పు, దంచిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి. రొయ్యలు పాన్‌లో వేసి పొయ్యి మీద పెట్టి 3-4 నిమిషాలు కలువుతూ వేపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనెపోసి అందులో టొమాటోలు వేసి మూతపెట్టి సన్నమంట మీద మధ్యమధ్యన కలుపుతూ మగ్గించుకోవాలి. అందులో మిగిలిన నూనె వేసి వేడెక్కాక ఆవాలు, మినపప్పు, ఎండుమిర్చి వేసి ఆ తాలింపులో.. ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి మెత్తగా మగ్గనివ్వాలి. ఉప్పు, ధనియాలపొడి, కారం, టొమాటో గుజ్జు వేసి నూనె పైకి తేలేదాక మూతపెట్టి మీడియం ఫ్లేమ్ మీద మగ్గనివ్వాలి. నూనె పైకి తేలాక వేపిన రొయ్య పొట్టు వేసి బాగా కలిపి మూత పెట్టుకోవాలి. నూనెపైకి తేలితే పచ్చడి సిద్ధం. ఇది కనీసం వారం రోజులు నిల్వ ఉంటుంది.

## చేపల పులుసు ...

**కావాల్సినవి :** చేప మసాలా కోసం: ధనియాలు-చెంచా, ఎండుమిర్చి-10, మెంతులు-అరచెంచా, వెల్లుల్లి-10, పులుసు కోసం : చేప ముక్కలు (కొరమీను)-500గ్రా, నూనె-అరకప్పు కరివేపాకు-రెండు రెబ్బలు, ఉల్లి పాయలు-2, పచ్చిమిర్చి-4, అల్లం వెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, పసుపు-అరచెంచా, కారం-కెంచా, ధనియాల పొడి-చెంచా, టొమాటో ముక్కలు- పావుకప్పు, నీళ్లు-అర లీటర్, చింతపండు రసం-200 ఎం.ఎల్ కొత్తిమీర చిన్న కట్ట



**తయారీ :** మసాలా పొడి కోసం... సన్న సెగ మీద పదార్థాలని సువాసన వచ్చేదాకా వేపి మెత్తగా పొడి చేసుకోవాలి. మిక్సీలో ఉల్లిపాయ, టొమాటో ముక్కలు, పచ్చిమిర్చి వేసి మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. మూకుడులో నూనె వేసైఇ అందులో కరివేపాకు, ఉల్లిపాయ పేస్ట్ వేసి బంగారు రంగు వచ్చేంతవరకూ వేపాలి. ఉప్పు, అల్లం వెల్లులి ముదనద కూడా వేసి వేపాలి. తర్వాత పసుపు, ధనియాలపొడి, కారం కూడా వేసి వేగాక.. చింతపండు రసం, నీళ్లుపోసి మరగనివ్వాలి. అందులో చేప ముకనకల్ని సరినద సన్నని సెగ మీద నూనె పైకి తేలేదాకా మరగనివ్వాలి. 10 నిమిషాలకి పులుసు చిక్కబడి నూనె తేలుతుంది. అప్పుడు కొత్తిమీర, మసాలా పొడి వేసి ముక్క చెదఉరకుండా మరో 5 నిమిషాలు మరిగిసేనత చేపల పులుసు తయార్. □

## చెలి చిట్కా

ముఖంపై మొటిమలా? శుభ్రమైన ముఖానికి తాజా కొబ్బరి నీటిని పూసి, కొద్ది సేపు వదిలేయండి. అరిన తర్వాత చల్లని నీటితో కడిగేస్తే సరి. వీటిల్లోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు మొటిమలను దూరం చేస్తాయి. □





# పారాక్రికెటర్ అమీర్‌ను కలిసిన సచిన్

**శ్రీనగర్:** రెండుచేతులు లేకపోయినా క్రికెట్ ఆడుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్న జమ్ముకాశ్మీర్ పారాక్రికెటర్ అమీర్ హుస్సేన్‌లోనేను సచిన్ టెండూల్కర్ కలిసాడు. ప్రస్తుతం కశ్మీర్ పర్యటనలో ఉన్నసచిన్ పారాక్రికెటర్ ఇంటికి వెళ్లారు. ఆతడిని అభినందించి తాను సంతకంచేసిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన విడియోను సచిన్ సోషల మీడియాలో పోస్టుచేస్తూ ఈ అమీర్‌రియల్‌హీరో. నిన్నుకలవడం చాలా అనందంగా ఉంది. నువ్వు ఇలాగే ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతూ ఉండాలి అని రాసారు. ప్రస్తుతం ఈవిడియో నెట్టింట వైరల్ అవుతోంది. అమీర్‌జీవితం ఎంతోమందికి ప్రేరణ ఇస్తుందని చెపుతున్నారు. ఎనిమిదేళ్ల వయసులోనే తండ్రి మిల్లులో జరిగిన ఓ ప్రమాదంలో ఆమీర్ తన రెండుచేతులూ కోల్పోయాడు. అయినాకుంగిపోలేదు. ఆతడిలోని ప్రతిభనున గుర్తించిన ఓ ఉపాధ్యాయుడు క్రికెట్ ఆటవైపుప్రోత్సహించారు. అలా పారా క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. మెడ, భుజం సాయంతో బ్యాట్ పట్టుకుని బ్యాటింగ్‌చేస్తున్నాడు. షాట్లు కొడుతున్నాడు. చేతిని తిప్పి వేసినట్లుగానే కుడికాలివేళ్లమధ్య బంతిని ఇరికించుకుని కాలిని తిప్పి బౌలింగ్‌చేస్తున్నాడు. 2013నుంచి ప్రొఫెషనల్‌క్రికెట్ ఆడుతున్న 34 ఏళ్ల అమీర్ ఇపుడు జమ్ముకాశ్మీర్ పారా క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు.




# పట్టుపెంచిన ఇంగ్లండ్

## రెండోరోజు 219పరుగులకే ముగించిన భారత్

## ఇంగ్లండ్‌తో 134 పరుగులు వెనుకంజ

**రాంచి:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో రెండో రోజు టీమిండియా పోరాటం చేసింది. రెండోరోజు ఆటముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 219 పరుగులుచేసింది. క్రీజ్‌లో కుల్‌దీప్ యాదవ్ 17, ధ్రువ్‌జురెల్ 30 పరుగులతో ఉన్నారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు ఇప్పటికే 106 బంతుల్లో 42 పరుగులుజోడించారు. ఓపెనర్ యశస్విజైస్వాల్ 73 పరుగులచేసి మరోసారి తన ఫామ్ చూపించాడు. శుభ్‌మన్‌గిల్ 38 పరుగులతో పర్వాలేదనిపించాడు. రోహిత్‌శర్మ రెండు, రజత్‌పటీదార్ 17, రవీంద్ర జడేజా12, సర్ఫరాజ్‌ఖాన్ 14,రవిచంద్రన్ అశ్విన్ ఒకే ఒక్క పరుగుచేసి విఫలం అయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో బషీర్ నాలుగు,టామ్ హార్ట్‌లీ రెండు ఆండర్సన్ ఒక వికెట్ తీసారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 353 పరుగులకు ఆలౌట్‌అయింది. దీనితోభారత్ ఇంకా 134 పరుగులు వెనుకంజలో ఉంది. గత టెస్టులో తమ బ్యాటర్ జాక్‌క్రాలే అంపైర్స్ కాల్‌వల్ల ఔట్ కావడంపై అసహనం వ్యక్తంచేసిన ఇంగ్లండ్‌కు ఈమ్యాచ్ కలిసొచ్చింది. టీమిండియా ముగ్గురు బ్యాటర్లు ఇలాగే పెవిలియన్‌కు చేరాల్సి వచ్చింది. స్పిన్నర్ రషీద్ ధాటికి భారత్‌ఒదశలో 177పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. 219వద్దనే ఆటను ముగించింది. దీనితో భారత్ ఇంగ్లండ్‌కంటే 134 పరుగులు వెనకబడింది. 302/7తో రెండో రోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ తొలిసెషన్‌లో మరో 51 పరుగులుజోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. తొలిరోజు ఆటలోసెంచరీచేసిన జోరూట్ 122పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓలిరాబిన్సన్58, బెన్‌ఫోక్స్ 47 పరుగులతోరాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్‌దీప్ మూడు, మహ్మద్ సిరాజ్ రెండు, రవిచంద్రన్ అశ్విన్ ఒక వికెట్ తీసారు. తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్ నాలుగుపరుగులవద్దే రోహిత్‌శర్మ వికెట్ నష్టపోయింది. భారత్ఒకదశలో 177 పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. ఈపరిస్థితుల్లో కెరీర్‌లో రెండో టెస్టు ఆడుతున్న ధ్రువ్ జురెల్ 58 బంతుల్లో 30 పరుగులుచేసాడు. కుల్దీప్ యాదవ్ 72 బంతుల్లో 17 పరుగులుచేసి ఆదుకున్నారు. అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 42పరుగులుజోడించారు. రెండోరోజు చివరిసెషన్‌లోభారత్ మరో వికెట్‌కోల్పోకుండా 217 పరుగులుచేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ పరుగులను ఛేదించేందుకు భారత్ ఇంకా 134 పరుగులు సాధించాలి. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు తీస్తే టామ్ హార్ట్‌లీరెండు, జేమ్స ఆండర్సన్ ఒకవికెట్ ఛేదించారు.

# హాకీ చీఫ్‌కోచ్ పదవికి స్కాప్‌మన్ రాజీనామా

**న్యూఢిల్లీ:** భారత మహిళల హాకీ జట్టుకు అనూహ్యవిధంగా షాక్ తగిలింది. చీఫ్‌కోచ్‌గా ఉన్న జెన్నెకె స్కాప్‌మన్ తన పదవికి రాజీనామాచేసింది. భారత్‌లో మహిళలకు తగిన గౌరవం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన రెండురోజులకే ఆమె పదవినుంచి వైదొలిగింది. భారత మహిళల సీనియర్ హాకీ జట్టు చీఫ్‌కోచ్‌పదవినుంచి తప్పుకుంటున్నా. హాకీ ఇండియా,సాయ్‌లకు ఒకనెల ముందస్తు నోటీస్ పంపిస్తున్నా.మార్చి 23వ తేదీన నాపదవి ముగుస్తుంద.ఇ నాకు రావాల్సిన బకాయిలను త్వరగా చెల్లించాలనికోరుతున్నా. భారత జట్టుతో తాను కొనసాగిన సమయం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అని స్కాప్‌మన్ వెల్లడించింది. ఈ ఏడాది ఆగస్టువరకూ హాకీ ఇండియాతో కాంట్రాక్టు ఉంది. ప్యారిస్ ఒలింపిక్స్ తర్వాత 46 ఏళ్ల స్కాప్‌మాన్ జట్టును వీడాల్సి ఉంది. కానీ అనూహ్యంగా ఐదునెలల ముందే ఆమెరాజీనామా చేసింది. నెదర్లాండ్స్‌కు చెందిన స్కాప్‌మన్ 2020 జనవరిలో అనలిటికల్ కోచ్‌గా భారత జట్టులోచేరింది. టోక్యో ఒలింపిక్స్ తర్వాత ఆమె చీఫ్‌కోచ్‌గా బాధ్యతలుచేపట్టింది. స్కాప్‌మన్ ఆధ్వర్యంలో భారత జట్టు అద్భుత విజయాలుసాధించింది. 2022 ఆసియాకప్, కామన్‌వెల్త్‌గేమ్స్‌లో కాంస్యపతకం సాధించినజట్టు ఆసియా ఛాంపియన్స్‌ట్రోఫీలో స్వర్ణం సాధించింది.

# రంజీలో ముషీర్‌ఖాన్ డబుల్ సెంచరీ!



**నాగ్‌పూర్:** టీమిండియా క్రికెటర్ సర్ఫరాజ్‌ఖాన్ సోదరుడు ముషీర్‌ఖాన్ రంజీట్రోఫీలో అదరగొడుతున్నాడు. ముంబయి తరపున బరిలోకి దిగిన ముషీర్‌ఖాన్ బరోడాతో జరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో విశ్వరూపంచూపించాడు. అజేయ డబుల్‌సెంచరీతో వీరవిహారం చేసాడు. 128 పరుగుల వ్యక్తిగత స్కోరుతో రెండోరోజు బ్యాటింగ్‌ప్రారంభించిన ముషీర్‌ఖాన్ డబుల్‌సెంచరీపూర్తిచేసాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో తొలిసెంచరీనే ముషీర్‌ఖాన్ డబుల్ సెంచరీగా మలతిచాడు. ఒకానొక దశలో 90 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ముంబయిని ముషీర్ ఆదుకున్నాడు. అంతేకాకుండా డబుల్‌సెంచరీకొట్టి జట్టుకు భారీ స్కోరుసాధించాడు. ముఖనయంగా హార్థిక్ తమోర్57 పరుగులతోకలిసి ఆరోవికెట్‌కు 181 పరుగులుజోడించాడు. అర్థసెంచరీ చేసిన హార్థిక్ ముషీర్‌ఖాన్‌కు చక్కటి సహకారం ఇచ్చాడు. మొత్తంగా 357 బంతులు ఎదుర్కొన్నముషీర్‌ఖాన్ 18 ఫోర్లతో 203 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కాగా ఇటీవలముగిసిన అండర్19 ప్రపంచకప్‌లోకూడా ముషీర్‌ఖాన్ సత్తాచాటాడు. రెండు సెంచరీలతో చెలరేగాడు. ముషీర్ డబుల్‌సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 384 పరుగులకు ఆలౌట్ అయింది. మిగిలినముంబయి బ్యాటర్లలో పృథ్వీషా 33, సూర్యాంశు షెడ్జే 20 పరుగులుచేసారు. టీమిండియా సీనియర్ ఆటగాళ్లు శార్దూల్‌ఠాకూర్ 17, రహానె మూడు పరుగులుమాత్రమేచేసారు. బరోడా బౌలర్లలో భార్గవ్‌భట్ ఏడు వికెట్లతో చెలరేగాడు. నినాద్‌రథ్వ మూడు వికెట్లుతీసాడు. ఇక రెండోరోజు ఆటముగిసే సమయానికి బరోడాజట్టు రెండు వికెట్ల నష్టానికి 127 పరుగులుచేసింది.





## ఇంగ్లండ్ క్రికెటర్ల తీరుపై

# ఫ్యాన్స్ ఫైర్!

**రాంచి:** ఇంగ్లండ్ వర్సెస్ భారత్‌తో జరిగిన రాంచి టెస్టులో ఇంగ్లండ్ ఆటగాళ్ల తీరుపై టీమిండియా ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చకనీస క్రీడాస్ఫూర్తికూడా ప్రదర్శించడం చేతకాదా అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రత్యర్థి బ్యాటర్‌ను గందరగోళంలో పడేయాలనే తలంపుతో ఇంతకు దిగజారాలా అంటూ ట్రోల్‌చేస్తున్నారు. నాలుగో టెస్టు రెండోరోజు ఆటలో ఇంగ్లండ్ 353 పరుగులవద్ద ఆలౌట్ అయి ఇన్నింగ్స్ ముగించింది.

బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆదిలోనే ఓపెనర్ కెప్టెన్ రోహిత్‌శర్మ వికెట్‌నష్టపోయింది. వన్‌డౌన్ బ్యాటర్ శుభ్‌మన్‌గిల్ 38తో కలిసి మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ మంచి భాగస్వామ్యంకోసంయత్నించాడు. 20 వ ఓవర్‌లో ఇంగ్లండ్‌పేసర్ ఓలీ రాబిన్‌సన్ ఆరోబంతిని తప్పుగా అంచనావేసిన జైస్వాల్‌షాట్ ఆడటంలో విఫలం అయ్యాడు. ఈక్రమంలో బంతి బ్యాట్ ఎడ్జ్‌తీసుకుని వికెట్‌కీపర్ బెన్ ఫోక్స్‌చేతిలోప డినట్లు కనిపించింది. దీనితో జైస్వాల్ ఔటైనట్లే అంటూ ఇంగ్లండ్ ఆటగాళ్లు కేరింతలు కొట్టారు. అయితే తొలి రీప్లేలో ఫలితం తేలకపోయినాకూడా అలాగేసంబరాలుచేసుకున్నారు. థర్డ్ అంపైర్ ఒకటికి రెండుసార్లు బాల్‌ట్రాకింగ్‌చేసాడు. బాల్ తొలుత నేను తాకి తర్వాత వికెట్‌కీపర్‌చేతుల్లో పడింది. దీనితో జైస్వాల్‌నాటౌట్‌గా తేలగా ఇంగ్లండ్ ఆటగాళ్లు ముఖ్యంగా కెప్టెన్ బెన్‌స్టోక్స్ తలపట్టుకుని అసహనంతో ఊగిపోయాడు. ఈతీరునే టీమిండియా ఫ్యాన్స్ తప్పుపడుతూ ఇంగ్లండ్‌ఆటగాళ్లు ఓవరాక్షన్‌చేస్తున్నారని, అతిగా సెలబ్రేట్‌చేసుకుంటున్నారంటూ సోషల్‌మీడియా పోస్టులు హోరెత్తించారు.




# జైస్వాల్ హిట్టింగ్‌కు రికార్డులన్నీ బ్రేక్!

**రాంచి:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ పైచేయి సాధిస్తోంది. తొలతి ఇన్నింగ్స్‌లో 353 పరుగులు సాధించిన ఇంగ్లండ్ బంతితోనూ సత్తాచాటుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న భారత్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అరుదైన రికార్డు నమోదయింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదయని సిరీస్‌గా ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా యాషెస్‌సిరీస్‌తో సమంగా నిలిచింది. 2023లో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్, ఆసీస్‌జట్లు కలిపి 74 సిక్సర్లు సాధించాయి. ఇపుడు అదే రికార్డును ప్రస్తుత టీమిండియా ఇంగ్లండ్ టెస్టు సిరీస్ సమంచేసింది. అయితే 74 సిక్సర్లలో యశస్విజైస్వాల్‌దే సింహభాగం, ఆతడు ఒక్కడే 23 సిక్స్‌లు బాదడం విశేషం.యశస్వి తర్వాత రెండోస్థానంలో రవీంద్రజడేజా కేవలం ఆరుసిక్సర్లేసాధించాడు మూడునాలుగుస్థానాల్లో ఇంగ్లండ్ బ్యాటర్లు జాక్‌క్రాలే5, టామ్ హర్ట్‌గలీలున్నారు. రాంచీ టెస్టులోమరో 3రోజుల ఆటమిగిలి ఉంది. ఈనేపథ్యంలో యాషెస్ షిరీస్‌తరహా సిక్సర్ల రికార్డుబ్రేక్ కావడం కూడా ఖాయమే. అత్యధికసిక్సర్లు నమోదయిన సిరీస్‌లతో 74 సిక్సర్లతో నేడు భారత్ వర్సెస్ ఇంగ్లండ్‌నిలిచింది. అలాగే 2023లో ఇంగ్లండ్ వర్సెస్ ఆసీస్ 74 సిక్సర్లు సాధించారు. 2013/14లో ఆస్ట్రేలియా వర్సెస్‌ఇంగ్లండ్‌తో 65సిక్సర్లు, 2019లో భారత్‌వర్సెస్ దక్షిణాఫ్రికా 65 సిక్సర్లు, 2014లో పాకిస్థాన్ వర్సెస్ న్యూజిలాండ్‌మధ్య 59 సిక్సర్లు సాధించారు.

# గోఫస్ట్ కోసం రెండు తాజా బిడ్లు

## స్పైస్‌జెట్, బిజీబీ జాయింట్ ప్రక్రియ

**ముంబయి, ఫిబ్రవరి 24:** నిధుల కొరతతో సతమతం అవుతున్న గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ కొనుగోలుకోసం స్పైస్‌జెట్ సీఎండి అజయ్‌సింగ్ బిజీబీ ఎయిర్‌వేస్ కన్సార్టియం 1600 కోట్ల ప్రణాళికను ప్రకటించింది. గోఫస్ట్ ఎయిర్‌లైన్స్‌ను వెయ్యికోట్లకు కొనుగోలు చేయాలని, మిగిలిన మొత్తానికి కార్పొరేట్ గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయించింది. వీటితోపాటు సింగ్, ఈజ్‌మైట్రిప్ సిఇఒ నిషాంత్ పిట్టిలు కూడా అదనంగా 600 కోట్లు గోఫస్ట్‌లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించారు. దీనితో ఎయిర్‌లైన్స్ ఆపరేషన్స్ షురూ చేయవచ్చని భావిస్తున్నారు. బ్యాంకర్లు తమ రుణరికవరీ కోసం బిడ్డర్లను సత్వరమే తమ ప్రతిపాదనలను అందించాలని కోరాయి. దీనితో తమ రికవరీలను సాధ్యమైనంతగా పెంచుకోవచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బిడ్లు నచ్చని పక్షంలో బ్యాంకర్లు దివాలా ప్రక్రియకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ రెండు బిడ్లను రెండురోజులక్రితమే తెరిచారు. పరిష్కార ప్రక్రియ నిపుణులు శైలేంద్ర అజ్మేరా వీటిని పరిశీలించి ఐబిసికి అనుగుణంగా ఉన్నాయా లేవా అన్నది తేలుస్తారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా రెండూ కూడా ఈ ఎయిర్‌లైన్స్‌కు ఎక్కువ మొత్తం రుణాలిచ్చారు. గోఫస్ట్ బ్యాంకులకు సుమారు 6521 కోట్లరుణాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈమొత్తంలో 1300 కోట్లు ప్రభుత్వం ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీం కింద డ్రా చేసింది. గోఫస్ట్ మొత్తం రుణాలు విక్రేతల క్లెయిమ్స్, లీజుదారుల మొత్తం 11,643 కోట్లకు పేరుకున్నాయి.




పరిష్కార ప్రక్రియలో 7040 వరకూ క్లెయిమ్‌లు ఉన్నాయని, వాటిలో 4257 కోట్లు ఆర్థిక రుణదాతలయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకే చెల్లించాల్సి ఉంది.

# బైజూస్ సిఇఒకు పదవీ గండం!

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశీయస్టార్టప్ కంపెనీలకు ప్రస్తుతం అత్యంత గడ్డు కాలం కొనసాగుతోంది. వాస్తవానికి రిజర్వ్ బ్యాంకు ఆంక్షల తర్వాత పేటిఎం కంపెనీ భారీగా నష్టపోయిన విషయం మరచిపోక ముందే బైజూస్ సంక్షోభం మొదలైంది. కరోనా కాలంలో అత్యంత ఆదరణ పొందిన ఎడ్‌టెక్ స్టార్టప్ కంపెనీ బైజూస్ సంక్షోభంలోకి జారుకుంది. ఈ క్రమంలో కంపెనీ సిఇఒ బైజూస్ రవీంద్రన్ గడ్డు కాలం నుంచి గట్టెంకేందుకు అతని కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అయితే వీరిని కంపెనీ నుంచి తొలగించడానికి దాదాపు 60 శాతం మంది వాటాదారులు ఓటు వేసినట్లు వెల్లడైంది. బైజూస్ రవీంద్రన్ కుటుంబం తప్పు నిర్వహణ, వైఫల్యాలకు కారణంగా చాలా మంది ఆరోపించారు. కంపెనీ నిర్వహణలో వారి ఆధిపత్యాన్ని తగ్గించాలని ఓటింగ్ ద్వారా వెల్లడైంది. ఈ అసాధారణ సాధారణ సమావేశం చెల్లదని ఆయన పేర్కొన్నారు. ఇజిఎం శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, దాదాపు 200 మంది ఆన్‌లైన్‌లో హాజరు కావాలనుకుంటున్నందున సుమారు గంట ఆలస్యంగా జరిగింది. దీనిపై నలుగురు పెట్టుబడిదారులు గురువారం సాయంత్రం ఎన్‌సిఎల్‌టి బెంగళూరు బెంచ్‌ను ఆశ్రయించారు. కంపెనీ నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాజ్యం కంపెనీని నడపకుండా సిఇఒ బైజూస్ రవీంద్రన్‌తో సహా వ్యవస్థాపకులను అనర్హులుగా ప్రకటించాలని, కొత్త డైరెక్టర్ల బోర్డును నియమించాలని పెట్టుబడిదారులు ఎన్‌సిఎల్‌టిలో దాఖలు చేసిన వ్యాజ్యంలో కోరారు. పిటిషన్ ఫోరెన్సిక్ ఆడిట్, పెట్టుబడిదారులతో సమాచారాన్ని పంచుకునేలా మేనేజ్‌మెంట్‌ను ఆదేశించాలని కూడా కోరారు. ఈ పిటిషన్‌పై టైగర్ అండ్ ఔల్ వెంచర్స్‌తో సహా ఇతర వాటాదారుల మద్దతుతో పాటు నలుగురు పెట్టుబడిదారులు ప్రోసస్, జిఎ, సోఫినా మరియు పీక్15 సంతకంచేశారు. ఈక్రమంలో రవీంద్రన్‌కు మార్చి 13 వరకు ఉపశమనం అందించబడింది.




# జెట్ గోయల్‌ను పీడిస్తున్న కేన్సర్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ప్రముఖ జెట్ ఎయిర్ వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ స్పెషల్ కోర్టును ఆశ్రయించారు. అనారోగ్య కారణాల రీత్యా మరో ఆరు నెలల పటు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ముంబైకి చెందిన జెజె హాస్పిటల్ మెడికల్ రిపోర్ట్ ఆధారంగా తన శరీరంలో కేన్సర్ కారకమయ్యే మాలిగ్నెన్సీ అనే కణితి పెరిగిపోతుందని, వైద్యం కోసం మధ్యంతర బెయిల్ కోరినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. గోయల్ తరపు న్యాయవాది అబద్ పోండా కూడా మెడికల్ రిపోర్టులను కోర్టుకి అందచేశారు. గోయల్ అనారోగ్యానికి చికిత్స తీసుకునేందుకు జైలులో సరైన వసతులు లేవు. ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ పొందే హక్కు ఉందని అన్నారు. కీమోథెరపీ తర్వాత కోలుకోవడానికి వైద్య చికిత్స, పరిశుభ్రమైన వాతావరణం అవసరం కాబట్టే గోయల్‌కు ఆరు నెలల మెడికల్ బెయిల్ మంజూరు చేయాలని న్యాయవాది కోరారు. తన క్లయింట్ చికిత్స పొందిన తర్వాత పరిశుభ్రత సమస్యలు ఉంటాయని, ఫలితంగా అతను ఇతర ఖైదీలతో కలిసి జీవించలేరని పోండా కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పోండా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జెట్‌ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు టాటా మెమోరియల్ హాస్పిటల్‌లో చికిత్స పొందవచ్చని, పోలీసు ఎస్కార్ట్ సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపింది. కాగా ఈ పిటిషన్‌పై ప్రత్యేక కోర్టు వచ్చేవారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మోసం-అవినీతి ఆరోపణలు, వేలాది మందిని రోడ్డున పడేశారన్న అపఖ్యాతి, దేశం విడిచి వెళ్లకుండా ఆంక్షలు, కుటుంబానికిదూరమై జైలులో దుర్భర జీవితం, చచ్చిపోతా అనుమతించడంటూ కోర్టుకు విజ్ఞప్తులు..ఇదీ జెట్ ఎయిర్‌వేస్ అధిపతి నరేశ్ గోయల్ దుస్థితి. నరేష్ గోయల్‌తో పాటు ఆయన భార్యకు కేన్సర్, కుమార్తెకు అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఆ ఇద్దరి బాగోగులు చూసుకుందుకు ఎవరూ లేక, జైలు జీవితం అనుభవించలేక దయచేసి జైల్లోనే చచ్చిపోయేందుకు నాకు అనుమతివ్వండి అంటూ కొద్దిరోజుల క్రితం కోర్టును ప్రాధేయపడ్డారు. ఇప్పుడు నరేష్ కూడా కేన్సర్ బారినపడడం వైద్యం నిమిత్తం బెయిల్ మంజూరుచేయడంపై ఆయన అభిమానులు విచారంవ్యక్తం చేస్తున్నారు. జజైలులో ఆయన దుర్భర జీవితం గురించి తెలుసుకున్న వారు కూడా నరేష్ గోయల్ కష్టం పగవాడికి కూడా రాకూడదని కోరుకుంటున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ కెనరా బ్యాంకులో రూ.538 కోట్ల మోసానికి పాల్పడ్డారని నరేశ్ గోయల్, ఆయన భార్య అనితతో పాటు ఇతర జెట్ ఎయిర్‌వేస్ మాజీ ఉద్యోగులపై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దీని ఆధారంగానే మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు దాఖలు చేసింది.

# చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు ఢిల్లీ హైకోర్టు షాక్!


**చైనా, ఫిబ్రవరి 24:** భారత్‌లో చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలకు భారీ షాక్ తగిలింది. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ ఇంటర్‌డిజిటల్‌కు పెండింగ్‌లో ఉన్న మొత్తం రాయల్టీలను మూడు నెలల్లో చెల్లించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. లేని పక్షంలో సదరు చైనా సంస్థల ఫోన్ అమ్మకుండా కోర్టును ఆశ్రయించొచ్చని తెలిపింది. ఫిబ్రవరి 21న జారీచేసిన ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వుల్లో ఒప్పో ఇంటర్‌డిజిటల్‌కు సంబంధిత మొత్తాన్ని చెల్లించాలి. లేదంటే కోర్టు ఆదేశాల్ని ఖేఖతరు చేసినందుకు భారత్‌లో ఒప్పోతో పాటు ఇతర చైనా ఫోన్‌లు అమ్మకాలు జరగకుండా ఇంటర్ డిజిటల్ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ కోసం నమోదు చేసుకునేందుకు అర్హత ఉందని సూచించింది. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఇంటర్ డిజిటల్ సంస్థకు ఎంత మొత్తంలో చెల్లించాల్సి ఉందనే అంశంపై స్పష్టత లేదు. అయితే ఆ మొత్తాన్ని, అందుకు అయ్యే వడ్డీని బ్యాంకు అకౌంట్‌లలో జమ చేయాలని, ఈ కేసు విచారణను 2024 చివరి నాటికి పూర్తి చేయాలని కూడా స్పష్టం చేసింది. తమ హ్యాండ్‌సెట్‌లలో సెల్యులార్ టెక్నాలజీ, విడియో కోడింగ్ టెక్నాలజీ వినియోగంపై ఒప్పో, రియల్ మీ, వన్ ప్లస్ బ్రాండ్‌లకు వ్యతిరేకంగా ఇంటర్ డిజిటల్ కోర్టును ఆశ్రయించింది. కోర్టు తీర్పు ప్రకారం, ఇంటర్‌డిజిటల్ తన సాంకేతికతను ఉపయోగించడం కోసం న్యాయమైన, సహేతుకమైన, వివక్షత లేని నిబంధనలపై లైసెన్స్ ఒప్పందం కోసం ఒప్పో గ్రూప్‌తో కొన్ని సంవత్సరాలుగా చర్చలు జరుపుతోంది. చర్చలు విఫలం కావడంతో డిసెంబర్ 2021లో యూకే, జర్మనీ, భారత్‌తో పాటు ఇతర దేశాల్లో స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు వ్యతిరేకంగా వాజ్యందాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు తాజాగా తన తీర్పును వెలువరించింది. జులై 2023లో ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య బెంచ్ మొబైల్ ఫోన్ తయారీదారు ఒప్పో తన ఫోన్‌లలో నోకియా సాంకేతికతను అవసరమై అనుమతిలేకుండా ఉపయోగించినందుకు, నాలుగు వారాల్లోగా దాని భారతదేశ విక్రయాలలో 23శాతం డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సైతం సమర్థించింది.




## వాణిజ్యం

# ఫేక్ ఐఫోన్ డెలివరీపై కస్టమర్ ఆగ్రహం..


**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** ఆన్‌లైన్‌లో వస్తువుల కొనుగోళ్లకు సంబంధించిన వార్తలు ఈ మధ్య తరుచూ వైరల్‌గా మారుతున్నాయి. ఓ వస్తువు బుక్ చేస్తే మరో వస్తువు డెలివరీ కావడం, లేదా వాడిన వస్తువో నకిలీదో తెచ్చి ఇవ్వడం వంటి ఘటనలు సోషల్‌మీడియా వేదికగా బయటకొస్తూనే ఉన్నాయి. తాజాగా అలాంటి అనుభవమే ఓ వినియోగదారుడికి ఎదురైంది. ఈ విషయానినన అతడు ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. సోషల్‌మీడియాలో పాపులర్ అయిన గబ్బర్ సింగ్ అనే వ్యక్తి తాజాగా అమెజాన్ నుంచి ఐఫోన్ 15ను ఆర్డర్ చేశాడు. డెలివరీ అందాక అది నకిలీ ఫోన్ అని గుర్తించి ఆశ్చర్యపోయాడు. ఈ విషయాన్ని తన ఫాలోవర్లతో పంచుకున్నాడు.




'అమెజాన్ నాకు నకిలీఐఫోన్ 15ను డెలివరీచేసింది. ఇందులో కేబుల్ కూడా లేదు. మీరు కూడా ఎప్పుడైనా ఎలాంటి సమస్య ఎదుర్కొన్నారా?' అని ఎక్స్‌లో పోస్ట్ చేసి, అమెజాన్‌కు ట్యాగ్ చేశాడు. గబ్బర్ చేసిన పోస్ట్ అతితక్కువ సమయం లోనే సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అమెజాన్ విషయంలో తమకు ఎదురైన అనుభవాలను నెటిజన్లు కామెంట్ రూపంలో పంచుకున్నారు. 'ల్యాప్‌టాప్ బుక్‌చేస్తే వాక్యూమ్ క్లీనర్ వచ్చింది' అని ఒకరు 'నోకియా42 5జి మొబైల్ ఆర్డర్‌చేస్తే ఛార్జర్ లేకుండా డెలివరీ చేశారని ఇంకొకరు పేర్కొన్నారు. అమెజాన్ సర్వీసులు బాగాలేవు అంటూ మరో నెటిజన్ కామెంట్ చేశాడు. దీనిపై అమెజాన్ స్పందించింది. 'ఇలా జరిగినందుకు మమ్మల్ని క్షమించండి. ఆర్డర్ వివరాలు తెలియచేస్తే 6-12గంటల్లో మీకు సాయం చేస్తాం' అంటూ సమాధానం ఇచ్చింది. ఐఫోన్ కోసం వెచ్చించిన మొత్తాన్ని పూర్తిగా రిఫండ్ చేయాలని గబ్బర్ అమెజాన్‌ను కోరాడు. దీంతో తన వద్ద ఐఫోన్ తీసుకుని, రిఫండ్‌ను ప్రాసెస్ చేసినట్లు ఆ వ్యక్తి మరో పోస్ట్‌లో పేర్కొన్నాడు.

# దిగిరానున్న పెట్రోడీజిల్ ధరలు

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశంలో పెట్రోడీజిల్ ధరల తగ్గింపు గురించి ఊహాగానాలు ఎప్పటికప్పుడు వస్తూనే ఉన్నాయి. దేశంలో 2022 మే 22 నుంచి స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలు రానున్న రోజుల్లో తగ్గే అవకాశం ఉంది. నాలుగో త్రైమాసికంలో చమురు మార్కెటింగ్ కంపెనీలు లాభాల్లోకి వస్తే దేశంలో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరి సూచన ప్రాయంగా తెలిపారు. యుఎన్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా (యుఎన్‌జిసిఎన్ఐ) 18వ జాతీయ సమావేశాల సందర్భంగా కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, చమురు మార్కెటింగ్ కంపెనీలు గత నష్టాల నుంచి కోలుకున్నాయని, రాబోయే త్రైమాసికంలో లాభాలను చూడవచ్చని పేర్కొన్నారు. 'మీరు వారిని అడిగితే, వారు తమ లాభం తగ్గిందని చెబుతారు. కానీ వారు కోలుకున్నారు. నాలుగో త్రైమాసికం బాగుంటే ధరలను తగ్గించవచ్చని ఆశిస్తున్నాను' అని పూరి అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీలు గత మూడు త్రైమాసికాల్లో నిలకడగా లాభాలను నమోదు చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలోనే ఈ కంపెనీలు ఏకంగా 11,773.83 కోట్ల రూపాయల లాభాన్ని నమోదు చేశాయి. గత మూడు త్రైమాసికాల్లో వారి ఉమ్మడి లాభాలు 69వేల కోట్ల రూపాయలను అధిగమించాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.